# విద్యామనోవిజ్ఞాన శాస్త్రం - సైకాలజి ( చైల్డ్ పెడగాగి )

## పర్స్పెక్టివ్స్ - ఇన్ ఎడ్యుకేషన్ ( విద్యా దృక్పదాలు )

## TET & DSC - స్టడీ మెటీరియల్, (ఆన్‌లైన్‌లో)

**డిస్క్రిప్టివ్ అప్రోచ్, ప్రాక్టీస్ బిట్స్, టీచింగ్ మెథడ్స్**

**"సైకాలజీ వంటపట్టడం అంత సులభం కాదు, వంటపడితే వదిలేది కాదు"**






**కంటెంట్ రైటర్స్**

ప్రొ॥ జె.విశ్వనాథ్
సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్

కోటపాటి. హరిబాబు
సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్

జె.నాగరాజు
సీనియర్ ఫ్యాకల్టీ

తీగల జాన్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

జి.వి.రమణ
సీనియర్ ఫ్యాకల్టీ

డా॥ యస్.యస్.మోజెస్
డైరెక్టర్, ఎమిలి అకాడమి

కె.యస్.లక్ష్మణ రావు
సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్, (Ex.MLC)

యస్.పి.మనోహర్ కుమార్
సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్



రచన, సేకరణ : చేయూత ఫౌండేషన్

Free Download

Visit : cheyutha-foundation.org

# విద్యాదృక్పథాలు విభాగంలో చదువాల్సిన కీలకాంశాలేమిటి?

సాధారణంగా సిలబస్‌లో అంశాలను పోటీపరీక్షార్థులు మార్కుల మంత్రదండాలుగా చూస్తుంటారు. ఏ పాయింట్ నుంచి ఏ బిట్టు వస్తుందోనన్న పాక్షిక దృష్టితో దుర్బిణీ వేస్తుంటారు అయితే సిలబస్ రూపకర్తలు, టెక్స్ట్‌బుక్స్ రచయితలు సంపాదకులు దీనిని మించిన విశాల దృక్పథంతో ఉంటారు. ఒక పేపర్‌లోని అంశాలు చదవడం ద్వారా అభ్యర్థి అవగాహన పెరగాలని ఆకాంక్షిస్తారు. తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన TRT-2017 ఎంపిక విధానంలో కీలకమైన Perspectives in Education విద్యాదృక్పథాలు పేపర్‌పై తెలుగు అకాడమీ రిఫరెన్స్ బుక్ విద్యాదృక్పథాలు పుస్తక సంపాదకులు డా॥టి. విజయ్‌కుమార్ ఉద్యోగసోపానంకు ఇచ్చిన ఇంటర్వ్యూ అందిస్తున్నాం. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ పంచాయితీ రాజ్ (ఎన్.ఐ.ఆర్.డి)లో అసోసియేట్ ప్రొఫెసర్‌గా సేవలు అందిస్తున్న డా॥ విజయ్‌కుమార్ క్షేత్రస్థాయిలో పాఠశాల విద్యలో చురుకైన పాత్ర నిర్వహిస్తున్నారు.



విద్యాదృక్పథాలు
తెలుగు అకాడమీ పుస్తక సంపాదకులు
డా॥ టి. విజయ కుమార్

**1. 'విద్యా దృక్పథాలు' అన్న అంశాన్ని ఉపాధ్యాయ ఎంపికల్లో ఒక కీలక విభాగంగా ప్రవేశ పెట్టడంలో ఉద్దేశం ఏమిటి?**

జ. ప్రభుత్వ పాఠశాలలు గుణాత్మక (నాణ్యమైన ప్రభావం కలిగించే) విద్యను అందించాలంటే విద్యారంగంపై లోతైన అవగాహన ఉండాలి. సమగ్ర అవగాహన అనేది చాలా ముఖ్యమైన అంశం.

మన విద్యావ్యవస్థలోని చారిత్రాత్మక అంశాల నుంచి సమకాలీన పోకడల వరకు సమగ్ర అవగాహన, వాటిపై పట్టు ఉన్నప్పుడే గుణాత్మక విద్యను అందించడంలో ఉపాధ్యాయుడు సఫలీకృతుడు అవుతాడు. విద్యా దృక్పథాలపై అవగాహన ఉన్నప్పుడే అతడు లేక ఆమెకు విద్యా వ్యవస్థపై విశాల అవగాహన ఉంటుంది. దీనితో టీచర్ బోధన ప్రక్రియలు, వృత్తిపట్ల అంకిత భావం, నిత్యస్ఫూర్తితో పిల్లలకు పాఠాలు చెబుతాడు. అందుచేత ఉపాధ్యాయ ఎంపిక పరీక్షల్లో విద్యాదృక్పథాలు చాలా కీలక పాత్ర పోషిస్తాయి. భారతదేశంలోని ఏ రాష్ట్రంలోనైనా ఉపాధ్యాయ ఎంపికలో విద్యా దృక్పథాలను ఒక ముఖ్యమైన సిలబస్‌గా చేర్చటం జరుగుతోంది. అందుకే టి.ఆర్.టిలో ఇది కీలక భాగంగా నిలిచింది.

**2. విద్యా దృక్పథాలు అంటే విద్యార్థులు ఏ విధంగా అర్థం చేసుకోవాలి? యూనిట్‌లోని అంశాలన్నీ దృక్పథాలను తెలిపేవేనా?**

జ. చారిత్రాత్మకంగా విద్య అనేది ఒక ప్రత్యేక సబ్జెక్టుగా ఎలా ఎదిగింది? ఆ పై ఎలా రూపాంతరం చెందింది? అనే అంశాన్ని స్థూలంగా చదవాల్సి ఉంటుంది. ముఖ్యంగా భారతదేశంలో వేదకాలం నుంచి ఇప్పటివరకు విద్యను ఒక ముఖ్యమైన అంశంగా సమాజం గుర్తించింది. అందుకే 'విద్య లేనివాడు వింత పశువు' అన్న నానుడి మొదలైంది. సామాజీకరణలో విద్యాదృ క్పథాలు ఎంతగానో దోహదం చేస్తాయి. ఉపాధ్యాయుడు విద్యారంగ కీలకమైన అంశాలను అవగాహన చేసుకుంటూ, తనలో అంతర్లీనం చేసుకోవాల్సిన అవసరం ఉంటుంది.

**EXPERT INTERVIEW**

ముఖ్యంగా విద్య అనేది కుటుంబం నుంచి మొదలవుతుంది. దీనిలో తల్లిదండ్రుల పాత్ర ఎంతగానో ఉంటుంది. ఆ తర్వాత పాఠశాలకు విద్యార్థులు వచ్చిన తర్వాత, పాఠశాలలు అందించే బోధన, అభ్యాసన అనుభవాలు విద్యార్థుల సంపూర్ణ వికాసానికి ఉపయోగపడతాయి. ఇటీవల విడుదలైన వరల్డ్ డెవలప్‌మెంట్ రిపోర్ట్ 2018 ప్రకారం విద్యార్థి తొలి దశలో మేధోవికాసానికి ఉపకరించే విధంగా పాఠశాల వాతావరణం, ఉపాధ్యాయుని బోధన అనేది చాలా అవసరం. దీనిలో ఫిజికల్ డెవలప్‌మెంట్, సోషల్ డెవలప్‌మెంట్, లాంగ్వేజీ డెవలప్‌మెంట్, కమ్యూనిటీ డెవలప్‌మెంట్‌లో పూర్తిస్థాయిలో శిక్షణ అందించకపోతే ఇక బాల్యం దాటిన తర్వాత జీవిత కాలంలో నేర్చుకునే సామర్థ్యం కొరవడుతుంది. తదుపరి దశలో లెర్నింగ్‌ను ఇంప్రూవ్ చేసుకోలేడు. అందుచేత ఎడ్యుకేషన్ పర్‌స్పెక్టివ్ అనేది చాలా ముఖ్యం. ఉపాధ్యాయుడు ఆ పర్‌స్పెక్టివ్‌ను అర్థం చేసుకుంటేనే, దాని మౌలిక అంశాలను బాగా నేర్చుకుంటేనే తరగతిగదిలో గుణాత్మకమైన విద్యను అందించగలడు. ముఖ్యంగా ఇటీవల ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన 'సస్టైయినబుల్ డెవలప్‌మెంట్ గోల్స్'లో నాలుగు గుణాత్మకమైన విద్యకు సంబంధించినవి ఉన్నాయి. 'సమాజంలో అందరికీ సమమైన, నాణ్యమైన విద్యను అందించాలన్న లక్ష్యాన్ని

2015 నుంచి 2030 నాటికి అన్ని దేశాలు సాధించాలని ఐక్యరాజ్యసమితి నిర్దేశించింది. ఈ లక్ష్యాన్ని సాధించాలంటే బహుముఖ అవగాహనగల ఉపాధ్యాయులను మనం ఎంపిక చేసుకోవాల్సిన అవసరం ఉంది. అందుకే టీచర్లకు విద్యాదృక్పథాలపై సరైన అవగాహన ఉండటం తప్పనిసరి.

దీనిలో "త్రీ ఆర్"లు రీడింగ్ రైటింగ్, అర్థమెటిక్ అందిస్తామంటే అది సంకుచితమైన విద్యనే అవుతుంది. ఇది నేర్పిస్తే గుణాత్మక విద్య కాదు. దీనికంటే విస్తృత స్థాయిలో విద్యార్థుల విద్యాబోధన జరగాలి. సమగ్రమైన అభివృద్ధికి రవీంద్రనాథ్ ఠాగూర్ చెప్పినట్లు పూర్తి మూర్తిమత్వాన్ని అభివృద్ధి చేసి సమాజం లోకి పంపిస్తే అటువంటి విద్యార్థులు సమాజంలో, జీవితంలో ఎదురయ్యే సమస్యలకు పరిష్కారం చూపిస్తారు. ఆ విధంగా విద్యాబోధన ఉండాలి. అది సాధించాలంటే విద్యా దృక్పథాలపై మంచి పట్టు ఉండటం అత్యవసరం. విద్యాదృక్పథాలలో చాలా అంశాలు ఉన్నాయి.

విద్య లక్ష్యాలు, చారిత్రకంగా విద్య ఏ విధంగా అభివృద్ధి చెందుతూ వచ్చింది. విద్యా ప్రమాణాలు పెంచుకోవడానికి చేసినటువంటి చట్టాలు, ఏర్పాటైన కమిషన్లు, స్వాతంత్ర్యానికి ముందు ఉన్నటువంటి విద్యా కమిషన్లు, స్వాతంత్ర్యానికి తర్వాత వచ్చిన కమిషన్లు బాగా తెలుసుకోవాలి. కమిషన్లు ఏం చెబుతున్నాయి? కొఠారి కమిషన్, 1986 న్యూ ఎడ్యుకేషన్ పాలసీ, 1992 జనార్దన్ రెడ్డి కమిటీ, యశ్‌పాల్ కమిటీ, వత్తిడి లేని విద్య, అలాగే ప్రస్తుత నూతన విద్యావిధానం రూపొందుతోంది. ఆ రకంగా చారిత్రాత్మకంగా వచ్చినటువంటి విద్యాదృక్పథాలను ఒక క్రమపద్ధతిలో నేర్చుకోవాల్సిన అవసరం చాలా అవసరం. దీంతోపాటు భారత రాజ్యాంగంలో పొందుపరిచినటువంటి కాన్‌స్టిట్యూషనల్ ప్రొవిజన్స్ ఏం చెబుతున్నాయి? ఇటీవల హక్కులతో కూడిన అభివృద్ధిని మనం బాగా సమర్థిస్తున్నాం. 2005లో సమాచార హక్కు చట్టం తీసుకువచ్చాం. 2010లో విద్యా హక్కుచట్టం తీసుకువచ్చాం. ఏ అభివృద్ధి అయినా మనం అదొక చట్టంగా, హక్కు ప్రాతిపదికపై వెళుతున్నాం, అంటే



> **విద్య ద్వారా మనం తయారు చేసే విద్యార్థులు ఒక గ్రామానికో, ఒక జిల్లాకో, ఒక రాష్ట్రానికో, ఒక దేశానికో కాకుండా విశ్వపౌరులుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉంది.**

ప్రతిబాలుడు, బాలికకు విద్య పొందడానికి హక్కు ఉంది. దానిని విద్యా దృక్పథంలో భాగంగా ఉపాధ్యాయుడు బాగా అవలోకనం చేసుకోవాల్సిన అవసరం ఉంది. 'రైట్ బేస్డ్ ఎడ్యుకేషన్ సిస్టమ్‌లో విద్యార్థికి ప్రశ్నించే అవకాశం ఉంటుంది. గుణాత్మక విద్యను విద్య ఒక హక్కు అని గుర్తుంచుకుంటూ అందించాల్సి ఉంటుంది. అంతేకాకుండా విద్య ద్వారా మనం తయారు చేసే విద్యార్థులు ఒక గ్రామానికో, ఒక జిల్లాకో, ఒక రాష్ట్రానికో, ఒక దేశానికో కాకుండా విశ్వపౌరులుగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉంది. అటువంటి ప్రపంచస్థాయి సామర్థ్యాలను విద్యార్థులకు అందించాల్సిన అవసరం నేడు ఏర్పడింది. ఇందులో భాగంగా **Education for National Integration, Education for Democracy, Education for International, Understanding, Education for Peace** వంటివి ఈ రోజుల్లో తెర మీదకు వచ్చాయి. అదే విధంగా నేషనల్ కరికులం ఫ్రేం వర్క్ 2005 ద్వారా మనం విద్యా లక్ష్యాలను, విద్యా ప్రణాళికను, తరగతి గదిలో జ్ఞానాన్ని ఏ విధంగా పిల్లలకు

> **టీచర్ ఎంపవర్‌మెంట్ అనేది లైఫ్ లాంగ్ లెర్నింగ్ యాక్టివిటీతోనే సాధ్యమవుతుంది.**

అందించే ప్రయత్నం చేసాం. దేశంలోని వివిధ రాష్ట్రాలలో రీజనల్ గ్యాప్‌ను తొలగించే ప్రయత్నం చేసామనేది అభ్యర్థులు గమనిస్తూ చదవాలి.

**3. మొత్తం ఐదు అధ్యాయాలుగా విద్యాదృక్పథాలు ఉంది కదా - వీటిలో ముఖ్యమైన చాప్టర్లు ఏమిటి?**

జ. విద్యా లక్ష్యాల్లో చాలా ముఖ్యమైనవి. **Constitutional Provisions, Trends in Indian Education, Education Committees and Recommendations, Teacher Empowerment, Pre Service Training, In Service Training, National Curriculum Frame work, Inclusive Education, Population Education, Demographic Dividends, Quality Education.** ఇందులో పాఠశాలను ఏ విధంగా ఒక సోషలైజింగ్ ఏజెంట్‌గా డెవలప్‌మెంట్ చేయాలనే దానిని బాగా చదవాలి.

**4. మొదటి చాప్టర్‌లో భారతదేశ విద్యావ్యవస్థ విషయాలను జ్ఞాపకం ఉంచుకోవడానికి ఎలా చదవాలి? స్వాతంత్ర్యానికి ముందు - స్వాతంత్ర్యానికి తర్వాత పని చేసిన విద్యాకమిటీల్లో ఏవి ముఖ్యమైనవి? ఈ అధ్యాయంలో ఎలాంటి ప్రశ్నలు వస్తాయి?**

జ. విద్యాకమిషన్లను బాగా గుర్తుంచుకోవాలంటే కంపారిటివ్ అనాలసిస్‌గా వాటిని చదవాల్సి ఉంటుంది. స్వాతంత్ర్యానికి ముందు ఉన్నటువంటి కమిషన్లలో ఏ కమిషన్లు, సిఫారసులు చేశాయి. ఆయా సిఫారసులు ఒక కమిషన్ నుంచి మరో కమిషన్‌కు ఏ విధంగా రూపాంతరం చెందాయి. ఏయే అంశాలపై సంబంధిత కమిషన్లు ఫోకస్ చేశాయనేది కంపారిటివ్‌గా చదవాలి. అదే విధంగా స్వాతంత్ర్యానంతరం ముఖ్యమైన కమిషన్లు కొఠారి కమిషన్, యశ్‌పాల్ కమిటీ, న్యూ ఎడ్యుకేషన్ పాలసీ. వీటిపై ఎక్కువ దృష్టిపెట్టాలి. క్వాలిటీ ఎడ్యుకేషన్‌కోసం వారు ఏవిధంగా సిఫారసులు చేశారు. **Role of the Teacher, Role of the School, Professional Devel-**

opment of the Teacher వంటి వాటిపై బాగా ప్రిపేరయితే బాగుంటుంది.

**5. ఉపాధ్యాయ సాధికారతను ఎలా అర్థం చేసుకోవాలి? ఈ చాప్టర్ నుంచి ఎలాంటి ప్రశ్నలు పరీక్షల్లో వస్తాయి?**

జ. ఉపాధ్యాయ సాధికారతను మనం టీచర్ ఎంపవర్‌మెంట్ అంటాం. ఇందులో కొన్ని ముఖ్యమైన అంశాలు ఉన్నాయి. టీచర్ ప్రొఫైల్, ప్రొఫెషనల్ కాంపిటెన్సీస్, టీచర్ ట్రైనింగ్ అస్పెక్ట్స్. ఇక్కడ గుర్తించాల్సింది టీచర్ ఎంపవర్‌మెంటు అనేది ఒక ఈవెంట్ కాదు కంటిన్యూయస్ ప్రాసెస్‌గా లైఫ్‌లాంగ్ లెర్నింగ్ ఆక్టివిటీగా టీచర్ కృషి చేసినప్పుడే టీచర్ ఎంపవర్‌మెంట్ జరుగుతుంది. టీచర్ ఎంపవర్ కాలేకపోతే టీచింగ్, క్లాస్‌రూంలో బోధన సరళి సరైన పద్ధతిలో జరుగదు. కాంపెటెన్సీస్ ఇంప్రూవ్ చేసుకోవాలి. దానికి నాలెడ్జ్ పరంగా, మారుతున్న సామాజిక వాతావరణానికి అనుగుణంగా విద్యను అప్‌డేట్ చేసుకోవాలి. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థుల అభ్యసనంలో మార్పులు ఉంటాయి. వాటికి తగ్గట్టుగా వ్యక్తిగత ప్రజ్ఞతో విద్యా బోధనలో మార్పులు చేస్తూ నేర్పించడానికి సంసిద్ధమై ఉండాలి.

**విద్యారంగంలో సమకాలీన ప్రస్తుత ధోరణులు ముఖ్యమైన అంశాలుగా సిలబస్‌లో చర్చించిన వాటిలో ఏవి కీలకమైనవి? ఈ చాప్టర్‌లోని ఏ అంశాలపై ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంది.**

సమకాలీన సమాజంలో బాలికల విద్య అనేది చాలా ముఖ్యమైనది. అక్షరాస్యతలో స్త్రీ పురుషుల అంతరాన్ని తగ్గించడానికి కృషి చేయాలి. బాలికల నమోదు ఎక్కువ చేయాలి. బాలికా విద్యను ప్రోత్సహించాలి. బాలికలకు అవసరమైన సదుపాయాలు గల పాఠశాలలుగా తీర్చిదిద్దాలి. ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్ అనేది న్యూ కాన్సెప్ట్. ,చిల్డ్రన్స్ స్పెషల్ నీడ్స్‌లో **Learning Desabled Children, Visually Impaired Children, Physically Challenged Children** వారిని మాత్రమే తీసుకునే అవకాశం ఉంది. అయితే ఈ రోజుల్లో సమకాలీన ధోరణిలో ఇన్ క్లూజివ్, ఎడ్యుకేషన్ ఇన్ క్లూజివ్ క్లాస్‌రూమ్‌వరకు మనం తీసుకెళ్లడానికి అవకాశం ఉంది. దీంట్లో స్పెషల్ నీడ్స్ చిల్డ్రన్‌నేగాకుండా గ్రూప్ చిల్డ్రన్స్ పై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. అంటే షెడ్యూల్డ్ కాస్ట్, షెడ్యూల్డ్ ట్రైబ్, మైనారిటీ చిల్డ్రన్ అవుటాఫ్ స్కూల్స్‌కు స్పెషల్ ట్రయినింగ్ ఇస్తూ వారిని మెయిన్ స్ట్రీమ్‌కు తీసుకురావాలి. ప్రత్యేక పద్ధతిలో శిక్షణిచ్చి వారిని ప్రోత్సహించాలి. వీటిని సమకాలీన ధోరణిలో అర్థం చేసుకోవాల్సి ఉంటుంది. ఇంకా సమకాలీన ధోరణిలో ఈ మధ్యనే పరిణితికి వస్తున్న అంశం ఏమిటంటే పాఠశాల, ఇల్లు, సామాజిక వాతావరణాల మధ్య చాలా అంతరం ఎక్కువగా ఉంది. వీటి మధ్యన చాలా బలహీనమైన సంబంధం ఉంటోంది. దీనిని బలోపేతం చేయడం ముఖ్యమైన అంశం. సమకాలీన ధోరణిలో సమాజ భాగస్వామ్యం చాలా ముఖ్యమైనది. స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీస్‌కు భాగస్వామ్యం కల్పిస్తూ వాటిని బలోపేతం చేసే విద్యాబోధనా దృక్పథం కావాలి. గుణాత్మక విద్యకై స్కూల్ మేనేజ్‌మెంట్‌కు బలమైన పాత్ర ఇవ్వాల్సిన అవసరం ఎంతగానో ఉంది.

# విద్యారంగంలో విశేష కృషి



ఎడ్యుకేషన్, సైకాలజీ సబ్జెక్టులతో పి.జి. చేసిన శ్రీ టి. విజయ కుమార్ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఎడ్యుకేషన్‌లో డాక్టరేట్ పొందారు. ప్రస్తుతం డాక్టర్ విజయ కుమార్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ & పంచాయితీరాజ్ (ఎన్.ఐ.ఆర్.డి)లో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. మధ్యాహ్న భోజన పథకం, సర్వశిక్ష అభియాన్ వంటి వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాల అధ్యయనం, క్షేత్రస్థాయిలో అమలుపై విశేష కృషి చేసిన డా॥ విజయ కుమార్ వివిధ జాతీయ, అంతర్జాతీయ వృత్తి ప్రావీణ్య సంస్థల్లో సభ్యునిగా సేవలు అందిస్తున్నారు. అఫ్ఘనిస్థాన్, చైనా, ఇండోనేషియా, జపాన్ మలేషియా, సింగపూర్, ఫిలిప్పీన్స్, థాయ్‌లాండ్ దేశాల్లో వివిధ సెమినార్లు, సమావేశాల్లో పాల్గొన్నారు. విద్యారంగంలో విభిన్న పార్శ్వాలపై పేపర్లు సమర్పించారు. ప్రస్తుతం మానవనరుల ప్రణాళిక, అభివృద్ధి, సామాజిక రంగ అభివృద్ధి, సుస్థిర అభివృద్ధికి విద్య, విషయాలపై కృషి చేస్తున్నారు.

**సిలబస్‌లో జాతీయ విద్యాపత్రం 2005 కీలక చాప్టర్**

**7. బాలల హక్కులు, చట్టాలలో ఏవి ముఖ్యమైనవి. ఈ చాప్టర్ నుంచి ఎలాంటి ప్రశ్నలు ఉన్నాయి?**

జ. బాలల హక్కుల సంరక్షణ చాలా ముఖ్యమైనవి. పాఠశాలలో సేఫ్టీ ఎన్విరాన్‌మెట్ ఉండేలా చూడటం అవసరం ఉదాహరణకు మధ్యాహ్న భోజనాలు సరిగ్గా అందిస్తున్నామా లేదా. అదేవిధంగా సర్వశిక్ష అభియాన్ ద్వారా పొందేటువంటివి. తరగతి గదిలో వారు అభ్యసనం పొందడానికి గల హక్కులు ఏమిటి? వంటివి ప్రత్యేకంగా చూడాలి. ఇప్పుడంతా రైట్ బెస్ట్ ఎడ్యుకేషన్, రైట్ బేస్ట్ డెవలప్‌మెంట్ కాబట్టి వాటిపై బాగా దృష్టిపెట్టి చదవాలి.

**8. జాతీయ విద్యా ప్రణాళిక చట్టం 2005లో విద్యార్థులు దృష్టి పెట్టాల్సిన ముఖ్యాంశాలు ఏమిటి? ఈ చాప్టర్‌లో ఏయే అంశాలు చదవాలి? ఎలాంటి ప్రశ్నలు వస్తాయి?**

జ. జాతీయ విద్యా ప్రణాళిక పత్రం 2005 ప్రకారం విద్యాలక్ష్యాలు పొందుపరచడం జరిగింది. దీనితోపాటు కరికులం కన్‌స్ట్రక్టివ్ థియరీ ప్రకారం సిలబస్ రూపొందించారు. ఆ సిలబస్‌ను తరగతి గదిలో అందించే బోధనకు సంబంధించిన అంశాలు. అంతేగాకుండా జాతీయ విద్యా ప్రణాళిక పత్రంలో 2005లో ఇచ్చిన ముఖ్యమైన అంశాలన్నింటిని కూడా చదవాలి. ఇది చాలా పెద్ద చాప్టర్ పైగా విస్తృతంగా ఇచ్చినటువంటి సిలబస్.. దీనిలోని మెయిన్ పాయింట్స్ అన్నింటిని చదవాలి. ఇది చాలా ముఖ్యమైన చాప్టర్.

# కంటెంట్, మెథడాలజీ కలిపి చదివితేనే మార్కులు కలిసి వస్తాయి !

టీచర్ రిక్రూట్‌మెంటు టెస్టుకు నిర్దేశిత కంటెంట్ సిలబస్ పూర్తి చేస్తూ, అదే వరుసలో మెథడాలజీని చదివితే అభ్యర్థులకు గుర్తుండటమేగాక, అధిక మార్కులు స్కోర్ చేసే అవకాశాలుంటాయని ఎస్‌సిఇఆర్‌టి & స్టేట్ ఓపెన్ స్కూల్ మాజీ డైరెక్టర్ డా॥ కె.ఆనంద కిషోర్ సూచించారు. ఉదాహరణకు వాతావరణం అనే సిలబస్‌లోని అంశాన్ని చదివేటప్పుడు, అదే వాతావరణం పాఠాన్ని తాను ఏ పద్ధతిలో చెప్పాలి? దానిని ప్రాజెక్ట్ మెథడ్‌లో చెప్పాలా? లేక క్వశ్చన్ అండ్ ఆన్సర్ పద్ధతిలో బోధించాలా అనేది అభ్యర్థి ఇప్పుడే సాధన చేస్తూ చదివితే బాగుంటుంది. ఇంటర్న్‌షిప్‌లో అదే పాఠాన్ని ఇతర ఉపాధ్యాయ విద్యా అభ్యర్థులు ఎలా బోధించారు, రెగ్యులర్ టీచర్లు ఏ విధంగా బోధించారనే అంశాలన్నింటిని ఉద్యోగార్థి గుర్తు చేసుకొని కంటెంట్‌తోపాటు మెథడాలజీని మిళితం చేస్తూ చదివితే అభ్యర్థికి టిఆర్‌టి ప్రిపరేషన్‌లో కలిసి వస్తుంది. టిఆర్‌టి పరీక్ష సిలబస్‌తో అభ్యర్థి ఈ తరహా ప్రిపరేషన్‌తో పరీక్షకు సిద్ధమైతే సెంట్ పర్సెంట్ మార్కులు (80) స్కోర్ చేసే అవకాశం ఉంటుంది. టీచర్ ఎప్పుడూ నిత్య విద్యార్థి, అలాగే నిత్య అన్వేషి. టిఆర్‌టి. పరీక్షకు ప్రిపేర్ కావడమే కాదు, ఉద్యోగం సాధించిన తర్వాత కూడా చదవటం అనేది కొనసాగించాలి. నిరంతరం చదివిన ఉపాధ్యాయుడే సరికొత్తగా విద్యార్థులకు పాఠాలు బోధించగలడు. ఉపాధ్యాయ శిక్షణలో విద్యార్థులకు చెప్పేది ఇదే. చదవటం ఆపేస్తే టీచర్ ఉద్యోగంలో రాణించడం ప్రక్కన బెడితే, విద్యార్థులతో చదువుల దగ్గర రాజీ పడటం అలవాటు చేసుకోవాల్సిన దుస్థితి వస్తుంది. కాబట్టి ప్రత్యేకమైన బాధ్యతలు, విధులు గల టీచర్ ఉద్యోగం సాధించుకోవటం ముఖ్యంకాదు, చివరి వరకు బెస్ట్ టీచర్‌గా కొనసాగటం అనేది అత్యంత ముఖ్యమైనదిగా అభ్యర్థులు గ్రహిస్తూ నేర్చుకోవడానికే పెద్దపీట వేయాలని డా॥ఆనందకిషోర్ చెప్పారు. టిఆర్‌టి నోటిఫికేషన్ నేపథ్యంలో డా॥ ఆనందకిషోర్‌తో జరిపిన ఇంటర్వ్యూ పూర్తి పాఠం.



డా॥ ఆనంద కిశోర్

EXPERT INTERVIEW

**1. జి.కె.అండ్ కరెంట్ అఫైర్స్ 10 మార్కులకే ఉన్నందున పరీక్షకు ముందు ఎన్ని నెలల అంశాలను చదవాల్సి ఉంటుంది?**

జ : రాత పరీక్షకు 6 నెలల ముందు నుండి నోటిఫికేషన్ 10 రోజుల ముందు వరకు కరెంట్ అఫైర్స్ అంశాలను అభ్యర్థి ప్రిపేర్ కావాలి. కరెంట్ అఫైర్స్‌లో ఒక్కోసారి అత్యంత ముఖ్యమైన సదస్సులు, క్రీడలు వంటివి రాతపరీక్ష తర్వాత జరిగేవి కూడా అడిగే అవకాశం లేకపోలేదు. కరెంట్ అఫైర్స్‌కు ఎప్పటివరకూ ప్రిపేర్ కావలనే నిర్దేశించుకున్నా సమీపంలో జరుగనున్న ముఖ్యాంశాలను మరువకుండా అభ్యర్థులు చదవాలి.

---

**2. సెకండరీ గ్రేడ్ టీచర్ మెథడాలజీలో తెలుగు, ఇంగ్లీష్, మ్యాథ్స్, సైన్స్, సోషల్ అన్నింటికి కలిపి 15 మార్కులు ఉన్న నేపథ్యంలో అన్ని సబ్జెక్టులకు ఉపయోగపడే విధంగా ఎలా ప్రిపేర్ అయితే బాగుంటుంది? కంటెంట్‌ను టీచింగ్ మెథడాలజీతో కలిపి చదవాలా? వేరువేరుగా చదవాలా?**

జ : టిఆర్‌టి రాత పరీక్షకు మూడున్నర నెలల సమయం ఉన్నందున నిర్దేశిత సిలబస్‌ను పూర్తి చేయడం కష్టం కాదు. కంటెంట్ మెథడాలజీ కలిపి చదువుకుంటూ ముందుకు వెళ్ళాలి. డి.ఎడ్. అభ్యర్థులు తమ కోర్సులో భాగంగా 70 పాఠాలను టీచింగ్ ప్రాక్టీసు చేసి వుంటారు. పాఠశాలలో పిల్లలకు బోధించే క్రమంలో ఈ పాఠాలను ఇప్పటికే పూర్తి చేసి వుంటారు. ఈ పాఠాలు బోధించే సమయంలో తోటి విద్యార్థులు ఎలా బోధించారు, రెగ్యులర్ టీచర్లు ఎలా పాఠాలు బోధిస్తున్నారు వంటివన్నీ మెథడాలజీలో అభ్యర్థులు గ్రహించి వుంటారు. కంటెంట్‌లో నిర్దేశిత పాఠాన్ని చదపటం, ఆపై ఎటువంటి మెథడాలజీతో దానిని బోధించాలి వంటివన్నీ వెంటవెంటనే ప్రిపేర్ అవడం వల్ల విషయం సంపూర్ణంగా తెలియటంతో పాటు పరీక్షలో అటు కంటెంట్, ఇటు మెథడాలజీలో అడిగే ప్రశ్నలకు ఈజీగా జవాబులు గుర్తించే అవకాశం ఉంటుంది.

---

**3. ఎస్‌జీటీ కంటెంట్‌లో మ్యాథ్స్, సైన్స్, సోషల్ సబ్జెక్టుల్లో ఒక్కో అంశానికి 9 అంశాలు ఉన్నాయి. కాని సిలబస్ చూస్తే సోషల్ విస్తృతంగా ఉన్నట్లు కనిపిస్తుంది. కాబట్టి ఏ సబ్జెక్టుపై ఎక్కువ ఫోకస్ చేయాలి?**

జ : విస్తృతంగా వుంది అని అనుకుంటాం. నిజానికి అలా ఉంటేనే ఏం చదవాలనేది అభ్యర్థికి ఈజీగా అర్థం అవుతుంది. నిజానికి అన్ని సబ్జెక్టుల సిలబస్‌లు ఒకేరకంగా వుంటాయి. అయితే చాప్టర్లను చూసి ఫలానా సబ్జెక్టులో ఎక్కువ అని భావిస్తారు. తెలుగులో–4 చాప్టర్లు, ఇంగ్లీష్‌లో – 15 చాప్టర్లు, మ్యాథ్స్‌లో – 7 చాప్టర్లు, సైన్స్‌లో – 21 చాప్టర్లు,

సోషల్ స్టడీస్‌లో–44 చాప్టర్లు. ఇక్కడ చాప్టర్ల సంఖ్యను చూసి ఎక్కువ, తక్కువ అని డిసైడ్ చేయటం సరికాదు. ఉదాహరణకు తెలుగులో కవులు, రచనలు, కావ్యాలు. ఇది ఒక్కటే చాప్టర్. కాని ఎంతమంది కవులు, వారివి ఎన్నెన్ని రచనలు, వారి కావ్యాలు వంటివి చదవాలి అంటే ఇది చిన్న చాప్టర్ అని ఎలా చెప్పగలం? అలాగే మ్యాథ్స్‌లో జామెట్రీ అంటే ఎంతో సిలబస్‌ను అభ్యర్థి నేర్చుకోవాల్సి ఉంటుంది. కాబట్టి ఈ సబ్జెక్టు తక్కువ, ఫలానా సబ్జెక్టు సిలబస్ ఎక్కువ అనే అభిప్రాయం రానీయకుండా అన్నీ సమానంగానే భావిస్తూ ప్రిపరేషన్ కొనసాగించాలి.



**" డిఎస్‌సి పరీక్షకు, టి.ఆర్.టి పరీక్షకు పెద్దగా వ్యత్యాసం లేదు. తాజా టి.ఆర్.టి. సిలబస్ గత సిలబస్ కంటే తక్కువ స్థాయిలోనే ఉంది. "**

**4. ఇప్పటికే గురుకుల టీచర్స్ పరీక్ష రాసి ఉన్న విద్యార్థులు ప్రధానంగా ఏ విషయాలపై దృష్టి పెట్టాలి?**

జ : ఇప్పటికే గురుకుల రాత పరీక్ష రాసిన అభ్యర్థులు టిఆర్‌టి రాత పరీక్ష సిలబస్‌ను పోల్చుకొని దృష్టిపెట్టాలి. లేని అంశాలపై ఫోకస్‌గా చదవాలి. సమానంగా వున్న సిలబస్‌ను రివిజన్‌గా చదువుకుంటూ ముందుకెళ్లాలి. ఇప్పటికే స్వల్ప మార్కులతో గురుకుల టీచర్ ఉద్యోగాలు మిస్ అయిన అభ్యర్థులకు తాము ఏ సబ్జెక్టులో వెనబడటంతో పోస్టు రాలేదో పూర్తి అవగాహన వచ్చి ఉంటుంది. అందులో పట్టు సాధించటంతోపాటు రెండు పరీక్షల సిలబస్‌లు జతచేసుకుంటూ క్షుణ్ణంగా చదివి సంపూర్ణ అవగాహనతో కొత్త ప్రిపరేషన్ ప్రారంభించాలి.

**5. గతంలో డీఎస్సీలు రాసి ప్రస్తుతం టీఆర్‌టి రాసే వారు ఏయే అంశాలపై దృష్టి కేంద్రీకరించాలి?**

జ : అప్పటి డియస్సీ పరీక్ష ఇప్పటి టిఆర్‌టి పరీక్ష రెండింటిలో ఎటువంటి ప్రత్యేక వ్యత్యాసం లేదనేది అభ్యర్థులు గ్రహించాలి. గతంలో స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు గ్రాడ్యుయేషన్ స్థాయిలో నిర్దేశిత ప్రశ్నలను అడిగే అవకాశం ఉండేది. తాజాగా ఈ పోస్టులకు గ్రాడ్యుయేషన్ స్థానంలో ఇంటర్మీడియట్ స్థాయిలో ప్రశ్నలు ఉంటాయని పేర్కొన్నారు. అంటే తాజా పరీక్ష సిలబస్ గతంలో కంటే తక్కువగా ఉన్నట్టుగా అభ్యర్థులు

జ : భావించాలి. ఉదాహరణకు రేడియో ధార్మికత పాఠం డిగ్రీ కోర్సులో ఉంటుంది. డిగ్రీ స్టాండర్డ్ అన్నప్పుడు దీనిపై ప్రశ్నలు డియస్సీలో అడిగే అవకాశం ఉండేది. మరో ఉదాహరణ లేజర్ పాఠం ఇంటర్‌లో వుంటే అడిగే అవకాశం ఉంటుంది. ఇంటర్‌లో లేకుండా లేజర్ డిగ్రీలో ఉంటే సంబంధిత అంశంపై ప్రశ్నలు అడిగే పరిస్థితి ఉండదు. ఏ స్టాండర్డ్‌లో అడుగుతారనేది ఆధారంగా తీసుకుంటూ ప్రశ్నాపత్రం రూపొందించే అవకాశం ఉంటుంది.

**6. స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్ ప్రాక్టీస్ చేయాల్సిన సబ్జెక్ట్. ఉన్న తక్కువ సమయంలో కరెంట్ అఫైర్స్, టీచింగ్ మెథడాలజీ కంటెంట్‌ను బ్యాలెన్స్‌డ్‌గా ఎలా చదవాలి?**

జ : రెగ్యులర్‌గా కరెంట్ అఫైర్స్‌తో అభ్యర్థులు 'టచ్'లో వుంటారు. కాబట్టి ప్రత్యేకంగా కరెంట్ అఫైర్స్ కోసం చదవాల్సిన పనిలేదు. కాంపిటీటివ్ మేగజైన్స్, మంత్లీ కరెంట్ అఫైర్స్ వంటివి ఒకసారి తిరగేస్తే సరిపోతుంది. ఉదాహరణకు కరెంట్ అఫైర్స్‌లో సైన్స్, ఫ్రీడంస్ట్రగుల్, ఆటలు, ఇంకేమైనా అంశాలపైన పేపర్ సెట్టర్ అడిగే అవకాశం ఉంటుంది. కోర్సులో భాగంగా ఇప్పటికే చదివిన అభ్యర్థులు మళ్ళీ రివిజన్‌గా కంటెంట్, మెథడాలజీ చూడాలి. ప్రీవియస్ క్వశ్చన్ పేపర్ చూసుకుంటే ఒక అవగాహన వస్తుంది. అలాగే టెట్ పరీక్ష రాసిన అనుభవం, అభ్యర్థులకు ఉంటుంది. అక్కడ ఏవైతే ప్రిపేర్ అయ్యారో వాటినే మళ్ళీ రివిజన్‌లో చదువుకుంటూ పరీక్షకు సన్నద్ధం కావాలి. స్కూల్ అసిస్టెంట్ పోస్టులు ఏవైనా ఇప్పటికే టెట్, గురుకుల టీచర్ పోస్టులకు ప్రిపేరయిన అభ్యర్థులకు టిఆర్‌టి రాత పరీక్ష అనేది కష్టమైన పనేకాదు.

**7. బయాలాజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్‌లో బేసిక్స్‌పై దృష్టి పెట్టాలా? ప్రస్తుతం సైన్స్ అభివృద్ధి అంశాలపై దృష్టి పెట్టాలా?**

జ : సైన్స్ అభివృద్ధి అంశాలు అనేవి కరెంట్ అఫైర్స్‌కు సంబంధించినవి. వాటిని ఇక్కడ కలుపుతూ ప్రిపేర్ కాకూడదు. కంటెంట్ సిలబస్‌లో ఉన్న మేరకు బయాలజికల్ సైన్స్‌లో పూర్తిగా కంటెంట్‌ను మాత్రమే పరీక్షలో చదువుకునేలా టీచర్ ఉద్యోగ పోటీ పరీక్షకు ప్రిపేర్ కావాలి.

**8. ఒక్కో ప్రశ్నకు అర మార్కు ఉన్న నేపథ్యంలో విద్యార్థులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?**

జ : ఓ.ఎం.ఆర్ ఫీడింగ్ సంపూర్ణంగా ఫిల్ చేయాలి. వేల్యుయేషన్‌లో తిరస్కరణకు గాకుండా ఉండేలా ఓఎంఆర్ పూర్తి చేయాలి. బాగా చదివితే టిఆర్‌టిలో నిర్దేశిత 80 మార్కులకు మొత్తం 80 మార్కులు సాధించే అవకాశం లేకపోలేదు. అరమార్కు ఆలోచన వదిలి సెంట్ పర్సెంట్ మార్కులు స్కోర్ చేసే దిశగా అన్ని అంశాలను పకడ్బందీగా నేర్చుకుని పరీక్షకు ప్రిపేర్ కావాలి.

**9. ఎస్‌జిటిలో లాంగ్వేజ్ విభాగంలో తెలుగు, ఇంగ్లీష్‌లలో ప్రశ్నల సరళి ఎలా ఉంటుంది? తెలుగు మీడియం అభ్యర్థులు ఇంగ్లీషును ఎలా చదవాలి?**

జ : ఇంగ్లీష్ మీడియంలో చదివిన అభ్యర్థులకు ఇంగ్లీష్ మాట్లాడడంలో తెలుగు మీడియం అభ్యర్థుల కంటే ఈజీ. అదే తెలుగు మీడియంలో చదివిన అభ్యర్థులకు ఇంగ్లీష్ మాట్లాడడంలో కాస్త ఇబ్బంది పడతారు. టిఆర్‌టి రాత పరీక్షలో ఇరువురు అభ్యర్థులు ఎవరికి ఇంటర్వ్యూలు లేనందున ఫలానా వారికి కఠినం, మిగతా అభ్యర్థులకు సులభం అనేది ఉత్పన్నం కాదు. టిఆర్‌టి రాత పరీక్షా ప్రశ్నాపత్రంలో ఇంగ్లీషు విషయంలో ఆక్టివ్ వాయిస్, పాసివ్ వాయిస్, డైరెక్ట్ స్పీచ్ ఇండైరెక్ట్ స్పీచ్ వంటి ఇంగ్లీషు ప్రశ్నలు అంతా పరీక్షలో ఇరువురికి సమానమనేలా అభ్యర్థులు భావిస్తూ ప్రిపరేషన్ చేయాలి.

**10. కంటెంట్‌ను కరెంట్ అఫైర్స్‌తో మిళితం చేసి అడిగే అవకాశాలు ఉన్నాయా?**

జ: అది వేరు, ఇది వేరు. రెండింటిని మిళితం చేయడం ఉండదు. ఇచ్చిన సిలబస్‌లో కంటెంట్ అంశాలు చాలా స్పష్టంగా ఉంటాయి. కంటెంట్ విషయంలో పూర్తిగా సబ్జెక్టును అభ్యర్థులు నేర్చుకుని పరీక్షకు వెళ్ళాలి. కాబట్టి అభ్యర్థులు సంపూర్ణ అవగాహనతో కష్టపడి చదివి మార్కులు స్కోర్ చేసే అవకాశం ఉంటుంది. ఆపై టీచర్ ఉద్యోగం సొంతం అవుతుంది.

# సబ్జెక్టు 'అవగాహన' పైనే సైకాలజీలో మార్కులు

## ఎ.పి. టెట్ & టీచర్ రిక్రూట్‌మెంట్

శిశువికాసం విభాగంలో పరీక్షల్లో అధిక ప్రశ్నలు అనుప్రయుక్త విధానం (అప్లికేషన్ ఓరియంటెడ్)లో వస్తాయన్న కలవరపాటుకు గురవ్వాల్సిన పని లేదని ఎడ్యుకేషనల్ సైకాలజిస్ట్ నిపుణులు శ్రీ ఎస్. నాగేశ్వరరావు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ టీచర్ ఎలిజిబులిటీ టెస్ట్ (టెట్) రాస్తున్న అభ్యర్థులను దృష్టిలో పెట్టుకొని ఆయన ఈ విషయం చెప్పారు. టెట్ ప్రశ్నాపత్రంలో సాధారణంగా 20 నుంచి 22 వరకు అవగాహన ఆధారిత ప్రశ్నలుంటాయి. అనుప్రయుక్త ప్రశ్నలు నాలుగైదు మించి ఉండవు. అయినా ఈ విషయంలో అభ్యర్థులు ముందే కలవరపడి చేయదగిన ప్రశ్నలను కూడా చేజేతులారా జారవిడుచుకుంటున్నారు. అందుకే అభ్యర్థులు ముందు నుంచి స్పష్టమైన అవగాహనతో ఉండటంవల్ల మంచి ఫలితాలు సాధిస్తారని శ్రీ నాగేశ్వరరావు వివరించారు. సంక్లిష్టమైన ఎడ్యుకేషనల్ సైకాలజీ సబ్జెక్టును అరటిపండు వలచి చేతిలో పెట్టినంత సులభంగా బోధించడం ద్వారా తెలుగు రాష్ట్రాలలో వేలాది విద్యార్థుల అభిమానాన్ని చూరగొన్న నాగేశ్వరరావు మాస్టారుతో ఉద్యోగసోపానం ప్రతినిధి ఇంటర్వ్యూలోని ముఖ్యాంశాలు.



**ఎన్. నాగేశ్వరరావు**
ఎడ్యుకేషనల్ సైకాలజీ నిపుణులు

**EXPERT INTERVIEW**

ప్ర: టెట్‌లోని శిశువికాసం విభాగంలో క్లిష్టమైన అంశాలేమిటి? వేటి విషయంలో అభ్యర్థులు అర్థం చేసుకోవడానికి కష్టపడుతున్నారు? వారికి మీ సూచనలు?

జ: నాలెడ్జ్ లెవెల్, అండర్ స్టాండింగ్ లెవెల్, అప్లికేషన్ లెవెల్ అని మెథడాలజీ భాషలో అంటారు. మనం ఏదయితే చదివామో, దానిని జ్ఞప్తికి తెచ్చుకోవటం లేదా గుర్తించటాన్ని నాలెడ్జ్ లెవెల్ అంటాం. చదివిన అంశాల మధ్య బేధాన్ని గుర్తించటం ఉదాహరణలు ఇవ్వటం, సంబంధాలని గుర్తించటం వంటి దానిని అండర్ స్టాండింగ్ లెవెల్ అంటాం. అవగాహన చేసుకున్న అంశాల్ని తరగతి గదిలో ఏవిధంగా అనుప్రయుక్తం చేయటమనేది టీచర్ తప్పనిసరిగా తెలుసుకోవాలి. కాబట్టి అవగాహన ఏర్పడినట్లయితే అనుప్రయుక్త, ప్రశంస చేయటం సులభం అవుతుంది. ఉదా॥ ఎడ్యుమాన్ యొక్క చిన్న టేబుల్‌ను తీసుకుంటే.. ఏదేనీ ఒక విషయాన్ని అభ్యసించిన తర్వాత ఎలాంటి పునరభ్యాసం చేయకపోతే ఒక మనిషి కాలం గడిచేకొద్ది ఆ విషయాన్ని ఎలా మరచిపోతాడో ఎడ్యుమాస్ చక్కగా వివరించాడు. మొదటి 20 నిముషాల్లో 47 శాతం, 50 నిమిషాల్లో 50 శాతం, ఒక్కరోజులో 66 శాతం, రెండురోజుల్లో 72 శాతం, ఆరురోజుల్లో 75 శాతం, 31 రోజుల్లో 79 నుంచి 80 శాతం మరిచిపోతారని వివరించారు. ఇటువంటి దానిపై నాలెడ్జ్ బేస్డ్ డైరెక్ట్ ప్రశ్న ఎలా వస్తుందంటే....

ఏదైన ఒక విషయాన్ని చదివిన తర్వాత ఎటువంటి పునరభ్యాసం చేయకుండానే రెండు రోజులు గడిచిపోయినట్లయితే ఎడ్యుమాన్ ప్రకారం ఎంత విస్మృతి జరుగుతుంది?
జవాబు 72 శాతం.

- అదే విధంగా దీనికి సంబంధించి అండర్‌స్టాండింగ్ లెవెల్ ప్రశ్న ఇలా అడగవచ్చు.
- ఒక విద్యార్థి 100 పదాల అర్థాలు నేర్చుకున్నాడు. తర్వాత ఒకరోజు గడిచిపోయింది, ఆ విద్యార్థికి ఎన్ని పదాలు మాత్రమే ఎడ్యుమాస్ ప్రకారం గుర్తుండే అవకాశం ఉంటుంది. ఇక్కడ గమనించాల్సినది ఈ ప్రశ్నలో నేరుగా సమాధానం లేదు. ఈ టేబుల్‌లో విస్మృతి శాతమే ఎడ్యుమాస్ ఇచ్చాడు. ఒక్కరోజులో 66 శాతం విస్మృతి జరిగితే, 34 శాతం స్మృతి ఉంటుంది అని అర్థం. అంటే అభ్యర్థి 100 పదాలు చదివితే 66 పదాలు మరచిపోతాడు. 34 పదాలు మాత్రమే తనకు గుర్తుంటాయని అవగాహన చేసుకుని జవాబు రాయాలి. ఇక మూడవది అప్లికేషన్ ప్రశ్నను మనం తీసుకున్నట్లయితే ఒక విద్యార్థి 32 పదాలు నేర్చుకున్నాడు. ఎటువంటి పునరభ్యసనం చేయకుండానే ఆరు రోజులు గడిచిపోయినవి. ఎడ్యుమాస్ ప్రకారం ఆ విద్యార్థి ఎన్ని పదాలు మరచిపోయే అవకాశం ఉంటుంది. ఇది అప్లికేషన్ లెవెల్ ప్రశ్న. 32 పదాలు 6 రోజులు

> అవగాహన చేసుకున్న అంశాల్ని తరగతి గదిలో ఏ విధంగా అనుప్రయుక్తం చేయటమనేది టీచర్ తప్పనిసరిగా తెలుసుకోవాలి.



**సైకాలజీలోని అంశాలు నిత్యజీవితంలో అనుప్రయుక్తం చేయాలంటే ప్రివియస్ పేపర్లు చాప్టర్ వైజ్ ప్రశ్నలు అధ్యయనం చేయాలి**

గడిచిపోయిందంటే 75 శాతం విస్మృతి సంభవిస్తుంది. అంటే ఇక్కడ 32లో 75 శాతం ఎంత అన్న ప్రశ్న అడిగాడు. $32 X \frac{75}{100} = 24$ జవాబు. ఇలా ఒకే అంశం మీద నాలెడ్జ్ లెవెల్, అండర్‌స్టాండింగ్ లెవెల్, అప్లికేషన్ లెవెల్ ఇలా రకరకాల ప్రశ్నలు అడిగే అవకాశం ఉంటుంది. ఇలాంటి అంశాలు ఎన్నో శిశు మనో విజ్ఞానశాస్త్రంలో ఉంటాయి. దానిని అర్థం చేసుకుని అవగాహన చేసుకుని చదవాలి. దానిని నిత్యజీవితంలో అనుప్రయుక్తం చేయాలంటే అనేక ప్రీవియస్ పేపర్లని, చాప్టర్‌వైజ్ ప్రశ్నలను అధ్యయనం చేయాలి. (శిశువికాసంకు సంబంధించి ఎ.పి. అభ్యర్థులకు ఈ తరహా ప్రశ్నలతో ఈ సంచిక అనుబంధ బుక్‌లెట్ ఇచ్చాం).

**ప్ర: గత ప్రశ్నాపత్రాల ఆధారంగా ఏయే అంశాలు కీలకం.. వీటిలో ఎక్కువ మార్కులు స్కోర్ చేసేందుకు ప్రిపరేషన్ ఎలా చేయాలి?**

జ. శిశువికాసం, పెడగాగిల్లో తప్పనిసరిగా ఈ క్రింది అంశాల నుంచి 25 ప్రశ్నలవరకు వచ్చే అవకాశం ఉంది. 1. వికాస సూత్రాలు. ఇందులో 10 సూత్రాలు ఉంటాయి. వాటిని అభ్యర్థి పూర్తిగా అవగాహన చేసుకున్నట్లయితే ఒక అనుప్రయుక్త ప్రశ్న తప్పనిసరిగా వస్తుంది. తర్వాత సంజ్ఞాత్మక వికాస సిద్ధాంతం. దానికి సంబంధించిన వికాస దశలుంటాయి. ఆ దశల్లో ఒక్కో దశలో కొన్ని పరిమితులు ఉంటాయి. ఆ పరిమితుల మీద అప్లికేషన్ క్వశ్చన్స్ వచ్చే అవకాశం ఉంది. అలాగే కోల్‌బర్గ్ నైతిక వికాస సిద్ధాంతం. దీనిపై కూడా తప్పనిసరిగా ఒక అప్లికేషన్ క్వశ్చన్ వచ్చే అవకాశం ఉంటుంది. కొత్తగా ప్రవేశపెట్టిన ఎరిక్‌సన్ సిద్ధాంతంలో 8 దశలు ఉంటాయి. ఒక్కొక్క దశలో వ్యక్తి ఒక అహం, ఒక క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొనడంపై ఒక ప్రశ్న వందకు వంద శాతం వస్తుంది. ఒక దశ ఇచ్చి, ఆ దశలో క్లిష్ట పరిస్థితి ఏమిటి? అన్న ప్రశ్న అడుగుతారు. తర్వాత ప్రజ్ఞావృద్ధి (ఐక్యూ) మానసిక వయస్సు, శారీరక వయస్సు. శారీరక వయస్సు ఇచ్చి ప్రజ్ఞలబ్ది కనుగొనమంటారు. అలాగే ప్రజ్ఞ పరీక్షలు, అంటే వివిధ రకాలుగా ఉంటాయి, ఇందులో ఏదో ఒక పరీక్ష ఇచ్చి, దాని లక్షణం ఏమిటని, లేదా లక్షణం ఇచ్చి ఆ లక్షణాలకి సంబంధించిన పరీక్ష ఏమిటని అడుగుతారు. తర్వాత అధ్యయన పద్ధతులు తీసుకున్నట్లయితే, కొత్తగా అంతరీక్షణ పద్ధతి ఈ సంవత్సరం ప్రవేశపెట్టారు. దానిమీద ప్రశ్న వస్తుంది. ప్రయోగ పద్ధతి మీద ప్రతిసారి ప్రశ్న వస్తున్నట్టుగానే ఈసారి ప్రశ్న అడిగే అవకాశం ఉంది. అలాగే కొత్తగా ప్రవేశపెట్టిన లాంగ్‌ట్యూడినల్ అండ్ క్రాస్డ్ సెక్షన్ల పద్ధతిపై ప్రశ్న అడిగే అవకాశం ఉంది. ఇక అభ్యాసాల్లో ప్రధానంగా ప్రేరణ మరియు రకాలు రెండింటిపై ఒక ప్రశ్న అడిగే అవకాశం ఉంది. అలాగే అభ్యసన బదలాయింపులో మొత్తం నాలుగు రకాలు ఉంటాయి. దానిమీద అప్లికేషన్ క్వశ్చన్ అడిగే అవకాశం ఉంది. అభ్యసన సిద్ధాంతాలు తీసుకున్నట్లయితే నిబంధన సిద్ధాంతం, కార్యసాధక సిద్ధాంతం, యత్నదోష సిద్ధాంతం, ద్వైపార్శ్విక సిద్ధాంతం, అంతర్‌దృష్టి సిద్ధాంతం, పరిశీలన సిద్ధాంతం. ఈ ఆరు సిద్ధాంతాల నుంచి కనీసం 4 ప్రశ్నలు వస్తాయి. స్మృతి, విస్మృతి తీసుకున్నట్లయితే, స్మృతుల రకాల మీద ఒక అప్లికేషన్ ప్రశ్న వస్తుంది. గుర్తింపు గణన, పొదుపు గణన రెండింటిపై ఒక లెక్క వచ్చే అవకాశం ఉంది.

✦ ఇక విస్మృతి 4 రకాలుగా సంభవిస్తుంది. ఇందులోని 4 రకాలలో దేనిమీదనైనా అప్లికేషన్ ప్రశ్నగానీ అవగాహన ప్రశ్నగానీ అడిగే అవకాశం ఉంటుంది. పెడగాగిలో సమాచారం ఆధారంగా రైట్ టు ఎడ్యుకేషన్‌పై ఒక ప్రశ్న, ఎన్‌సిఎఫ్‌పై ఒక ప్రశ్న మార్గదర్శకాలు మంత్రణంపై ఒక అనుప్రయుక్త ప్రశ్న, ప్రత్యేక అవసరాలు, సమ్మిళిత విద్య నుంచి ఒక నాలెడ్జ్ ప్రశ్నగాని ఒక అండర్‌స్టాండింగ్ ప్రశ్నగాని వచ్చే అవకాశం ఉంటుంది. వీటిలో 25 నుంచి 28 మార్కులు స్కోర్ చేసే అవకాశం ఉన్న ఈ అంశాలను అభ్యర్థులు జాగ్రత్తగా అధ్యయనం చేయాలి.

**ప్ర: సమాచార ఆధారిత, అవగాహన, అనువర్తన అనే మూడు రకాల ప్రశ్నలను ఎలా గుర్తించాలి. ప్రిపరేషన్ సమయంలో వీటిని అవగాహన చేసుకోవడం ఎలా?**

జ. సైకాలజీ అంటే అంతా అప్లికేషన్ అని చాలా మంది చెబుతుంటారు. అది కరెక్టు కాదు. ఎందుకంటే 1998 డియస్సీ నుంచి 2015 డియస్సీ వరకు పేపర్లను పరిశీలిస్తే చాలా స్పష్టంగా ఓ నాలుగు విషయాధార ప్రశ్నలు ఉంటున్నాయి. 20 నుంచి 22 అవగాహన ప్రశ్నలు ఉంటున్నాయి. కాన్సెప్ట్‌పై అవగాహన సాధిస్తే ఆ ప్రశ్నలకు జవాబులు గుర్తించవచ్చును. ఒక లేదా ఐదు ప్రశ్నలు మాత్రమే అను ప్రయుక్త ప్రశ్నలు ఉ[illegible] అంటే అవగాహన చేసుకుని అప్లికేషన్ క్వశ్చన్స్ ఇ[illegible]. అప్లికేషన్ ప్రశ్నలు చాలా ఎక్కువగా ఉంటున్నాయని అంటారు. కానీ పేపర్ ఒక్కసారి గమనిస్తే మూడు లేదా నాలుగు మించి అను ప్రయుక్త ప్రశ్నలు ఎప్పుడూ ఉండవు, కేవలం అండర్ స్టాండింగ్ ప్రశ్నలే ఎక్కువగా ఉంటాయి.

# అనువర్తన ప్రశ్నలతోనే విజయోస్తు!



జి. పూర్ణ చంద్రరావు
సైకాలజీ సబ్జెక్టు ఎక్స్‌పర్ట్

**EXPERT INTERVIEW**

**టెట్ గానీ టి.ఆర్.టిగానీ సైకాలజీ విభాగంలో అనువర్తన ప్రశ్నలపైనే అభ్యర్థి జయాపజయాలు ఆధారపడి ఉంటాయని ఈ సబ్జెక్ట్ నిపుణులు శ్రీ జి.పూర్ణచంద్రరావు చెప్పారు. ఈ విభాగంలో సమాచారం (నాలెడ్జ్), అవగాహన (అండర్‌స్టాండింగ్), అనువర్తన (అప్లికేషన్) ప్రాతిపదికగా ప్రశ్నలు ఉంటాయి. వీటిలో సమాచారం, అవగాహన ఆధారంగా అడిగే ప్రశ్నలకు సీరియస్ అభ్యర్థులు జవాబులు రాయగలుగుతారు. ఇక వీరు కూడా సవాలుగా భావించేది - అనువర్తన ప్రశ్నలు. మనోవైజ్ఞానిక శాస్త్రంలోని సిద్ధాంతాలు, మౌలిక సూత్రాల ఆధారంగా రూపొందించే ఈ అనువర్తన ప్రశ్నలను కూడా ఛేదించగలిగే ఉద్యోగార్థినే విజయం వరిస్తుందని పూర్ణచంద్రరావు వివరించారు. ఏ.పి టెట్ వెలువడిన నేపథ్యం, టి.ఎస్.టి.ఆర్.టికి సన్నద్ధమవుతున్న పూర్వ రంగంలో ఉద్యోగార్థులకు పూర్ణచంద్రరావు అందించిన సూచనలు.**

**ప్ర: శిశు వికాసం (చైల్డ్ డెవలప్‌మెంట్) విభాగాన్ని టీఆర్‌టి సిలబస్‌లో చేర్చడానికి కారణం ఏమిటి? దీని ద్వారా అభ్యర్థి నుంచి ఏమి ఆశిస్తున్నారు?**

జ: తరగతి గదిలో ఒక విద్యార్థికి పాఠాలు బోధించాలంటే ఆ విద్యార్థి గురించి టీచర్ అవగాహన చేసుకుని ఉండాలి. విద్యార్థికి సంబంధించిన అన్ని రకాల వికాసాలపై టీచర్‌కు అవగాహన కలిగి ఉండాలి. వికాసాలు ఏడు విధాలుగా ఉంటాయి. (1) శారీరక వికాసం (2) చలన వికాసం (3) మానసిక వికాసం (4) భాషా వికాసం (5) ఉద్వేగ వికాసం (6) సాంఘిక వికాసం (7) సంజ్ఞాత్మక వికాసం. వీటన్నింటిపై విద్యార్థి కోణంలో టీచర్ సంపూర్ణమైన అవగాహన కల్గి ఉన్నప్పుడే పాఠ్యాంశాలు బాగా నేర్పించగలుగుతాడు. ఏ వయస్సు పిల్లలు ఎప్పుడు భాష నేర్చుకుంటారు, మానసిక వికాసం, ఆలోచన, వివేచన, మూర్త, అమూర్త వంటి విషయాలపై విద్యార్థి గమనాన్ని టీచర్ పసిగడుతూ పాఠాలు నేర్పించాల్సి ఉంటుంది. చిన్న తరగతుల విద్యార్థులకు ఆయా అంశాలకు సంబంధించిన బొమ్మలు చూపిస్తూ పాఠ్యాంశాలు నేర్పించాల్సి ఉంటుంది. ఉదాహరణకు విద్యుత్తు పాఠాన్ని చిన్న పిల్లలకు చూపిస్తూ బోధించే అవకాశం ఉండదు. 13 ఏళ్ళ వయసుగల విద్యార్థులు విద్యుత్తు పాఠాన్ని మనసులో ఊహిస్తూ విషయాన్ని అర్థం చేసుకోగలుగుతాడు. ఇది మానసిక వికాసానికి సంబంధించినదిగా చెప్పుకుంటాం.

ఉద్వేగ వికాసంలో 3 ఏళ్ళ సమయంలో పిల్లలు మారాం చేస్తారు. అదే 5 ఏళ్ళ తర్వాత ఆ మొండితనం పోతుంది. ఈ దశలో జట్టుగా విద్యార్థులు నిలుస్తూ చదివే క్రమంలో నేను సరిగా చదవకపోతే హేళన చేస్తారని భావిస్తూ చదువుతాడు. కౌమార దశలో 13 నుంచి 17 ఏళ్ళ వయసులో చాలా సున్నితంగా ఉంటాడు. ఏదైనా విషయంలో మంచి చెడులను పేరెంట్స్‌తో పంచుకోలేక తోటి ఫ్రెండ్స్‌కు చెబుతుంటాడు. అనుభవం లేక ఫ్రెండ్స్ సూచనలు తప్పుదోవ పట్టించే ప్రమాదం కూడా ఉంటుంది. ఎటువంటి విషయాన్నైనా ఉపాధ్యాయునితో పంచుకునేలా విద్యార్థితో టీచర్ సన్నిహితమయ్యే వాతావరణం సృష్టించుకోవాల్సిన బాధ్యత టీచర్‌దే. ఇలా అన్ని వికాసాలపై టీచర్‌కు సంపూర్ణమైన అవగాహన తప్పనిసరి. ఇటువంటి ప్రతిభామూర్తులే ఉపాధ్యాయ ఉద్యోగాలకు రావాలనే ఉద్దేశ్యంతో శిశువికాసం గానీ, ఇతర శిశు మానసిక శాస్త్ర అంశాలు గానీ

> " విద్యార్థి వికాసం గురించి సంపూర్ణ అవగాహన ఉన్న ఉపాధ్యాయుడే పాఠాలు సరైన కోణంలో చెప్పగలుగుతాడు "

(మరికొన్ని ప్రశ్నలు వచ్చే సంచికలో)



**" తెలుగు అకాడమి పుస్తకాలతో పాటు ఇంటర్నెట్‌లో తాజా అంశాలు కూడా చదువుతూ లోతుగా ప్రిపేర్ కావాలి "**

టిఆర్‌టి పోటీ పరీక్ష సిలబస్‌లో పొందుపరిచారు, అటువంటి సత్తా ఉన్న అభ్యర్థులు టీచర్లుగా ఎంపిక కావాలనే ఉద్దేశమే ఈ సిలబస్ ప్రవేశపెట్టడం వెనుక ఆంతర్యం.

**ప్ర: మొత్తం ఎన్ని అధ్యాయాలున్నాయి? ఏ అధ్యాయం వీటిలో కష్టమైనది?**

జ : సైకాలజీ పార్ట్‌లో 30 మార్కులకు మూడు విభాగాలు ఉన్నాయి. (1) శిశు వికాసం - 10 మార్కులు, (2) అభ్యసనం - 10 మార్కులు (3) పెడగాగి - 10 మార్కులు, శిశు వికాసం, పెడగాగిలో ఎక్కువగా ఉప అంశాలు ఉండటంతో అన్నింటిని కవర్ చేస్తూ ప్రిపేర్ కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. అత్యధిక సమయం ప్రిపరేషన్‌కు తీసుకున్నా అతి తక్కువ మార్కులు ఉన్నాయనే భావన ఈ విభాగం విషయంలో అభ్యర్థుల్లో ఉంటుంది. ఉద్యోగ పోటీ పరీక్షలో ప్రతి మార్కు కీలకమనేది అభ్యర్థులు మరువరాదు. అందుకు తగిన ప్రిపరేషన్ చెయ్యాల్సిందే.

**ప్ర: మార్కుల స్కోర్ రీత్యా ఏ అధ్యాయం ముఖ్యమైనది? వేటి నుంచి ఎక్కువ ప్రశ్నలు వస్తాయి?**

జ: ఒకటే చాప్టర్‌గా కనిపించే అభ్యాసనం అధ్యాయంను స్కోరింగ్‌గా అభ్యర్థులు గుర్తు పెట్టుకోవాలి. అయితే ఫలానా అధ్యాయం నుంచే ఎక్కువ మార్కులు వస్తాయనే దృష్టితో అభ్యర్థులు చదవరాదు. సిలబస్‌లోని అన్ని అంశాలు కవర్ అయ్యేలా చదవాలి. ఏ అంశం చదివినా పుస్తకంలో ఉన్నది వున్నట్టుగా చదవరాదు. బట్టీపడుతూ అసలే చదవరాదు. పేపర్ సెట్టర్ దృష్టిలో అన్ని అంశాలకు ప్రాధాన్యత ఉంటుంది. ఏ ప్రశ్న అయినా అడిగే స్వేచ్ఛ పేపర్ సెట్టర్‌కు ఉంటుందనేది మరువరాదు.

**ప్ర: నిర్దేశిత విభాగంలో గరిష్ట మార్కులు స్కోర్ చేయాలంటే ఎలా ప్రిపేర్ కావాలి? రిఫరెన్స్ బుక్స్ ఏమిటి?**

జ : సమగ్రంగా పూర్తి అవగాహనతో టిఆర్‌టి సిలబస్‌ను అధ్యయనం చేయాలి. తెలుగు అకాడమీ పుస్తకాలు చదవాలి. డి.ఎడ్ అభ్యర్థులు తమ కోర్సులో భాగంగా ఉన్నటువంటి ఒకే పుస్తకం చదివి ఊరుకోరాదు. ఉదాహరణకు అభ్యసనం - భావనలు వంటి అంశాలు బి.ఇడి., ఎం.ఇడి., బి.ఎ సైకాలజీ ఎం.ఎ. సైకాలజీ వంటి కోర్సు సిలబస్‌లలోనూ ఉంటాయి. వాటికి సంబంధించిన తెలుగు అకాడమీ పుస్తకాలు అదనంగా చదవాలి. ఇంకా వీలయితే ఇంటర్నెట్ ద్వారా సంబంధిత అంశాలలో తాజా విషయాలు చదువుతూ పరీక్షకు లోతుగా ప్రిపేర్ కావాలి. ప్రశ్న ఎలా అడిగినా జవాబు గుర్తించేట్టుగా అభ్యర్థి ప్రిపరేషన్ సాగాలి. సిలబస్‌కు సంబంధించి ఇతర కోర్సుల సబ్జెక్టు పుస్తకాలు కూడా అధ్యయనం చేయడం వల్ల వేర్వేరు రచయితల పద సముదాయం, విభిన్న రకాలుగా ఉంటుందని పరీక్షార్థులు తెలుసుకుంటారు. ఫలితంగా పరీక్షలలో ఏ ప్రశ్నకయినా సమాధానం పసిగట్టే సామర్థ్యం ఏర్పడుతుంది. సైకాలజీలో 30 మార్కులకు మొత్తం ప్రశ్నలను 100 శాతంగా భావించినపుడు ఈ రీతిలో పరీక్ష ప్రశ్నలు వస్తాయని అభ్యర్థి అంచనా వేయవచ్చు. 60 శాతం ప్రజలు అండర్‌స్టాండింగ్ పద్ధతిలో వస్తాయి. 20 శాతం ప్రశ్నలు నాలెడ్జ్ పై ఉండగా మిగతా 20 శాతం ప్రశ్నలు అప్లికేషన్ ఓరియెంటెడ్ పద్ధతిలో ఉంటాయనేది అభ్యర్థి గుర్తిస్తూ పరీక్షకు ప్రిపేర్ కావాలి. అప్లికేషన్ ప్రశ్నలు అనేవి అభ్యర్థికి కఠినంగా ఉంటాయి. వీటిని ఛేదించాలంటే నిర్దేశిత అంశంపై ఓవరాల్ సబ్జెక్ట్‌ను అభ్యర్థి తెలుసుకుని పరీక్షకు సిద్ధంగా ఉండాలి. పూర్వ ప్రశ్న పత్రాలు లోతుగా పరిశీలించి ప్రశ్నల తీరును గమనిస్తూ ప్రిపేర్ కావాలి. తాను ఎందులో బలంగా ఉన్నాడో లేదో తెలుసుకుని చదవాలి.

**ప్ర: పరీక్షల్లో వచ్చే ప్రశ్నల సరళి ఎలా ఉంటుంది? అనువర్తన ప్రశ్నలు ఎలా చదవాలి?**

జ: గతంలో అభ్యసన నిర్వచనం అంటే ఏమిటి? ఫలానా పుస్తకం రచయిత ఎవరు అని సూటిగా ప్రశ్నలు అడిగేవారు. నేడు అది పూర్తిగా మారిపోయింది. తాజా ప్రశ్నలు ఎలా ఉంటున్నాయంటే ఈ క్రింది వానిలో సరైన ప్రవచనం కానిది ఏది? అని అడుగుతున్నారు. సదరు సబ్జెక్టుపై సంపూర్ణమైన అవగాహన ఉన్నప్పుడే దానికి వెంటనే సమాధానం గుర్తించే పరిస్థితి ఉంటుంది. అనువర్తన ప్రశ్నలను టెక్స్‌బుక్‌లో ఇచ్చిన కాన్సెప్ట్ అంశాలను నిజజీవితంలో ఉపయోగించుకునేలా ప్రశ్నలు అడుగుతున్నారు. ఉదాహరణకు ఉపాధ్యాయుడు ఒక పిల్లవాని నైతిక వికాస పరీక్షను తెలుసుకునే క్రమంలో, ఆ విద్యార్థి పాఠశాలకు వచ్చే దారిలో ఒక విలువైన వస్తువును పెట్టినపుడు విద్యార్థి ఏ విధంగా ప్రవర్తిస్తాడనే అంశాలపై ప్రశ్నలు అడిగే రీతిలో ఉంటాయి. అనువర్తన అనేది ఒకరు చెబితే వచ్చేది కాదు. టీచర్ చెప్పే దానిని నిజజీవితంతో అన్వయించుకుంటూ నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకోవాలి. విద్యార్థిని ఆస్థాయికి చేర్చేవిధంగా ఉపాధ్యాయుడు పాఠాలు చెప్పడానికి కృషి చేయాలి.

# అనుసోపానాలు తెలిస్తే మార్కులు

ఉపాధ్యాయ నియామకాల ఎంపిక పరీక్షల్లో (టీఆర్‌టీ- ) ల్లో దాదాపు అన్ని కేటగిరీల టీచర్లకు నిర్దేశించిన సిలబస్‌ల్లో ఉమ్మడిగా ఉన్న విభాగం- విద్యా దృక్పథాలు (పర్‌స్పెక్టివ్స్ ఇన్ ఎడ్యుకేషన్). 80 మార్కులకు జరిగే ఈ రాతపరీక్షలో 8వ వంతు( 10 మార్కులు) ఈ విభాగానికి కేటాయించారు. ప్రతి ప్రశ్నకూ అర మార్కు చొప్పున 20 ప్రశ్నలు. ఈవిభాగాన్ని ప్రవేశపెట్టడం వెనకున్న స్ఫూర్తిని అర్థం చేసుకుని అధ్యయనం చేస్తే గరిష్ఠ మార్కులు సొంతమవుతాయి!



యస్.వి. సురేష్
ఎడిటర్, ఉద్యోగ సోపానం

మొత్తం తెలిస్తే సూక్ష్మం సులభగ్రాహ్యం- ఇదీ విద్యా దృక్పథాలు విభాగ స్ఫూర్తి. మొత్తం అంటే- విద్యా రంగం, సూక్ష్మం అంటే తాను నిర్వహించవలసిన పాత్ర. స్థూలంగా- భారతీయ విద్యారంగంపై విశాల అవగాహన ఏర్పరచుకున్న ఉపాధ్యాయుడు రేపు తరగతి గదిలో తన పాత్రను శక్తిమంతంగా నిర్వర్తించగలడు. విద్యా దృక్పథాలు విభాగాన్ని ఈ కోణం నుంచి అర్థం చేసుకున్నట్లయితే సిలబస్‌లో పొందుపరిచిన అంశాలను మొక్కుబడిగా కాక ఆసక్తిగా, మన విద్యారంగ అనుపానాలు అవగతం చేసుకునే అవకాశంగా అభ్యర్థి భావించే స్థితికి చేరతాడు.

విద్యా దృక్పథాలు సిలబస్‌లో భారతదేశ విద్యా వ్యవస్థ పూర్వరంగం- వర్తమానానికి సంబంధించిన అంశాలను కేవలం అయిదు యూనిట్లలో పొందుపరిచారు. అంటే అయిదు యూనిట్ల నుంచి 20 బిట్లను అభ్యర్థి ఎదుర్కోవాల్సి ఉంటుంది. స్థూలంగా చెప్పాలంటే పాఠ్యాంశాలన్నీ విద్యా కమిటీలు, కమిషన్లు, వాటి సిఫారసులు, విద్యా చట్టాలు, ఉపాధ్యాయుల పాత్ర- బాధ్యతలు, వృత్తి వాతావరణం, విద్యా రంగంలో వర్తమాన ప్రక్రియలు, అనుబంధ విషయాలు వాటి చుట్టూనే అల్లుకుని ఉన్నాయి.

మన విద్యారంగం
- గతం
  - కమిటీలు
  - నివేదికలు
- వర్తమానం
  - ప్రభావితం చేసే అనుబంధ అంశాలు
  - ప్రస్తుత విధాన ప్రాతిపదికలు

## విద్యా వ్యవస్థ చరిత్ర

గతాన్ని అవగతం చేసుకుంటేగానీ వర్తమానం అవగాహనకు రాదు. అందుకే విద్యా దృక్పథాలు మొదటి యూనిట్‌గా భారతీయ విద్యా వ్యవస్థ మూలాలను స్పృశించారు.

- పూర్వ వేదకాల విజ్ఞానాన్వేషణ నుంచి వేదవిజ్ఞాన ప్రసారమే ప్రాతిపదికగా జరిగిన వేదయుగ ప్రాచీన విద్యాభ్యాసంపై అవగాహన అవసరం దీనిపై విషయప్రధాన ప్రశ్నలకు ఆస్కారం ఉంటుంది.
- ఆధునిక విద్యా విధానానికి బీజాలు పడిన బ్రిటిష్ పాలనా కాలంలో 1854 నుంచి 1944 వరకు సాగిన విద్యా విధానానికి ప్రాతిపదికలు 9 కమిషన్లు- కమిటీలు, వాటి సిఫారసులు, తమ అవసరాలు, ఆలోచనల దృష్ట్యా రూపొందించిన బ్రిటిష్ విద్యావిధానంపై ఒకటి, రెండు ప్రశ్నలకు అవకాశం ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన డీఎస్‌సీలో..
- స్వాతంత్ర్యానంతరం 1948-49 రాధాకృష్ణన్ కమిషన్ నుంచి 1992 పీఓఏ- విద్యా కార్యచరణ ప్రణాళిక వరకు 9 కమిటీలు, కమిషన్లు అధ్యయనం చేశాయి. నాటి సిఫారసులను అమలు చేశారు.

**1986 నూతన జాతీయ విద్యావిధానాన్ని సమీక్షించడానికి నియమించిన కమిటీ ఏది?**

1. ఆచార్య రామ్మూర్తి కమిటీ 2. కస్తూరి రంగన్ కమిటీ 3. ప్రొ॥ రామిరెడ్డి కమిటీ 4. ప్రొ॥ యశ్‌పాల్ కమిటీ **జవాబు: 1**

ఈ కోణంలో నాలుగు కమిటీలు- సిఫారసులు వాటిలో కార్యచరణలోకి వచ్చి దీర్ఘకాలం అమల్లోకి వచ్చిన ప్రతిపాదనలను చదవాల్సి ఉంటుంది.

## ఉపాధ్యాయ సాధికారత

విద్యార్థి కేంద్రంగా విద్యా విధానాలు, విద్యాభ్యాసాలు ఉండాలని అందరూ అంగీకరించినప్పటికీ తరగతిలో ప్రధాన భూమిక ఉపాధ్యాయుడిదే. విద్యార్థి కోణం నుంచి బోధించాల్సింది ఉపాధ్యాయుడే కాబట్టి వారికి ప్రేరణ, వృత్తిపరమైన ఎదుగుదల, ఉపాధ్యాయ విద్యను అందించే రాష్ట్ర, జాతీయ స్థాయి సంస్థలు, పాఠశాలలో నిర్వహించాల్సిన రికార్డులు, రిజిస్టర్లు తదితర అంశాలను ఈ యూనిట్‌లో చేర్చారు. సిలబస్ రీత్యా చిన్న యూనిట్ అయినా 3-4 ప్రశ్నలకు ఆస్కారం ఉంది.

**ఉపాధ్యాయ వృత్తిపరత్వం (ప్రొఫెషనలిజం) అంటే ఏమిటి?**

1. వృత్తిపర నియమావళికి అనుగుణంగా నడుచుకోవడం 2. నియామకానికి ముందే వృత్తిపర కోర్సు పూర్తిచేయడం 3. వేతనాలు పొందడానికి బోధించడం 4. అప్పగించిన బాధ్యతలను పూర్తిచేయడం **జవాబు: 1**

## సమకాలీన భారతదేశంలో విద్యారంగ అంశాలు

సిలబస్‌లో ఎక్కువ అంశాలు కనిపిస్తూ ఎక్కువ ప్రశ్నలకు అవకాశమున్న యూనిట్ ఇది. దీనిలో పదికిపైగా అంశాలను చదవాల్సి ఉంటుంది. దీనిలో ప్రధానంగా 1. పర్యావరణ విద్య 2. విద్య-ప్రజాస్వామ్యం 3. విద్యా ఆర్థిక కోణం 4. విద్య-మానవ వనరుల అభివృద్ధి 5. జనాభా-విద్య 6. సమ్మిళిత విద్య 7. విద్య-విలువలు 8. మధ్యాహ్న భోజన పథకం, రాష్ట్రీయ మాధ్యమిక శిక్షాభియాన్, కస్తూరిబాయి గాంధీ బాలికా విద్యాలయాలు, సక్సెస్ స్కూల్స్. వీటిలో కనీసం నాలుగైదు అంశాలపై ప్రశ్నలు సంధించే అవకాశం ఉంది. ఈ అంశాలతోపాటు ప్రస్తుతం ప్రభుత్వం దృష్టిపెడుతున్న పాఠశాల- పరిశుభ్రత, గౌరవ గదులు (టాయిలెట్స్), బాలికా పాఠశాలలు, పాఠశాలల్లో విద్యార్థి భద్రత వంటి తాజా అంశాలపై ప్రభుత్వ చొరవలను గమనించాలి.



## హక్కులు- చట్టాలు

ఉపాధ్యాయులు కావాలనుకునే ఉద్యోగార్థులకు బాలల హక్కులు, వారికి నిర్దేశించిన చట్టాలపై ఏమేరకు అవగాహన ఉందో తెలుసుకోవడం ఈ యూనిట్ ఉద్దేశం. చిన్న యూనిట్‌గా కనిపిస్తూ 3, 4 ప్రశ్నలకు అవకాశమున్న అధ్యాయం. ఇందులో భాగంగా బాలల ఉచిత విద్యాహక్కు, నిర్బంధ విద్యాహక్కు చట్టం-2009, సమాచార హక్కు చట్టం-2005, బాలల హక్కులు, మానవ హక్కులు చదవాల్సి ఉంటుంది.

**ఉచిత నిర్బంధ విద్య, బాలల హక్కుల చట్టం–2009 ప్రకారం తల్లిదండ్రులు 6–14 ఏళ్ళ పిల్లలను బడిలో చేర్పించడం...**

1. విధి 2. ఐచ్ఛికం 3. తప్పనిసరి 4. ఏదీ కాదు **జవాబు: 1**

ఈ యూనిట్‌లో అంశాలు పరిమితంగా ఉన్నందున క్షుణ్ణంగా చదవడం ద్వారా ప్రయోజనం పొందవచ్చు.

విద్యా దృక్పథాలు

## జాతీయ పాఠ్యప్రణాళికా చట్రం

చివరి అధ్యాయం. కీలక అంశం. ప్రస్తుతం అమల్లో ఉన్న విద్యావిధానానికి ప్రాతిపదిక. అందువల్ల ఈ యూనిట్ నుంచి ఎక్కువ ప్రశ్నలు వచ్చే ఆస్కారం ఉంది. దేశంలోని కోట్లాది పిల్లలు అనుసరిస్తున్న పాఠ్యప్రణాళిక చట్రాన్ని పునస్సమీక్షిస్తామని కేంద్ర మానవ వనరుల శాఖమంత్రి పార్లమెంటులో ప్రకటించిన తరువాత ఆ బాధ్యతను జాతీయ విద్యా పరిశోధన, శిక్షణ మండలి (ఎన్‌సీఈఆర్‌టీ)కి అప్పగించారు. భారంలేని అభ్యసనం నివేదిక (1993) వెలుగులో పాఠశాల విద్యకోసం జాతీయ ప్రణాళిక చట్రాన్ని సమీక్షించాలని కోరారు. ఫలితంగా ప్రొఫెసర్ యశ్‌పాల్ అధ్యక్షుడిగా జాతీయ సారథ్య సంఘం ఏర్పడింది. ఈ సంఘం అధ్యయనం అనంతరం రూపొందించిందే జాతీయ పాఠ్య ప్రణాళికా చట్రం. విద్యా దృక్పథాల్లో అయిదో యూనిట్ మొత్తం ఈ నివేదికలోని అంశాలే. అయిదు ప్రధాన అంశాలుగా రూపొందించిన ఈ నివేదికను ఎన్‌సీఈఆర్‌టీ వెబ్‌సైట్ నుంచి పొందవచ్చు.

మొత్తం మీద ఈ విభాగం భారతీయ విద్యావ్యవస్థ, విద్యావిధానం చుట్టూ పరిభ్రమిస్తోంది. ఆసక్తిగా అవగాహన చేసుకుంటే 20 ప్రశ్నల్లో గరిష్ఠంగా సరైన సమాధానాలు గుర్తించవచ్చు. మిగతా విభాగాల స్కోరుకు దీనిని జత చేయడం ద్వారా ఉపాధ్యాయ పోస్టును ఖాయం చేసుకోవచ్చు.

# మార్కులకు మనోవిజ్ఞాన శాస్త్రం




**త్వరలో డి.యస్.సి. పరీక్షలు జరుగనున్న తరునంలో అందుబాటులో ఉన్న సమయాన్ని సమయస్ఫూర్తితో సద్వినియోగం చేసుకుంటే ఉపాధ్యాయ కొలువును దక్కించుకోవచ్చు. సెకండరీ గ్రేడ్ టీచర్ (యస్.జి.టి.) స్కూల్ అసిస్టెంట్ (యస్.ఎ.) పోస్టులకు సంబంధించి కీలకమైన సబ్జెక్టు విద్యామనోవిజ్ఞాన శాస్త్రం. ఒక రకంగా విజయాన్ని ప్రభావితం చేసేది ఈ సబ్జెక్టే, అనికూడా చెప్పవచ్చు. విద్యా మనోవిజ్ఞాన శాస్త్రంలో నాలుగు విభాగాలు ముఖ్యమైనవిగా చెప్పవచ్చు. అవి 1. పెరుగుదల-వికాసం, 2. వైయుక్తిక భేదాలు 3. అభ్యాసనం 4. మూర్తిమత్వం. డి.యస్.సి. పరీక్షలకు పక్కా ప్రణాళికతో సిద్ధమైతే ఇందులో అత్యధిక మార్కులు సాధించటం సులువే. అందుకు ఎలా ప్రిపేర్ కావాలో తెలుసుకుందాం!**

## వైయుక్తిక భేదాలు :

SGT-SA రెండు కేటగిరీల వారికి ఇది ఉంది. ఇందులో ఎక్కు వగా ప్రజ్ఞా లక్షణాలు, ప్రజ్ఞా పరీక్షలు, ప్రజ్ఞా లబ్ధి వంటి అంశాలపై ప్రశ్నలు వస్తున్నాయి. ఇదే విభాగంలో ప్రజ్ఞా లబ్ధి సూత్రం, ప్రజ్ఞా పరీక్షలపై ప్రశ్నలు అడుగుతున్నారు. ఎక్కువగా జీమ్యాట్, బాటిమా, వెక్షర్ పరీక్షలపై ప్రశ్నలు ఇస్తున్నారు.

☛ ఉదాహరణ : వెక్షర్ ఇంటెలిజెన్స్ స్కేల్ పరీక్షలోని శాబ్దిక పరీక్షలలో లేని అంశం **(జవాబు : 4)**

1. అవబోధం 3. సమాచారం.
2. అంకగణితం 4. చిత్రపూరణం.

ముఖ్యంగా ప్రజ్ఞా సిద్ధాంతా లపై అభ్యర్థులు బాగా దృష్టిపెట్టాలి. ఇందులోంచి ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంది.

☛ ఉదాహరణ : విద్యామనోవిజ్ఞాన శాస్త్రం బోధనలో ప్రావీణ్యం ఉన్న ఆచార్యుడు విద్యా దృక్పథాలను కూడా అంతే ప్రావీణ్యంతో బోధించగలడు అని నమ్మే ప్రజ్ఞా సిద్ధాంతం?

**(జవాబు : 2)**

1. ద్వికారక 3. బహుకారక
2. ఏకకారక 4. స్వరూప నమూనా

ఈ విభాగంలో అభ్యర్థులు దృష్టిపెట్టాల్సిన మిగతా అంశాలు హొవార్డ్ గార్డినర్ ప్రజ్ఞా రకాలు (8), సహజ సామర్థ్యాలు, సృజనాత్మకత. సహజ సామర్థ్యాలపై ఉన్న ఏకైక పరీక్ష డీఏటీ.

☛ **ఉదాహరణ :** ప్రధానోపాధ్యాయుడు గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడానికి మూర్తి అనే విద్యార్థికి డబ్బులు ఇచ్చి కార్యక్రమం పూర్త యిన తరవాత ఖర్చులకు పోగా మిగిలిన డబ్బులను ఇచ్చేటప్పుడు ప్రధా నోపాధ్యాయుడు అతడికి జమా / ఖర్చులను చెప్పడానికి కేవవలం 6 నిమిషాల సమయం మాత్రమే ఇస్తే అతడిలో ఏ సామర్థ్యాన్ని ప్రధానోపాధ్యాయుడు అంచనా వేస్తున్నాడు ? **(జవాబు : 2)**

1. యాంత్రిక వివేచనం 3. అమూర్త వివేచనం
2. గుమస్తా సామర్థ్యం 4. శాబ్దిక వివేచనం

నోట్: ఎస్ఏ అభ్యర్థులకు సైకాలజీ సబ్జెక్టు సిలబస్‌లో ఇచ్చినప్పటికీ ప్రశ్నల స్వరూపం మాత్రం తరగతి, ఉపాధ్యాయుడు, పాఠశాల వంటి అంశాలకు అనుప్రయుక్తం చేస్తారు.

ప్రస్తుతం ఉపాధ్యాయ నియామకాల ప్రక్రియలో కొన్ని మార్పులు చోటు చేసుకున్నాయి. సిలబస్ మారింది. అంతేకాకుండా ప్రశ్నపత్ర స్వరూపాన్ని మార్చారు. నూతన పరీక్ష విధానాన్ని ప్రవేశపె ట్టారు. ఈ నేపథ్యంలో SGT-SA అభ్యర్థులకు విద్యా మనో విజ్ఞానశాస్త్రం సబ్జెక్ట్ కీలకంగా మారబోతుంది. దీంతో పాటు విద్యాదృక్పథాలు అనే అంశాన్ని కూడా చేర్చారు.

**పేపర్-1**

సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్జీటీ) అభ్యర్థులకు విద్యామనో విజ్ఞానశాస్త్రానికి **సంబంధించి 10 మార్కులు** ఉంటాయి.

అదే స్కూల్ అసిస్టెంట్ (ఎస్ఏ) అభ్యర్థులకు సైకాలజీని సిలబస్‌లో చేర్చారు. అయితే దీని పేరును మార్చారు. ప్రశ్న స్వరూపం, తరగతి గది, విద్యార్థులు, పాఠశాల, ఉపాధ్యా యులు, తరగతి గది నిర్వహణ అనువర్తనాలు వంటి అంశాల్లో భాగంగా విద్యామనో విజ్ఞానశాస్త్రాన్ని స్కూల్ అసి స్టెంట్ సిలబస్ లో పొందుపరిచారు. ఇందుకుగాను 5 మార్కులు కేటాయించారు.

## పెరుగుదల - వికాసం

ఈ అంశం కేవలం ఎస్‌జీటీ సిలబస్‌లో మాత్రమే ఉంది. ఇందులో ఎక్కువగా ప్రశ్నలు పెరుగుదల-వికాస సూత్రాలపై వస్తున్నాయి.

- **ఉదాహరణ :** ఎసీజీటీ ఉపాధ్యాయుడు ప్రాథమిక స్థాయి వారికి అన్ని సబ్జెక్టుల్లో బోధిస్తే ఎస్ఏ ప్రమోషన్ వచ్చాక ఆ ఉపాధ్యాయుడు కేవలం ఒకే సబ్జెక్టు బోధిస్తాడు. దాన్ని బలపరిచే నియమం ఏది? **సమాధానం** - వికాసం సాధారణంగా నిర్దిష్టం వైపు నకు ప్రవహిస్తుంది.
- ఇదే విభాగంలో ఎక్కువగా దశలపై ప్రశ్నలు అడుగుతారు. ఈ ప్రశ్నలు నేరుగా ఉంటున్నాయి.
- **ఉదాహరణ :** శిశువు బాధాకరమైన సంఘటనల నుంచి విముక్తి కోసం వేరే కృత్యాలపై నిమగ్నమై ఉపశమనం పొందుతాడు. అయితే ఈ భావన ఉద్వేగ కేథార్సిస్ కాగా ఈ భావన ఏ దశలో ప్రారంభమవుతుంది?

**సమాధానం - ఉత్తర బాల్య దశ**

- ఈ విభాగంలో మిగిలిన వికాస సిద్ధాంతాలైన పియాజే, కోల్బర్గ్, చామ్‌స్కీ, కార్ల్ రోజర్స్, ఎరిక్ - ఎరి క్సన్కు సంబంధించి ఎక్కువగా ప్రశ్నలు వస్తుంటాయి. పియాజే, కోల్బర్గ్ సాంఘిక వికాస దశలు అనే అంశా లపై కూడా తరచుగా ప్రశ్నలు అడుగుతున్నారు.
- **ఉదాహరణ :** ఒక విద్యార్థికి రాము, రాజు, రవి అనే ముగ్గురు వ్యక్తులను చూపించి ఎవరు ఎత్తుగా ఉన్నారు, లావుగా ఉన్నారు అంటే చెప్పగలడు. కానీ వారిని చూపించకుండా రాజు కంటే రవి లావు, రవి కంటే రాము ఎత్తు అని మాటల్లో చెప్తే అవగాహన చేసుకోలేడు. అయితే ఇతడు పియాజే ప్రకారం ఏ దశ? **సమాధానం - మూర్త ప్రచాలక దశ.**
- కోల్‌బర్గ్ నియమాలకు సంబంధించి ఆరు దశలు ఉంటాయి. ఇందులో మూడు స్థాయిలపై ఏదో ఒక ప్రశ్న తప్పక వస్తూనే ఉంది.
- **ఉదాహరణ :** డీఎస్సీ ప్రకటనతో గణేష్ ప్రతిరోజు దేవుడి దగ్గరికి వెళ్లి ఉద్యోగం రావాలని, వస్తే 100 కొబ్బరి కాయలు కొడతానని ప్రార్థిస్తున్నాడు. అయితే గణేష్ కోల్‌బర్గ్ ప్రకారం ఏ స్థాయిలో ఉన్నాడు? **(సమాధానం: 2)**

1. ఉత్తర సాంప్రదాయ స్థాయి
2. పూర్వ సాంప్రదాయ స్థాయి
3. సాంప్రదాయక స్థాయి
4. నైతిక, సామాజిక స్థాయి

ఈ విభాగంలో అభ్యర్థులు కచ్చితంగా ఎరిక్-ఎరిక్సన్ సాంఘిక విశాదశలను పూర్తిగా గుర్తుపెట్టుకోవాలి.

- **ఉదాహరణ :** సాన్నిహిత్యం - ఏకాంతం అనే భావన ఎరిక్-ఎరిక్సన్ ప్రకారం ఏ దశలోని వారికి సంప్రదించే లక్షణం?

**(సమాధానం: 1)**

1. పూర్వ వయోజన దశ
2. ఉత్తర వయోజన ధశ
3. కౌమార దశ
4. పూర్వ కౌమార దశ

## అభ్యసనం

ఈ అంశం కూడా ఎస్ఏ, ఎస్జీటీ ఇద్దరికీ ఉంది. ఇందులో అభ్యసన సిద్ధాంతాలు (6)పై మూడు ప్రశ్నలు తప్పనిసరిగా వస్తున్నాయి. వీటితోపాటు అభ్యసన బదలాయింపు రకాలు సిద్ధాంతాలపై ఒక ప్రశ్న ఇస్తున్నారు. ఈసారి కొత్తగా చేర్చిన అభ్యసన వక్రరేఖ అనే అంశంపై కచ్చితంగా ౨ ప్రశ్న వచ్చే అవకాశం ఉంది.

### మాదిరి ప్రశ్నలు

1\. పాఠశాల విద్యార్థులు కొత్తగా సైకిల్ కొన్నప్పుడు సైకిల్‌ను జాగ్రత్తగా వాడటం, శుభ్రపరచడం చేస్తారు. అంతేకాకుండా విద్యార్థులు కొత్త పుస్తకాలు కొన్నప్పుడు మొదట్లో బాగా చదివి రాను రానూ అశ్రద్ధ చేస్తారు అనే పోలిక గల అభ్యసన వక్రరేఖ?

1. ద్వితీయ స్ఫూర్తి
2. శారీరక ధర్మహద్దు
3. చాంచల్య దశ
4. ప్రారంభ స్ఫూర్తి

**(జవాబు : 4)**

2\. ఎస్‌జీటీ టీచర్‌గా పని చేస్తున్న ఉపాధ్యాయుడు కొన్ని రోజుల తరవాత ఎస్ఏ ఉద్యోగాన్ని సంపా దించాడు. అయినా కొన్ని రోజుల తర్వాత అనుకో కుండా తన పేరు పక్కన ఎస్‌జీటీ అని రాసుకు న్నాడు. దీన్ని బలపరిచే పావ్లోవ్ నియమం?

1. విచక్షణ
2. విరమణ
3. నిబంధన
4. ఆయత్నాసిద్ధస్వాస్థం

**(జవాబు: 4)**

3\. పాఠశాలలో PUTని పుట్ అని చదవడం నేర్చు కున్న విద్యార్థి తన తండ్రి కొత్తగా PULSER బైక్ తేవడంతో.. వెంటనే దాని పేరును పల్సర్ అని కాకుండా పుల్సర్ అని అన్నాడు. అతడిలో జరి గిన బదలాయింపు? **(జవాబు:2)**

1. అనుకూల
2. ప్రతికూల
3. శూన్య
4. ద్విపార్శ్వ

## స్మృతి – విస్మృతి

మూడో సెక్షన్ రెండో విభాగంలో స్మృతి – విస్మృతి చేర్చారు. ఇందులో ఎక్కువగా పునఃస్మరణను మాపనం చేసే పరీక్షలు, స్మృతి రకాలు, విస్మృతి కాలక్రమ పట్టికతోపాటుగా విస్మృతికి గల కారణాలు అనే అంశాలపై ప్రశ్నలు వస్తున్నాయి.

☛ **ఉదాహరణ :** తరగతి గదిలో ఉపాధ్యాయుడు పాఠం చెప్తూ ఆకస్మికంగా ఒక అమ్మాయిని, ఒక అబ్బాయిని తనను మిగతా విద్యార్థులకు చూపిస్తూ మా ముగ్గు రిలో వేరుగా ఉన్న వారిని గుర్తించండి. అంటే విద్యార్థు లందరూ ఒక్కసారిగా ఉపాధ్యాయుడిని చూపించారు. మిగతా ఇద్దరిలో ఒక అమ్మాయి ఉన్నప్పటికీ విద్యార్థు లందరూ ఉపాధ్యాయుడినే చూపించారు. కారణం వారిద్దరు విద్యార్థులు కాబట్టి. ఈ భావనలో దాగిఉన్న ప్రక్రియ ? **(జవాబు: 2)**

1. కన్సాలిడేషన్ 3. శబ్ద ప్రమాణం
2. వేర్పాటు 4. విభిన్న ఆలోచన

☛ **ఉదాహరణ :** ఒక ఉపాధ్యాయుడు డీఎస్సీ పరీక్ష కోసం విద్యార్థులకు 100 షార్ట్‌కట్ కోడ్‌లను ఒకే రోజు నేర్పించాడు. తిరిగి కొన్ని రోజుల తరవాత విద్యార్థులను పిలిచి అడగగా వారు కేవలం 50 షార్ట్‌కట్ కోడ్‌లనే చెప్తే వారు విస్మృతి పట్టిక ప్రకారం నేర్చుకొని ఎన్ని రోజులయింది లేదా ఎంత సమయం పట్టింది? **(జవాబు: 4)**

1. ఒక రోజు 3. కేవలం 30 నిమిషాలు
2. 2 రోజులు 4. కేవలం 50 నిమిషాల

☛ **ఉదాహరణ :** కేఆర్ నారాయణన్ పై రచించిన పుస్తకం చదివిన తరవాత ఆర్‌కే నారాయణన్‌పై రచించినా పుస్తకాన్ని చదువుతున్న నరేషన్‌కు మధ్యమధ్యలో కేఆర్ నారాయణన్ జీవిత చరిత్రలోని అంశాలు గుర్తుకు వచ్చి తెగ ఇబ్బంది పెట్టి తన చదువును ముందుకు వెళ్లనియ్యటం లేదు. ఇది ఏ అవరోధంగా చెప్పొచ్చు? **(జవాబు : 2)**

1. తిరోగమన 3. అనుకూల
2. పురోగమన 4. స్వీయ

## మూర్తిమత్వం

మూర్తిమత్వం అనే విభాగంలో ప్రముఖంగా గ్రంథులు, ప్రక్షేపక పరీక్షలైన టీఏటీ, ఆర్‌ఐబీటీ, సీఏటీ, రక్షక తంత్రాలు, సంఘర్షణలపై తరచుగా ప్రశ్నలు వస్తున్నాయి. అయితే ఈసారి సిలబస్‌లో మూర్తిమత్వ సిద్ధాంతాలు అనే అంశాన్ని చేర్చారు. కాబట్టి ఈ అంశంపై కచ్చితంగా ప్రశ్నలు అడుగుతారు. ఇందులోని అడిగే ప్రశ్నలకు ఉదాహరణ..

**1.** సుధాకర్‌కు పరీక్షలు, ఫలితాల ప్రకటన అంటే విపరీతమైన భయంతో తీవ్ర ఉద్వేగానికి గురై జ్వరం కూడా వస్తుంటే అతడి ఈ ప్రవర్తనకు కారణమైన గ్రంథిగా ఉపాధ్యాయుడు దేన్ని పరి గణించాలి? **(జవాబు :4)**

1. అధివృక్క గ్రంధి 3. అవటు గ్రంధి
2. పార్శ్వ అవటు గ్రంధి 4. పిట్యూటరీ గ్రంధి

**2.** పొట్టిగా, లావుగా ఉన్న వినీల తరగతిలో అందరితో కలివిడిగా ఉంటూ హాస్యాన్ని ప్రదర్శిస్తూ ఉంటుంది. అయితే క్రెష్మర్ ప్రకారం ఆమె ఏ వర్గం? **(జవాబు :4)**

1. క్రీడాకాయులు 3. స్థూల కాయులు
2. ప్రాంశుకాయులు 4. పీవర కాయులు

**3.** డీఎస్సీ నోటిఫికేషన్ రావాలని, వచ్చాక పోస్ట్ పోన్ కావాలని ఉంది. అంతేకాకుండా ఈ డీఎస్సీలో టీచర్ ఉద్యోగం రావాలని ఉంది, కానీ చదవా లని లేదు ఇలాంటి సంఘర్షణ దేనికి ఉదాహరణ ? **(జవాబు :2)**

1. ఉపగమ – ఉపగమ 2. ఉపగమ – పరిహార
3. ద్విఉపగమ – ద్విపరిహార 4. పరిహార – పరిహార

**NOTE :** ఈ ఆర్టికల్‌లోని సమాచారం 2018 సంవత్సరములో జరిగిన **DSC** సిలబస్‌లోనిది. విద్యార్థుల అవగాహన కోసం ఈ సమాచారిన్ని అందించడమైనది గ్రహించగలరు.

– చేయూత ఫౌండేషన్



ఈ ఆర్టికల్‌ను ఆంధ్రజ్యోతి పత్రిక ద్వారా అందించిన

**రచయిత. జంగం విశ్వనాథ్ గారు**

అసిస్టెంట్ ప్రొఫెసర్

**సేకరణ, చేయూత ఫౌండేషన్**

# సమకాలినంగా విద్యాదృక్పథాలు

ఉపాధ్యాయ కొలువులకు ఔత్సాహితులు ఇప్పటికే సన్నాహాలు మొదలు పెట్టిఉంటారు. ఈ పోస్టుల భర్తీ కోసం డి.యస్.సి. రాత పరీక్షలు ప్రారంభం కానున్న తరుణంలో అందుబాటులో ఉన్న సమయాన్ని సమయస్ఫూర్తితో సద్వినియోగం చేసుకుంటే ఉపాధ్యాయ కొలువును దక్కించుకోవచ్చు. ఎస్‌జీటీ, స్కూల్ అసిస్టెంట్, పీజీటీ, టీఆర్‌టీ... ఇలా ఏ విభాగాన్ని తీసుకున్నా కీలకమైన సబ్జెక్ట్ పర్‌స్పెక్టివ్స్ ఇన్ ఎడ్యుకేషన్ (విద్యా దృక్పథాలు), ప్రణాళికతో సిద్ధమయితే ఇందులో అధిక మార్కులు సాధించవచ్చు.




విద్య సామాజికాభివృద్ధిలో ముఖ్య పాత్ర పోషిస్తుంది. విద్య ద్వారా వ్యక్తిలో, సమాజంలో ఆశించిన ఫలితాలు రాబట్టడానికి ప్రభుత్వపరంగా సిలబస్‌లో మార్పులు ఎప్పటికప్పుడు జరుగుతూనే ఉన్నాయి. ఇదే క్రమంలో టీఆర్‌టీ– టెట్ (డీఎస్సీ)లో విద్యా దృక్పథాలకు అధిక ప్రాధాన్యాత చోటు ఇచ్చారు. ఈ సబ్జెక్టుకు 5 మార్కులు (10 ప్రశ్నలు) కేటాయించారు. ఇందులో కేవలం 5 యూనిట్లు మాత్రమే ఇచ్చారు. దీనిలో ప్రతి యూనిట్ భిన్నంగా ఉంది. కాబట్టి నూతన విద్యా సమకాలీన అంశాల నుంచి ప్రశ్నలను అడిగే అవకాశం ఉంది.

## సెక్షన్ - 1

భారతదేశంలో విద్య ఆవిర్భావం, కాలానుగుణంగా ఎలా మార్పు చెందింది అనే అంశాలపై ప్రశ్నలు రావచ్చు. విద్యా రంగంలో మార్పులతోపాటు, అనుసరించే విద్యా విధానాలపై ప్రశ్నలు అడిగే అవకాశం ఉంది. ఇదే విభాగంలో మరొక ముఖ్యమైన అంశం కమిటీలు, కమిషన్లు. వీటిపై మూడు ప్రశ్నలు తప్పనిసరి అని భావించాలి. విద్యకు సంబంధించి వేర్వేరు విద్యావేత్తలు ఇచ్చిన నిర్వచనాలు కూడా కీలకం. కాబట్టి వీటిపై కూడా దృష్టి సారించాలి.

### మాదిరి ప్రశ్నలు

☛ విద్య అనే పదం ఆంగ్లంలో Education. ఇది 'Educare + Educere అనే లాటిన్ భాషల నుంచి ఉద్భవించింది. ఇందులో Educare అంటే?

1) శిశువుకు దారి చూపించడం
2) శిశువును ఆరోగ్యంగా ఉంచడం
3) శిశువును అభివృద్ధి చేయడం
4) శిశువుకు నేర్పించడం

**సమాధానం : 3**

☛ ముస్లింల కాలంలో ఉండే మక్తబ్ అనే విద్యా కేంద్రాలకు అర్థం?

1) చదవడాన్ని నేర్పించే ప్రదేశం
2) ప్రార్థనా స్థలం
3) రాయడాన్ని నేర్పించే ప్రదేశం
4) లెక్కలు చెప్పే ప్రదేశం

**సమాధానం : 3**

☛ మానవున్ని శీలవంతుడిగా సమాజానికి ఉపయోగపడే వాడిగా తీర్చిదిద్దేదే విద్య అని వ్యాఖ్యానించింది?

1) ఋగ్వేదం
2) యజ్ఞవల్కుడు
3) కొమినియస్
4) ఫ్రోబెల్

**సమాధానం : 2**

☛ ఉడ్స్ డిస్పాచ్ సిఫారసుల ఆధారంగా కలకత్తా యూని వర్సిటీ ఏర్పడింది. ఈ వర్సిటీ నుంచి మొట్టమొదటగా పట్టా పొందిన ప్రముఖ వ్యక్తి?

1) రవీంద్రనాథ్ ఠాగూర్
2) కాదంబరి గంగూలీ
3) బంకించంద్ర చటర్జీ
4) గోపాలకృష్ణ గోఖలే

**సమాధానం: 3**

☛ భారతదేశంలో అపసవ్యయం, స్తబ్దత చాలా ఎక్కువగా ఉంది. దానికి కారణం తల్లిదండ్రుల నిరక్షరాస్యత అని పేర్కొంది?

1) ఉడ్స్ డిస్పాచ్
2) హార్టాగ్ కమిటీ
3) హంటర్ కమిటీ
4) సార్జంట్ కమిటీ

**సమాధానం : 2**

☛ భారతదేశంలో నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా చేయ డాన్ని ప్రతి ఒక్కరు ఉద్యమ కార్యక్రమంగా కంకణం కట్టుకోవాలని పిలుపునిచ్చిన ప్రధాని?

1) వాజ్‌పాయ్
2) రాజీవ్ గాంధీ
3) మన్మోహన్ సింగ్
4) పీవీ నరసింహారావు

**సమాధానం : 2**

## సెక్షన్ - 2

ఉపాధ్యాయుని సాధికారిత సంస్థలు - రికార్డులు, రిజిస్టర్లు సంబంధిత అంశాలు ఇందులో ఉంటాయి. ఉపాధ్యాయుని సాధికారితను ప్రభావితం చేసేవి, ఉపాధ్యాయుని ప్రవర్తనా నియమావళి, జాతీయ, రాష్ట్ర సంస్థలైన ఎన్‌సీఈఆర్‌టీ, ఎన్‌సీటీఈ, ఎస్‌సీఈఆర్‌టీ, యూజీసీలపై ఎక్కువగా ప్రశ్నలు రావచ్చు. ముఖ్యంగా పాఠశాలలో నిర్వహించే రికార్డులు వంటి వాటిని నమోదు చేసే విధానంతోపాటు అవి ఏయే సందర్భాల్లో ఉపయోగిస్తారు అనే అంశంపై అవగాహన పెంచుకోవాలి.

### మాదిరి ప్రశ్నలు

☛ ఉపాధ్యాయుని సాధికారితను ప్రభావితం చేయని అంశం?

1) రూప చిత్రం
2) విద్యార్థుల ఉపలబ్ధి
3) విద్యా ప్రణాళికల మౌలిక లక్ష్యాలు
4) ఉపాధ్యాయుని బోధనా సామర్థ్యం

**సమాధానం : 4**

☛ ఉపాధ్యాయుని ప్రవర్తనా నియమావళిని ఎన్‌సీఈఆర్‌టీ తరవాత ఏ సంస్థ రూపొందించింది?

1) ఎన్‌సీటీఈ
2) యూజీసీ
3) ఎన్‌వీఈపీఏ
4) సీఏబీఈ

**సమాధానం : 1**

☛ పాఠశాల విద్యార్థులకు జాతీయ ప్రతిభా అన్వేషణ పరీక్షను నిర్వహించే సంస్థ?

1) ఎన్‌సీటీఈ
2) ఎన్‌వీఈపీఏ
3) ఎన్‌సీఈఆర్‌టీ
4) యూజీసీ

**సమాధానం : 3**

☛ విద్యార్థుల్లో జ్ఞానాత్మక, ఉద్వేగాత్మక అంశాల్లో మార్పు తేవడానికి ఉపాధ్యాయులకు సంస్కృతి, సాంప్రదాయాలు, బోధనోపకరణాలు, నైతిక, ఆధ్యాత్మిక అంశాలపై శిక్షణనిచ్చే సంస్థ?

1) ఎన్ఐఈపీఏ
2) యూజీసీ
3) సీసీఆర్‌టీ
4) ఐఏఎస్ఈ

**సమాధానం : 3**

☛ ఆంధ్రప్రదేశ్‌లో వయోజన విద్యా కార్యక్రమాలను రూపొందించే సంస్థ ఏది?

1) ఎన్‌సీఈఆర్‌టీ, విజయవాడ
2) ఎస్ఐఈటీ, తెనాలి
3) ఎస్ఆర్‌సీ, వైజాగ్
4) ఎంఆర్‌సీ, అమరావతి

**సమాధానం : 3**

☛ క్రింది వాటిలో సరికాని జత?

1) జీత భత్యాలు - అక్విటెన్సీ రిజిష్టర్
2) చిల్లర ఖర్చులు - కంటింజెంట్ రిజిష్టర్
3) పాఠశాలలో వసతులు - స్టాక్ రిజిష్టర్
4) విద్యార్థుల మూర్తిమత్వం - మినిట్స్ బుక్

**సమాధానం : 4**

## సెక్షన్ - 3

మిగతా వాటితో పోల్చిచే మూడో విభాగం చాలా పెద్దది. ఇందులో చాలా అంశాలను చేర్చారు. ముఖ్యంగా ప్రజాస్వామ్యం - విద్యలో భాగంగా ఆర్టికల్స్‌పై ఎక్కువ ప్రశ్నలు ఇవ్వొచ్చు. ఆరోగ్య విద్య, ఆర్థిక విద్య, విలువల విద్యతో పాటు రెగ్యులర్‌గా సమ్మిళిత విద్యపై ప్రశ్నలు అడిగే అవకాశం ఉంది. కేంద్ర ప్రభుత్వ పథకాలు, రాష్ట్రం ఏర్పడ్డాక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడి పిలుస్తోంది వారోత్సవాలు, బడికి వస్తా, సైకిలు పంపిణీ, నా ఊరు నాబడి వంటి పథకాలతో పాటు 2024లో అధికారంలోకి వచ్చిన కొత్త ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలపై అవగాహన పెంచుకోవాలి.

### మాదిరి ప్రశ్నలు

☛ భారతదేశంలో స్త్రీ విద్యకు సంబంధించిన సమస్యలను తెలుసుకోవాల్సిందిగా 1957-58లో ఒక కమిటీని ఏర్పాటు చేశారు. దీనికి అధ్యక్షురాలు?

1) సరోజినీ నాయుడు
2) దుర్గాబాయి దేశ్ ముఖ్
3) శాంతా సిన్హా
4) రేణుకా రే

**సమాధానం : 2**

☛ ఆంధ్రప్రదేశ్‌లోని ఏ ప్రాంతం 2001లో సంపూర్ణ అక్షరాస్యత సాధించింది?

1) తెనాలి
2) తణుకు
3) తుని
4) తెగడ

**సమాధానం : 2**

☛ మానసిక వైకల్యానికి కారణమైన హైడ్రోసెఫలస్ రుగ్మత వల్ల వచ్చే మార్పు?

1) చిన్నతల
2) చిన్న మెదడు
3) పెద్ద తల
4) ఏదీకాదు

**సమాధానం : 3**

☛ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటి ఆదర్శ పాఠశాలను 2013లో ఏ జిల్లాలో ఎక్కడ ప్రారంభించారు?

1) తెగడ 2) భీమిలి 3) చింతపల్లి 4) అరకు

**సమాధానం: 1**

☛ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సైన్స్ / మ్యాథ్స్ సబ్జెక్ట్‌లో సామర్థ్యాలను పెంచడానికి ప్రయోగ పరికరాలను అందించి ఉపాధ్యాయులను సమకూర్చేందుకు ఉద్దేశించిన కేంద్ర పథకం?

1) రాష్ట్రీయ మాధ్యమిక శిక్ష అభియాన్
2) రాష్ట్రీయ ఆవిష్కార్ అభియాన్
3) కళోత్సవ్
4) కిశోర్ వికాసం

**సమాధానం : 2**

☛ 9వ తరగతి విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజయవాడలో 2017, ఏప్రిల్ 17న ప్రారంభించిన పథకం?

1) బడి పిలుస్తోంది 3) మన ఊరు-మన బడి
2) బడికి వస్తా 4) బడికి పోదాం.

**సమాధానం : 1**

☛ విదేశాల్లో చదువుకోవాలనే విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 10 లక్షల రూపాయలను సబ్సిడీ రూపంలో అందించే పథకం?

1) విద్యాదాన్ 3) విదేశీ విద్యా దీవెన
2) విద్యా నిధి 4) విదేశీ విద్యా నిధి

**సమాధానం : 3**

## సెక్షన్ - 4

ఈ విభాగంలో నాలుగు అంశాలు మాత్రమే ఉన్నాయి. వాటిలో గతంలో టెట్లో చదివిన ఆర్టీఈ-09, బాలల హక్కులను యథాతథంగా ఉంచి సమాచార హక్కు చట్టం, మానవ హక్కులను అదనంగా చేర్చారు.

### మాదిరి ప్రశ్నలు

☛ విద్యాహక్కు చట్టం ప్రకారం ఎంపిక పరీక్ష నిర్వహిస్తే మొదటిసారి తప్పునకు రూ.25,000 జరిమానా విధిస్తే రెండో సారి తప్పునకు ఎంత విధించాలి?

1) 35,000 3) 45,000
2) 50,000 4) 10,0000

**సమాధానం : 2**

☛ ఆర్టీఈ-09 ప్రకారం ఏ సెక్షన్.. బడిలో విద్యార్థులకు అడ్మిషన్ తిరస్కరించరాదని తెలుపుతుంది?

1) సెక్షన్ - 15. 2) సెక్షన్ - 21. 3) సెక్షన్ - 23.
4) సెక్షన్ - 38 **సమాధానం: 1**

☛ సమాచార హక్కు చట్టం ప్రకారం సమాచారాన్ని ఇవ్వ డంలో ఆలస్యం చేస్తే విధించే పెనాల్టీ? సంబంధిత అధికారులపై

1) రూ.250 - 25,000 3) రూ.25 - 250
2) రూ.2500 - 25,000 4) రూ.250 - 25,000

**సమాధానం: 1**

☛ ఏ దేశంలో సమాచారాన్ని ప్రభుత్వ ఆఫీసులు అడిగిన వెంటనే ఇవ్వాలి?

1) నార్వే 3) అమెరికా
2) స్వీడన్ 4) ఇండియా **సమాధానం : 2**

## సెక్షన్ - 5

ఈ విభాగం అతి చిన్నది. ఇది వరకే పరిచయం ఉన్న అంశాలు ఇందులో ఉన్నాయి. స్వాతంత్ర్యం నుంచి ఇప్పటి వరకు వచ్చిన వివిధ విద్యా కార్యక్రమాలైన సీఎల్ఎపీఎస్, సీఎన్ఏపీఎస్, ఏకలవ్య వంటి వాటిని ఈ విభాగంలో చేర్చారు. వీటిలో ఎన్సీఎఫ్5, సీసీఈలు ముఖ్యమైనవి.

### మాదిరి ప్రశ్నలు

☛ ఎన్సీఎఫ్-5కు సంబంధించి సరికానిది?

1) పర్యావరణ పరిరక్షణ పద్ధతులను పెంచే బాధ్యత విజ్ఞాన శాస్త్రాలదే
2) గణితం ముఖ్య ఉద్దేశం విద్యార్థుల్లో తార్కిక ఆలోచనను పెంచడం
3) విద్యార్థులకు శ్రమపట్ల గౌరవం పెంచే బాధ్యత సాంఘిక శాస్త్రానిదే
4) విద్యార్థులు జ్ఞానాన్ని స్వయంగా సముపార్జిం చుకోవాలి.

**సమాధానం : 3**

☛ సీసీఈలో భాగంగా నిర్మాణాత్మక మూల్యాంకనంలో విద్యార్థుల ప్రతిస్పందనలకు కేటాయించే మార్కులు?

1) 5 2) 10 3) 15 4) 20

**సమాధానం : 2**

☛ పిల్లల భాషాభివృద్ధి కార్యక్రమం?

1) సీఎస్ఏపీఎస్ 3) సీఎస్ఐపీఎస్
2) సీఎల్ఐపీఎస్ 4) చార్ట్ **సమాధానం : 3**

☛ ఎన్సీఎఫ్-05 ప్రకారం ఇంగ్లీష్, హిందీ భాషలను ఏ తరగతి నుంచి ప్రవేశపెట్టాలి?

1) 8 2) 7 3) 5 4) 6

**సమాధానం : 4**

**నోట్ :** ఈ ఆర్టికల్‌లోని సమాచారం 2018వ సం॥లో జరిగిన DSC సిలబస్‌లోనిది విద్యార్థుల అవగాహన కోసం ఈ సమాచారాన్ని అందించడమైనది, గ్రహించగలరు

**సేకరణ, చేయూత ఫౌండేషన్**

# విద్యా దృక్పథాలు... మార్కుల వ్యూహం

జంగం విశ్వనాథ్
సీనియర్ ఫ్యాకల్టీ



డీఎస్సీ ప్రత్యేకం

## విద్యాదృక్పథాలు

**డియస్‌సి సిలబస్ విడుదలైన నేపథ్యంలో త్వరలో ఎన్‌సిటిఈ మార్గదర్శకాల ప్రకారం నూతన విధివిదానాలో నోటిఫికేషన్ విడులదచేసే అవకాశం ఉంది. ఇటీవలే ప్రభుత్వం డియస్‌సి సిలబస్‌ను విడుదల చేసింది. కాబట్టి అభ్యర్థులు వెబ్‌సైట్‌లో ఉన్న సిలబస్ ప్రకారం ప్రిపరేషన్‌ను ప్రారంభించడం ఉపయుక్తంగా ఉంటుంది. సిలబస్‌ను పరిశీలిస్తే, 'విద్యాదృక్పథాలు, సైకాలజీ అనువర్తనాలు' సబ్జెక్ట్‌ల నుంచి ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంది. ఈ తరుణంలో వీటికి సంబంధించిన వివరాలు తెలుసుకుందాం!**

### విద్యా దృక్పథాలు - నూతన సిలబస్

- విద్య - అర్థం, రకాలు, వివిధ కాలాల్లో (పూర్వ వేదకాలం, ఉత్తర వేద కాలం, జైనులు, బౌద్ధ, మధ్య యుగం) విద్య.
- కమిటీలు - కమిషన్లు (స్వాతంత్ర్యానికి ముందు, తరవాత)
- ఉపాధ్యాయుని సాధికారత, లక్షణాలు, ప్రభావితం చేసే అంశాలు
- ఉపాధ్యాయుని ప్రవర్తన నియమావళి, ఉపాధ్యాయుని సాధికారతకు ఉద్దేశించిన సంస్థలు
- ప్రజాస్వామ్య విద్య, జనాభా విద్య, ఆర్థిక విద్య, సమ్మిళిత విద్య
- కౌమార విద్య, ఆరోగ్య విద్య, జీవన నైపుణ్యాలు, విలువల విద్య
- పట్టణీకరణ, ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ, ఆధునీకరణ
- విద్యకు సంబంధించి జాతీయ స్థాయి పథకాలు, ఆంధ్రప్రదేశ్ ప్రస్తుత విద్యా పథకాలు.
- చట్టాలు (RTE - 09, RTI - 05, NCF - 05, CCE)
- హక్కులు (బాలల హక్కులు, మానవ హక్కులు)

## అంశాలవారీగా విశ్లేషణ

### మొదటి సెక్షన్- విద్య, అర్థం, రకాలు, కమిటీలు

#### విద్య

- విద్య అనే పదానికి మూలం, వివిధ తత్వవేత్తలు ఇచ్చిన నిర్వచనాలు, సంబంధిత అంశాలు పరీక్ష దృష్ట్యా కీలకమైనవి. వీటి గురించి సమగ్రంగా తెలుసుకోవాలి.
- విద్యను మూడు రకాలుగా వర్గీకరించారు. అవి నియత విద్య, అనియత విద్య, యాధృచ్ఛిక విద్య. అలాగే విద్యను మూడు ధృవాలుగా కూడా విభజించారు. అవి ఏకధృవ, ద్విధృవ, త్రిధృవ ప్రక్రియలు. ఈ వర్గీకరణల ముఖ్య ఉద్దేశం, వాటి అర్థాలు, రూపొందించిన వ్యక్తులకు సంబంధించిన వివరాలను పూర్తిగా అవగాహన చేసుకోవాలి.

#### వివిధ కాలాల్లో విద్య

- ఈ అంశంలో ముఖ్యంగా పూర్వ, ఉత్తర వేద కాలాలతోపాటు జైనులు, బౌద్ధులు, బేద్దల కాలాలు,

#### మాదిరి ప్రశ్నలు

- **అయస్కాంతం లాగే విద్యకు కూడా రెండు ధృవాలు ఉంటాయిని పేర్కొన్న వ్యక్తి?**
  ఎ) జాన్ ఆడమ్స్ బి) జాన్ డ్యూయి
  సి) విలియం జేమ్స్ డి) రాస్
  **సమాధానం:** డి
- **ఏ విద్యను ఆకస్మిక విద్య, సంఘటనాత్మక విద్య అని పిలుస్తారు?**
  ఎ) నియత విద్య బి) నిరంతర విద్య
  సి) అనియత విద్య డి) యాధృచ్ఛిక విద్య
  **సమాధానం:** డి
- **ప్రతి మనిషిలో దైవత్వం ఉంటుంది. అతడు అహాన్ని వదిలిననాడు దైవత్వాన్ని వెలికి తీసి పరి పూర్ణుడవుతాడు. దానిని అందించేదే విద్య అని నిర్వచించింది ఎవరు?**
  ఎ) వివేకానందుడు బి) జిడ్డు కృష్ణమూర్తి
  సి) సర్వేపల్లి రాధాకృష్ణన్ డి) యాజ్ఞవల్క్యుడు
  **సమాధానం:** సి



ఇంకా మధ్య యుగంలోని విద్యా విధానాలు, విద్యాభ్యాస కాలం, బోధించేవారి వివరాలు, బోధనా ప్రాంతాలు, విద్యాభ్యాస ప్రారంభ సమయంలో చేసే ఉత్సవాలు తదితర అంశాలపై దృష్టి సారించాలి.

#### మాదిరి ప్రశ్నలు

- **పూర్వ వేదకాలంలో విద్యార్థి దశ ఏ ఉత్సవంతో ప్రారంభమవుతుంది?**
  ఎ) ఉప సంపద బి) పబ్బజ
  సి) ఉపనయనం డి) బిస్మిళ్ళా
  **సమాధానం:** సి
- **బౌద్ధుల కాలంలో ఉపయోగించిన 'పబ్బజ' పదానికి అర్థం?**
  ఎ) వేదాలకు తీసుకువెళ్లడం బి) వెనకకు తీసుకెళ్లడం
  సి) లౌకిక విద్య డి) ముందుకు వెళ్లడం
  **సమాధానం:** డి
- **ముస్లింల కాలంలో ప్రాథమిక పాఠశాలల్లో శిశువులను చేర్పించేటపుడు చేసే ఉత్సవం?**
  ఎ) మౌళ్వ బి) బిస్మిళ్ళా
  సి) మదర్సా డి) ఉపనయనం
  **సమాధానం:** బి

#### స్వాతంత్ర్యానికి పూర్వం, తరవాత ఉన్న కమిటీలు - కమిషన్లు

- ఈ అంశంలో భాగంగా సిలబస్‌లో 9 కమిటీలను చేర్చారు. ప్రతి కమిటీలో చేసిన సిఫారసులు, అమలైన సిఫారసులు, వాటిని ఏర్పరచినవారు, కమిటీ అధ్యక్షులు, కమిటీ నినాదాలు వంటి సమాచారాన్ని క్షుణ్నంగా చదువుకోవాలి.

### రెండో సెక్షన్ - ఉపాధ్యాయుని సాధికారత- నియమావళి - సంస్థలు - రిజిస్టర్‌లు

- సాధికారత పదానికి అర్థం, ఇది ఉపాధ్యాయునికి వర్తించే విధానం, నిర్వచనాలు, ప్రభావితం చేసే అంశాలు, ఉపాధ్యాయుని వృత్తి ప్రవర్తనా నియమావళి (చేయాల్సిన పనులు, చేయకూడని పనులు, వెంటనే చేయాల్సిన పనులు) చదువుకోవాలి. ఉపాధ్యాయ సంఘాలు, సమాజంలో ఉపాధ్యాయుడి పాత్ర అంశాలపై ఎక్కువ ప్రశ్నలు అడిగే అవకాశం ఉంది.

#### మాదిరి ప్రశ్నలు

- **ఉపాధ్యాయుడి సాధికారతకు అర్థం?**
  ఎ) తనలోని బోధనా సామర్థ్యాలను మెరుగు పరచుకోవడం
  బి) శక్తియుక్తులను బలోపేతం చేయడం
  సి) సమర్థులను తయారు చేయడం డి) పైవన్నీ
  **సమాధానం:** డి
- **కిందివాటిలో ఉపాధ్యాయుని సాధికారతను ప్రభావితం చేసే అంశం కానిది?**
  ఎ) రూపచిత్రం బి) రూపం
  సి) శిక్షణ డి) మూల్యాంకనం
  **సమాధానం:** బి
- **ప్రపంచంలో మొదటగా ఉపాధ్యాయ ప్రవర్తనా నియమావళిని రూపొందించిన సంస్థ?**
  ఎ) యునెస్కో బి) యూనిసెఫ్
  సి) యూజీసీ డి) యూఎన్ఓ
  **సమాధానం:** ఎ

#### సంస్థలు - రికార్డులు

- భారతదేశంలో ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్న సంస్థలు, ఉన్నత విద్యలో వస్తున్న మార్పులు, ఉన్నత విద్యను అందిస్తున్న సంస్థలు, విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించి ఉపకార వేతనాలు అందిస్తున్న సంస్థలు, అవి ఏర్పాటైన సంవత్సరాలు, వాటి ఉద్దేశాలు, సంస్థల అధిపతులు, వాటి వ్యవస్థాపకులు వంటి అంశాలపై ఎక్కువగా ప్రశ్నలు వస్తాయి.
- పాఠశాలలో ఉపాధ్యాయుడిగా ఉపయోగించే రికార్డులు - రిజిస్టర్లు అంశాన్ని కూడా సిలబస్‌లో చేర్చారు.

#### మాదిరి ప్రశ్నలు

- **సీబీఎస్ఈ సిలబస్ ప్రకారం 1 నుంచి 12వ తరగతి వరకు పాఠ్య పుస్తకాలను ఆంగ్ల, హిందీ మాధ్యమాల్లో ముద్రించే సంస్థ?**
  ఎ) ఎన్‌సీటీఈ బి) ఎన్‌సీఈఆర్‌టీ
  సి) యూజీసీ డి) ఎన్ఐఇపీఏ
  **సమాధానం:** బి
- **ఇటీవల ఎన్‌సీటీఈ ఏ ప్రాంత కార్యాలయాన్ని రద్దు చేసి ఢిల్లీలోని ప్రధాన కార్యాలయం నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తుంది?**
  ఎ) ఉత్తర ప్రాంతం - జైపూర్
  బి) దక్షిణ ప్రాంతం - బెంగళూరు
  సి) తూర్పు ప్రాంతం - భువనేశ్వర్
  డి) పడమటి ప్రాంతం - భూపాల్
  **సమాధానం:** బి
- **జాతీయ విద్యా ప్రణాళిక, నిర్వహణ సంస్థ?**
  ఎ) ఎన్‌సీటీఈ బి) ఎన్ఐఈపీఏ
  సి) ఎన్‌సీఈఆర్‌టీ డి) ఎన్‌సీఎఫ్
  **సమాధానం:** బి
- **ఇటీవల యూజీసి ఛైర్మన్‌గా ఎంపికైన వ్యక్తి?**
  ఎ) దీరేంద్రపాల్ సింగ్ బి) అనితా కర్వాల్
  సి) సురేష్ కుమార్ డి) శాంతా సిన్హా
  **సమాధానం:** ఎ
- **పాఠశాలలో స్టాఫ్ మీటింగ్‌లో తీసుకొన్న నిర్ణయాలను నమోదు చేసే పుస్తకం?**
  ఎ) మూమెంట్ రిజిస్టర్ బి) మినిట్స్ బుక్
  సి) విజిటర్స్ బుక్ డి) నగదు పుస్తకం
  **సమాధానం:** బి

### నాలుగో సెక్షన్ - విద్యా చట్టాలు, హక్కులు

- విద్యా చట్టాలకు సంబంధించిన నాలుగింటిని సిలబస్‌లో చేర్చారు. వందేళ్ల చరిత్ర ఉన్న విద్యా హక్కు చట్ట ప్రాముఖ్యం, ఇందులోని సెక్షన్లకు సంబంధించి ప్రశ్నలు అడుగుతారు.
- ప్రభుత్వ కార్యాలయాల్లోని సమాచారాన్ని తెలుసుకొనే వెసులుబాటు కల్పించే సమాచార చట్టం, ఇందులోని సభ్యులు, వారి ఎంపిక విధానం గురించి చదవాలి
- ఐక్యరాజ్య సమితి అందించిన బాలల హక్కులు, మానవ హక్కుల గురించి తెలుసుకోవాలి.

### అయిదో సెక్షన్ - విద్యలో సంస్కరణలు

- ఇందులో నిరంతర సమగ్ర మూల్యాంకనం కీలకమైన అంశం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలల్లో మూల్యాంకనం చేసే విధానాలను పూర్తిగా మార్చారు. కాబట్టి దీని గురించి తెలుసుకోవాలి.
- జాతీయ విద్యా ప్రణాళిక చట్టం 2005 లోని అంశాలతోపాటు ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నపుడు చేపట్టిన విద్యా పథకాల గురించి కూడా తెలుసుకోవాలి.

### మూడో సెక్షన్

- ఇందులో మొత్తం పది అంశాలను చేర్చారు. విద్యా దృక్పథాలు సిలబస్‌లో ఎక్కువ మార్కులు తెచ్చిపెట్టే అంశాలన్నీ ఈ సెక్షన్‌లోనే ఉన్నాయి.
- ప్రజాస్వామ్య విద్య అనే అంశం నుంచి వివిధ వర్గాలవారికి ఉద్దేశించిన రాజ్యాంగపరమైన ఆర్టికల్స్‌కు సంబంధించిన ప్రశ్నలను పరీక్షలో ఇస్తున్నారు.
- అలాగే ఆర్థిక విద్య అంశం నుంచి దీని అర్థం, ఆవశ్యకత, మానవ అభివృద్ధిలో ఆర్థిక విద్య ప్రాముఖ్యం సంబంధిత ప్రశ్నలు అడుగుతారు.
- జనాభా విద్య అంశం నుంచి భారతదేశంలో జనగణన తోపాటు నవ్యాంధ్రప్రదేశ్ జనగణనను కూడా సమగ్రంగా చదవాలి. అంతేకాకుండా స్వాతంత్ర్యం వచ్చిన తరవాత జనాభా విధానాలపై అభ్యర్థులు దృష్టి సారించాలి.
- ఆరోగ్య విద్యలో భాగంగా ఏర్పాటు చేసిన కమీషన్, విద్యార్థులకు అవసరమైన పోషక పదార్థాల గురించి తెలుసుకోవాలి.
- కౌమారులకు ఉద్దేశించిన కౌమార విద్యలో కౌమార దశ విద్యార్థుల లక్షణాలు, వారిలో జరిగే మార్పుల గురించి తెలుసుకోవాలి. దీనికోసం యునెస్కో అందించిన జీవన నైపుణ్యాలపై దృష్టి సారించాలి.
- ఆధునిక సమాజంలో విలువలు తగ్గిపోతున్న సందర్భంగా 'విలువలతో కూడిన విద్య' అంశం వెలుగులోకి వచ్చింది. ఈ అంశం నుంచి విలువల అర్థం, తత్త్వవేత్తలు ఇచ్చిన నిర్వచనాలు, విలువల వర్గీకరణ, విలువలను పెంపొందించేందుకు పాఠశాలలో ఉపయోగించే నాలుగు ఉప గమనాలపై అభ్యర్థులు దృష్టి సారించాలి.
- జాతీయ స్థాయిలో విద్యకు సంబంధించి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఏర్పాటైన విద్యా పథకాలు, వయోజన విద్యా పథకాలు, ప్రత్యేక పాఠశాలలు, నూతనంగా ఏర్పాటయ్యే పాఠశాలలు సంబంధిత అంశాలను చేర్చారు.
- నవ్యాంధ్రప్రదేశ్‌కు సంబంధించి ఏర్పాటైన పథకాల మీద ప్రత్యేకంగా అవగాహన పెంచుకోవాలి. ఉదా. బడికి వస్తా, బడి పిలుస్తోంది, విద్యాంజలి వంటి పథకాల గురించి సమగ్రంగా చదవాలి. ఈ పథకాలు ప్రారంభించిన సంవత్సరాలు, ఉద్దేశాలు, వాటికి కేటాయించిన నిధులు, విధి విధానాలు, వాటిలో వచ్చే మార్పులను గురించి క్షుణ్నంగా చదవాలి
- సమ్మిళిత విద్య అంశంలో భాగంగా ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల వర్గీకరణను పూర్తిగా చదువుతూనే దీనికి ఉద్దేశించిన ఆరు రకాలను గుర్తుంచుకోవాలి. ఈ విద్యార్థులకు ఉద్దేశించిన జాతీయ, రాష్ట్ర స్థాయి సంస్థల గురించి కూడా తెలుసుకోవాలి.

# విద్యా దృక్పథాలలో..

# స్కోరింగ్ ఇలా

**డియస్‌సి సిలబస్ విడుదలైన నేపథ్యంలో నోటిఫికేషన్ వచ్చేలోగా అందుబాటులో ఉన్న సమయాన్ని సమయస్ఫూర్తిగా సద్వినియోగం చేసుకుంటే ఉపాధ్యాయ కొలువును దక్కించుకోవచ్చు. యస్.జి.టి. స్కూల్ అసిస్టెంట్‌లో ఏ విభాగాన్ని తీసుకున్న కీలకమైన సబ్జెక్ట్ పర్‌స్పెక్టివ్స్ ఇన్ ఎడ్యుకేషన్ (విద్యాదృక్పథాలు), ప్రణాళికతో సిద్ధమైతే ఇందులో అధిక మార్కులు సాధించవచ్చు. అందుకు ఎలా ప్రిపేర్ కావాలో తెలుసుకుందాం!**

విద్య సామాజికాభివృద్ధిలో ముఖ్య పాత్ర పోషిస్తుంది. విద్య ద్వారా వ్యక్తిలో, సమాజంలో ఆశించిన ఫలితాలు రాబట్టడానికి ప్రభుత్వపరంగా సిలబస్‌లో మార్పులు ఎప్పటికప్పుడు జరుగుతూనే ఉన్నాయి. ఇదే క్రమంలో టీఆర్‌టీ-టెట్ (డీఎస్సీ)లో విద్యాదృక్పథాలను ప్రవేశ పెట్టారు.

### సిలబస్ ఇదే

- భారతీయ విద్యారంగ చరిత్ర
- ప్రాచీక కాలంలో విద్యా విధానం
- తొలి, మలి వేద కాలపు విద్యా విధానం
- స్వాతంత్ర్యానికి పూర్వపు, అనంతం విద్యా విధానం
- ఉడ్స్ డిస్పాచ్, హంటర్ కమిషన్, హర్టాగ్ కమిటీ, సార్జంట్ కమిషన్
- మొదలియార్ కమిషన్, కొఠారీ కమిషన్, ఈశ్వరీభాయ్ పటేల్ కమిటీ, జాతీయ విద్యా విధానం, పీఓఏ -1992
- ఉపాధ్యాయ సాధికారత
- జనాభా విద్య, ప్రపంచీకరణ, పట్టణీకరణ, జీవన నైపుణ్యాలు, ఆరోగ్య, వ్యాయామ విద్య
- సమ్మిళిత విద్య, విద్యా సంబంధ పథకాలు, చట్టాలు-హక్కులు, ఎన్‌సీఎఫ్-2005, విద్యాహక్కు చట్టం, సమాచార హక్కు చట్టం, బాలల హక్కులు, మానవ హక్కులు తదితరాలు.

## డీఎస్సీ ప్రత్యేకం

## విద్యా దృక్పథాలు

### ఇలా చదవాలి

ఇచ్చిన సిలబస్‌ను అధ్యయనం చేయాలి. పట్టున్న అంశాలను గుర్తించి తెలియని విషయాలకు అధిక సమయం కేటాయించాలి. ఇందులో విద్య స్వరూపం కాలాల వారీగా ఏవిధంగా మార్పు చెందింది, విద్యాభివృద్ధి వంటి అంశాల్లో అవగాహనను పరీక్షించే ప్రశ్నలు ఉంటాయి. సొంతంగా నోట్స్ రూపొందించుకోవాలి. గతంలో వచ్చిన ప్రశ్నలను అధ్యాయాల వారీగా వర్గీకరించుకుంటే ప్రశ్నల సరళి అవగాహన అవుతుంది. రోజూ పునశ్చరణ చేసుకోవాలి.





జంగా వంశీ కృష్ణ
సబ్జెక్టు నిపుణులు

## గతంలో వచ్చిన ప్రశ్నలు

1. విద్య అనేది
   1) అక్షరాస్యత 2) జ్ఞానం
   3) సిద్ధాంతీకరణ 4) జీవిత పర్యంత ప్రక్రియ
2. పాఠశాలల్లో పిల్లల హాజరు నమోదు, గ్రామీణ స్త్రీల సాధికారితకు దోహదపడిన పథకం
   1) మధ్యాహ్న భోజన పథకం 2) సాక్షర భారత్
   3) జననీ సురక్ష 4) ఉపాధి హామీ పథకం
3. పాఠ్యప్రణాళికలో ఎస్‌యూపీడబ్ల్యూను ప్రతిపాదించింది
   1) ఆదిశేషయ్య కమిషన్
   2) ఈశ్వరీ భాయ్ పటేల్ - 1977
   3) కొఠారీ కమిషన్
   4) సెకండరీ విద్యా కమిసన్ (1952 - 53)
4. ప్రాథమిక విద్యలో ప్రధాన అవరోధంగా హర్టాగ్ కమిటీ (1929) గుర్తించింది
   1) వ్యర్థత-నిలుపుదల
   2) తాగునీరు సౌకర్యం లేకపోవటం
   3) మరుగుదొడ్ల కొరత
   4) పాఠశాల భవనాల కొరత
5. నియమావళి ప్రకారం ఆటంకం లేని పరిసరాలను కల్పించడానికి ప్రతి పాఠశాలలో వీళ్ల కోసం రాంప్ ఉండాలి.
   1) గ్రామీణ విద్యార్థులు
   2) మొదటితరం అభ్యాసకులు 3) బలహీనవర్గం
   4) ప్రత్యేక అవసరాలు గల పిల్లలు
6. ఉపాధ్యాయ వృత్తి పరత్యం అంటే
   1) అప్పగించిన బాధ్యతలను పూర్తి చేయాలి
   2) వేతనాలు పొందడానికి బోధించడం
   3) నియమావళికి అనుగుణంగా నడుచుకోవడం
   4) అన్నీ
7. భారత్‌లో ప్రపంచీకరణ మొదలైన సంవత్సరం
   1) 1991 2) 1992 3) 1993 4) 1994
8. సాక్షర్ భారత్-2009 దేనికి ప్రాధాన్యత ఇస్తుంది
   1) స్త్రీ విద్య కోసం ప్రత్యేక శ్రద్ధతో కూడిన వయోజన అక్షరాస్యత 2) అందరికీ విద్య
   3) నిర్బంధ విద్య 4) ప్రత్యేక పిల్లలకు విద్య
9. విహారాలు అనేవి దేనికి చెందిన విద్యా సంస్థలు
   1) జైనమతం 2) వేద అభ్యసనం
   3) హిందూ మతం 4) బౌద్ధ అభ్యసనం
10. సంస్కృతికి సంబంధించి విద్య పాత్ర
    1) ఆధునీకీకరణ 2) వృద్ధి 3) పరీక్షించుట
    4) పరిరక్షించుట, వృద్ధి చేయడం
11. మధ్య యుగపు నాటి మక్తాబులు అనే విద్యా సంస్థలు దేనికి సంబంధించినవి
    1) ముస్లిం పిల్లలకు ఎలిమెంటరీ విద్య
    2) హిందూ పిల్లలకు చెందివని
    3) జైన మతానికి చెందినవి
    4) బౌద్ధ మతానికి చెందినవి
12. విద్య అనేది వర్తమానం కోసం, భవిష్యత్ కోసం చేసే పెట్టుబడి అని పేర్కొంది
    1) భారత రాజ్యాంగం
    2) జాతీయ విద్యా విధానం (1986)
    3) కొఠారీ కమిషన్
    4) ఎన్‌సీఎఫ్ - 2005
13. కింది ఏపీలో వృత్తిపూర్వ ఉపాధ్యాయ విద్యా సంస్థ కానిది
    1) ఎన్‌సీఈఆర్‌టీ 2) ఐఏఎస్‌ఈ
    3) సీటీఈ 4) డైట్
14. విద్య ప్రస్తుతం ఈ జాబితాలో ఉంది
    1) ఉమ్మడి 2) స్థానిక 3) రాష్ట్ర 4) కేంద్ర
15. విద్యా హక్కుచట్టం ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది
    1) 10 - 3 - 2009 2) 1 - 3 - 2009
    3) 1 - 5 - 2010 4) 1 - 4 - 2010
16. ప్లస్ కరిక్యులమ్ ఎవరికి ఉద్దేశించింది
    1) ప్రత్యేక అవసరాలు గల పిల్లలు
    2) +2 పిల్లలకు
    3) పని చేసే పిల్లలు 4) హైస్కూల్ పిల్లలు
17. సుస్థిరాభివృద్ధి లక్ష్యం
    1) వనరుల అభిలషణీయ వినియోగం
    2) వనరుల సమీకరణ 3) వనరుల పరిరక్షణ
    4) అన్నీ
18. డిస్ ఫేసియా దేనికి సంబంధించింది
    1) పఠన వైకల్యం 2) లేఖన వైకల్యం
    3) భాషణ వైకల్యం 4) అంకగణిత వైకల్యం
19. ఎన్‌సీఎఫ్ - 2005ను రూపొందించింది
    1) సీఏబీఈ 2) సీబీఎస్‌ఈ
    3) ఎన్‌సీఈఆర్‌టీ 4) ఎన్‌సీటీసీ
20. 3ఆర్‌లు సూచించేవి
    1) రీడింగ్, రైటింగ్, అర్థమెటిక్
    2) రీడింగ్, రిమంబరింగ్, రికగ్నైజింగ్
    3) రీడింగ్, రైటింగ్, రీసెర్చింగ్ 4) ఏదీకాదు
21. భారం లేని చదువు దేని శీర్షిక
    1) యశ్‌పాల్ నివేదిక 2) కొఠారీ నివేదిక
    3) రామ్మూర్తి కమిషన్
    4) ప్రపంచ అభ్యసన సదస్సు

### సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| | | 7. 1 | 12. 2 | 17. 1 |
| | | 8. 1 | 13. 1 | 18. 3 |
| 1. 4 | 4. 1 | 9. 4 | 14. 1 | 19. 3 |
| 2. 1 | 5. 4 | 10. 4 | 15. 4 | 20. 1 |
| 3. 2 | 6. 2 | 11. 1 | 16. 1 | 21. 1 |

# విద్యా దృక్పథాలు

# గత పరీక్షలో ప్రశ్నల సరళి...

విద్యా దృక్పథాలు.. టీచర్ రిక్రూట్‌మెంట్ టెస్ట్‌లో కీలకమైన విభాగం. దీనికి 10 మార్కులు కేటాయించారు. పక్కాగా చదివితే ఇందులో గరిష్ఠ మార్కులు సాధించవచ్చు. పర్‌స్పెక్టివ్స్ ఇన్ ఎడ్యుకేషన్‌లో ఉపాధ్యాయ విద్య, పాఠశాల విద్యా వ్యవస్థకు సంబంధించిన సంస్థలు, ఉపాధ్యాయ సాధికారత, ప్రస్తుత సమాజంలో విద్య, నూతన పోకడలు అంశాలు కీలకమైనవి. ఈ అంశాలకు ఏవిధంగా సన్నద్ధం కావాలో చూద్దాం..




## ఉపాధ్యాయ విద్య, పాఠశాల విద్యా వ్యవస్థకు సంబంధించిన సంస్థలు

స్వాతంత్ర్యం తరవాత ఏర్పాటైన పుస్తక తయారీ సంస్థలు ఎన్‌సిఇఆర్‌టి, ఎస్‌సిఇఆర్‌టి; ఉపాధ్యాయ శిక్షణ కోసం ఏర్పాటైన ఎన్‌సిటిఇ, ఐఎఎస్ఇ, డైట్, ఉపాధ్యాయ విద్య; పాఠశాలల విద్యార్థుల మెరుగుకు ఏర్పాటైన ఎన్ఐఇపిఎ, ఇంకా యుజిసి, ఇఫ్లూ, సిసిఆర్‌టి, ఎస్ఐఇఎంఎటి లపై అభ్యర్థి పరిజ్ఞానాన్ని పరీక్షిస్తున్నారు.

1. **ఎన్‌సిటిఇ సంస్థకు ఎప్పుడు స్వయం ప్రతిపత్తి వచ్చింది?** - 1995
2. **ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని (ప్రస్తుత తెలంగాణ) పాఠశాల ఉపాధ్యాయులకు వృత్త్యంతర శిక్షణను అందించే ప్రధాన సంస్థ?**
   - రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ
3. **చట్టపరమైన భారత పునరావాస మండలిని ఎవరి అధీనంలో స్థాపించాలి?**
   - సామాజిక న్యాయం - సాధికారత మంత్రిత్వ శాఖ

## ఉపాధ్యాయుని సాధికారత

ఉపాధ్యాయుడు 'సాధికారత'ను ఎలా సాధించాలి, సాధికారత అర్థం, ఉపాధ్యాయుడికి నిర్దేశించిన ప్రవర్తనా నియమావళి, పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఉపయోగించే రికార్డులు వంటి అంశాలపై గతంలో ప్రశ్నలు వచ్చాయి.

1. **'ఉపాధ్యాయ విద్య అనేది ఒక నిరంతర ప్రక్రియ. అందులోని వృత్తి పూర్వ, వృత్త్యంతరాలు విడదీయలేనివి' అని సూచించింది?**
   - జాతీయ విద్యా విధానం 1986
2. **ఏయే అంశాలను నమోదు చేయడానికి పాఠశాల లాగ్‌బుక్‌ను నిర్వహించాలి?**
   - తనిఖీ, పర్యవేక్షణ నివేదికలు
3. **ఉపాధ్యాయుని వృత్తిపరమైన నైతిక ప్రవర్తనా నియమావళికి సంబంధించని అంశం?**
   - తోటి ఉపాధ్యాయుల తల్లిదండ్రులతో సత్సంబంధాలు

## ఆధునిక సమాజంలో విద్యకు అనుబంధంగా తెలుసుకోవాల్సిన అంశాలు

ఇందులో భాగంగా పర్యావరణ విద్య, పర్యావరణంపై ఏర్పాటైన కమిటీలు, సదస్సులపై గతంలో ప్రశ్నలు అడిగారు. అంతేకాక యునెస్కో, యునిసెఫ్, డబ్ల్యుహెచ్ఒ తయారు చేసిన పది జీవన నైపుణ్యాలు, సమ్మిళిత విద్య, కౌమార విద్యపై ప్రశ్నలు ఎక్కువగా వచ్చాయి.

1. **కిశోరి శక్తి యోజన అనే పథకం ఎవరికి ఉద్దేశించింది?**
   - కౌమార దశలోని బాలికల సాధికారతకు
2. **ఆండ్రోగాజి అనే అభ్యసన విధానం ఏ దశ వారికి ఉద్దేశించింది?** - వయోజనులు
3. **హెచ్ఐవి / ఎయిడ్స్‌ను నివారించడంలో భారతదేశంతో కలసి పనిచేస్తున్న సంస్థ?**
   - యుఎన్ఎఫ్‌పిఏ
4. **కేంద్ర సహకారంతో అమలయ్యే 'పాఠశాల విద్యకు పర్యావరణ సానుకూలత పథకం' ఎప్పుడు ప్రారంభమైంది?** - 1993 - 94
5. **'కుర్జ్‌వీల్ రీడింగ్ మిషన్' విధి?**
   - ముద్రిత సమాచారాన్ని వాగ్రూపంలోకి, వాగ్రూపాన్ని ముద్రిత రూపంలోకి మార్చడం
6. **పిడబ్ల్యుడి 1995 అంటే?**
   - పర్సన్ విత్ డిజబిలిటీస్

## విద్య విషయంలో ప్రాచుర్యంలో ఉన్న చట్టాలు

ఆర్‌టిఇ - 2009 (విద్యా హక్కు చట్టం), ఎన్‌సిఎఫ్ - 2005 (జాతీయ విద్యా ప్రణాళిక చట్టం), సిసిఇ (నిరంతర సమగ్ర మూల్యాంకనం)

1. **ఆర్‌టిఇ 09 ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విధి కానిది?**
   - సముచిత ఉపాధ్యాయ విద్యా సదుపాయాల అంచనా
2. **జాతీయ పాఠ్య ప్రణాళిక చట్టం 2005లో తెలిపిన బోధన అభ్యసన విధానానికి ఆధారం?**
   - నిర్మాణాత్మక అభ్యసన నియమాలు
3. **ఆర్‌టిఇ 09 ప్రకారం ఉపాధ్యాయుడు వారానికి పనిచేయాల్సిన గంటలు?**
   - సంసిద్ధతా సమయాన్ని మినహాయించి 45 గంటలు
4. **ఆర్‌టిఇ 09 ప్రకారం 1 నుంచి 5 తరగతుల్లో పిల్లల నమోదు 132 అయితే**
   - అయిదుగురు ఉపాధ్యాయులు ఉండాలి

## హక్కులపై ప్రశ్నలు అడిగిన తీరు...

గత డిఎస్సీలో బాలల హక్కులు, సమాచార హక్కు చట్టం 2005, మానవ హక్కులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బాలల హక్కులు 2010 అంశాల నుంచి ప్రశ్నలు వచ్చాయి. బాలల హక్కులు, వారికి సంబంధించిన ఆర్టికల్స్‌పై ప్రశ్నలు అడిగారు.

1. **రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ ప్రకారం అల్ప సంఖ్యాకులు విద్యా సంస్థల్ని స్థాపించుకోవచ్చు?**
   ఎ) 29వ అధికరణం  బి) 28వ అధికరణం
   సి) 45వ అధికరణం  డి) 30వ అధికరణం
   సమాధానం: డి
2. **ఏ ఆర్టికల్ ప్రకారం మైనారిటీలు మాతృభాషలో విద్యను అభ్యసించవచ్చు?**
   ఎ) 320  బి) 360  సి) 350  డి) 353
   సమాధానం: సి

**ఇవేకాకుండా అభ్యర్థుల సాధారణ పరిజ్ఞానంపై చాలా ప్రశ్నలు వచ్చాయి. ఉదాహరణకు..**

- భిన్నమైన సామర్థ్యాలు గల విద్యార్థులకు సంబంధించిన విద్య - ప్రత్యేక విద్య
- గ్రీన్ హౌస్ ప్రభావం దేనికి సంబంధించింది?
  - రసాయన రేడియేషన్
- జీవన నైపుణ్యాలు ఎవరికి ఉద్దేశించినవి?
  - కౌమారులకు
- నవోదయ పాఠశాలల్లో ప్రవేశ తరగతి
  - ఆరో తరగతి
- ఒత్తిడితో కూడిన అభ్యసనం దేనికి దారి తీస్తుంది?
  - అభ్యసనాన్ని ఆటంకపరుస్తుంది

### ముఖ్య సూచనలు

- టీఆర్‌టీలో అభ్యర్థుల ఉద్యోగ సామర్థ్యాన్ని నిర్ణయించే ముఖ్య సబ్జెక్టు విద్యా దృక్పథాలు. ఎందుకంటే మిగతా సబ్జెక్టులు దాదాపు అందరూ గతంలో చదివి ఉంటారు.
- సిలబస్‌ను నిశితంగా పరిశీలించి ఇటీవలే మారిన డిఇడి, బిఇడి తెలుగు అకాడమి పుస్తకాలు చదవాలి.
- నిర్వచనాలు, వివిధ కమిటీలు - సిఫారసులు, సంస్థలు, వాటి అధిపతులు, పథకాల్లో వస్తున్న మార్పులు, జనాభా విద్యలో... జనగణన, అందులో తెలంగాణ జనగణన గురించి తెలుసుకోవాలి.
- ఎన్‌సిఎఫ్, ఆర్‌టిఇ, సిసిఇ విధానాలు కీలకం
- ఇటీవల విద్యపై జరిగిన సదస్సులు, జీవన నైపుణ్యాలను పాఠ్య పుస్తకాల ద్వారా ఎలా బోధిస్తున్నారు, కేటాయించిన మార్కుల గురించి తెలుసుకోవాలి.


జె. విశ్వనాథ్
అసిస్టెంట్ ప్రొఫెసర్




# స్వాతంత్ర్యానంతరం విద్యా కమిషన్లు

## ఈశ్వర్‌భాయి పటేల్ కమిటీ

1977లో జనతా ప్రభుత్వం గుజరాత్ విశ్వవిద్యాలయ వైస్ చాన్స్‌లర్ అయిన ఈశ్వర్‌భాయ్ పటేల్ కమిటీని నియమించింది. ఈ కమిటీ అధ్యక్షతన సెకండరీ స్థాయి విద్యాకోర్సులు, సిలబస్, పాఠ్యపుస్తకాలు సమీక్షించారు.

**కమిటీ ముఖ్య సిఫారసులు**

- విద్యను నియత, అనియత విధానాల ద్వారా అందించాలి
- విద్యార్థుల వ్యక్తిగత అవసరాలు తీరే విధంగా పాఠ్యప్రణాళికను రూపొందించాలి.
- పాఠ్యప్రణాళిక స్థానిక పరిస్థితుల ప్రకారం తయారు చేయాలి
- మౌళిక పాఠ్యప్రణాళిక కనిష్ఠంగా ఉండాలి
- పని విద్యకు ముఖ్యస్థానం ఉండేలా కొఠారి కమిషన్ సహితం ఆమోదించిన గాంధీజీ రూపొందించిన విద్యా సూత్రాలకు విద్యా విధానంలో ముఖ్య స్థానం కల్పించాలి.
- పిల్లలకు తరగతి గది ఒక్కటే అభ్యసనాధారం కాకూడదు. విద్యా కార్యక్రమాలను పిల్లలు అనేక మార్గాల ద్వారా విషయాలను నేర్చుకునేలా రూపొందించాలి
- సమాజోపయోగ ఉత్పాదక కార్యక్రమాన్ని అమలు చేయాలి
- మాధ్యమిక దశలో SUPW కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయడానికి ఎన్‌సిఇఆర్‌టి ఫ్రేమ్ వర్క్ సిఫారసు చేసినట్లు వారానికి 3 గంటలు కాకుండా 6 గంటలు కేటాయించాలి.
- విద్యా స్వరూపం ఇలా ఉండాలి
  1) ప్రాథమిక తరగతులు 1 నుంచి 4/5 వరకు
  2) ప్రాథమికోన్నత తరగతులు 4/5 నుంచి 7/8 వరకు
  3) మాధ్యమిక తరగతులు 8/9 నుంచి 10 వరకు
- 1 నుంచి 4/5 తరగతి వరకు టైంటేబుల్ ధృడంగా ఉండనక్కరలేదు
- ఉపాధ్యాయులకు మార్గదర్శక పుస్తకాలను, బోధనోపకరణాలను ఇవ్వాలి
- 1 నుంచి 4/5 తరగతి వరకు హోం వర్క్‌ను నిషేధించాలి.
- విద్యార్థుల్లో స్వీయ అధ్యయన అలవాటును అభివృద్ధి చేయాలి
- స్థానిక అవసరాలకనుగుణంగా పాఠశాల సమయాలను నిర్ణయించాలి
- ఉపాధ్యాయుల లభ్యత, పిల్లల అవసరాలను, ప్రయోగశాల సౌకర్యాలు, ఇతర పరికరాల లభ్యతను బట్టి లెక్కలు, సైన్స్ కోర్సులను రూపొందించాలి
- అలా కానప్పుడు ఈ సబ్జెక్టులకు ప్రత్యామ్నాయ కోర్సులను రూపొందించాలి.
- అనేక సబ్జెక్టులు కలిసి ఉండటం వల్ల 'సోషల్ స్టడీస్' అధ్యయనం భారంగా తయారైంది. అందుకని దీన్ని చరిత్ర, పౌర శాస్త్రం, భౌగోళిక శాస్త్రం, సబ్జెక్టు అంశాలతోనే తయారు చేయాలి. వాణిజ్యశాస్త్రం మనోవిజ్ఞాన శాస్త్రం సబ్జెక్టు అంశాలను ఇందులో చేర్చకూడదు.
- బోధన పరికరాలను తయారు చేయడంపై ఎన్‌సిఇఆర్‌టి దృష్టి సారించాలి. రాష్ట్ర ప్రభుత్వాలకు పరీక్ష బోర్డులకు, పాఠశాలలకు, ఇతర విద్యాసంస్థలకు ఈ పరికరాలను స్వీకరించి వాటిని తమ అవసరాలకు అనుగుణంగా మార్పు చేసుకునే స్వేచ్ఛను ఇవ్వాలి.
- బడిమానివేసిన పిల్లలు మళ్లీ బడిలో చేరేందుకు ఉపయోగపడే బహుళ ప్రవేశ విధానాన్ని అమలు చేయాలి.
- ప్రాంతాల వారీ అవసరాలు గుర్తించి అదనంగా ఉపాధ్యాయులను నియమించాలి.

## మాల్కం ఆదిశేషయ్య కమిటీ

ఈ కమిటీని 1977లో నియమించారు. అధ్యక్షుడిగా మాల్కం ఆదిశేషయ్య వ్యవహరించారు. 1978లో నివేదికను సమర్పించారు. దాని పేరు లెర్నింగ్-టు-డు.

**కమిటీ ముఖ్య సిఫారసులు**

ఉన్నత మాధ్యమిక విద్యా స్థాయి(+2స్టేజి)లో రెండు విధాల విద్యా ప్రణాళికలుండాలి. అవి..

1. సాధారణ విద్యా ప్రణాళిక(General education spetrum)
2. ఔద్యోగిక విద్యా ప్రణాళిక(Vocationalised spetrum)

సాధారణ విద్యా ప్రణాళికలో 15 శాతం సమయాన్ని ఒక భాషాధ్యయనానికి, 15 శాతం సమయాన్ని ప్రతి ఒక్కరు తప్పని సరిగా పాల్గొనే SUPW(Socially Useful Productive Work) ప్రణాళికలో కార్యక్రమానికి కేటాయించాలి.

**డిఎస్సీ ప్రత్యేకం**
**పర్స్‌పెక్టివ్స్ ఇన్ ఎడ్యుకేషన్**

- 70 శాతం సమయాన్ని సాధారణ విద్యా ప్రణాళికలో ఎలక్టివ్స్‌కు కేటాయించాలి. మొత్తం 16 ఎలక్టివ్స్ ఉంటాయి.
- ఔద్యోగిక లేదా వృత్తి విద్యా ప్రణాళికలో కోర్సు నిర్వహణ ఈ కింది విధంగా ఉంటుంది.

1. ఒక భాషను/అధ్యయనం చేసేలా 15 శాతం సమయాన్ని భాషాధ్యాయనానికి కేటాయించాలి.
2. 15 శాతం సమయాన్ని ప్రతి విద్యార్థి జనరల్ ఫౌండేషన్ కోర్సుకు వెచ్చించాలి
3. 70 శాతం సమయాన్ని వొకేషనల్ ఎలక్టివ్స్‌కు కేటాయించాలి. వొకేషనల్ ఎలక్టివ్స్‌లో రెండు రకాల కోర్సులుంటాయి. అవి
   1) వ్యవసాయ సంబంధిత వొకేషనల్ ఎలక్టివ్స్
   2) వ్యవసాయేతర సంబంధిత వొకేషనల్ ఎలక్టివ్స్

- ఉన్నత మాధ్యమిక పాఠశాల అధికారులు అప్పుడప్పుడు ఈ కార్యక్రమాలను సమీక్షిస్తుండాలి.
- ఈ దశలో విద్యానిర్వహణను సాధారణ విద్యా ప్రణాళికగా, ఔద్యోగిక విద్యా ప్రణాళికగా విభజించడం అనేది ధృడంగా ఉండకూడదు.
- ఎలక్టివ్స్‌ను అందించే స్కూళ్లు మూడు రకాలు...

1. సాధారణ విద్యా ప్రణాళికను అమలు చేసే స్కూళ్లు
2. ఔద్యోగిక విద్యా ప్రణాళికను అమలు చేసే స్కూళ్లు
3. రెండు ప్రణాళికలను అమలు చేసే స్కూళ్లు

- వృత్తి విద్యా కోర్సులను నిర్ణయించి వాటిని నిర్వహించే పాఠశాలలను గుర్తించడానికి వొకేషన్ సర్వేలను చేపట్టాలి.
- మంచి సౌకర్యాలు ఉన్న ప్రస్తుత వృత్తి/సాంకేతిక పాఠశాలలో డబుల్ షిఫ్టులను నిర్వహించడం ద్వారా, డిమాండ్‌ను బట్టి ఐటిఐ, పాలిటెక్నిక్‌లలో అదనపు కోర్సులను నిర్వహించడం ద్వారా ఉన్న సౌకర్యాలనే ఉపయోగించి వృత్తి విద్యను అమలు చేయవచ్చు.
- గ్రామీణ ప్రాంతాల్లో వృత్తి విద్యావకాశాలు దాదాపు లేకపోవడం వల్ల కొత్త స్కూళ్లను నిర్మించి అవసరమైన సౌకర్యాలను కల్పించాలి.
- 3,4 స్కూళ్లకు కలిపి ఒక కౌన్సెలింగ్, ప్లేస్‌మెంట్ అధికారిని నియమించాలి
- +2 స్థాయిలో వృత్తివిద్య అమలుకు విశ్వవిద్యాలయాలు వృత్తి పూర్వక, వృత్యంతర ఉపాధ్యాయ విద్యా కార్యక్రమాన్ని నిర్వహించాలి.
- పాఠ్య ప్రణాళికను, పాఠ్యపుస్తకాలను నిపుణులైన విద్యావంతులు రూపొందించాలి
- ఔద్యోగిక ఉన్నత మాధ్యమిక విద్యాస్థాయిని పూర్తిచేసిన వారికి అప్రెంటిస్‌షిప్ కార్యక్రమాన్ని నిర్వహించాలి. ప్రభుత్వం ఉద్యోగవకాశాల్లో వీరికి ప్రాధాన్యం ఇవ్వాలి.
- ఈ స్థాయిలో వృత్తి విద్యా కార్యక్రమాల సమన్వయానికి, సహకారానికి, మూల్యాంకనానికి జాతీయ స్థాయిలో జాతీయవృత్తి విద్యా కౌన్సెల్‌ను, రాష్ట్ర స్థాయిలో వృత్తి విద్యా కౌన్సెల్‌ను ఏర్పాటు చేయాలి.




తీగల జాన్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ


# మాధ్యమిక విద్యా కమిషన్‌ను ఎప్పుడు నియమించారు?

## స్వాతంత్ర్య అనంతరం విద్యా కమిషన్లు

1. **విశ్వవిద్యాలయ విద్య కోసం 1948లో నియమించిన విద్యా కమిషన్ అధ్యక్షుడు ఎవరు?**
   1) శాడ్లర్ 2) రాధాకృష్ణన్
   3) లక్ష్మణస్వామి 4) సార్జంట్
2. **విశ్వవిద్యాలయాల్లో ఎన్ని రకాల ఉపాధ్యాయులు ఉండాలని రాధాకృష్ణన్ కమిషన్ పేర్కొంది?**
   1) 1 2) 2 3) 3 4) 4
3. **విశ్వవిద్యాలయ కమిషన్ ప్రకారం కింది వాటిలో సరికానిది?**
   1) ప్రొఫెసర్ 2) అసిస్టెంట్ ప్రొఫెసర్
   3) రీడర్ 4) లెక్చరర్
4. **విశ్వవిద్యాలయ స్థాయిలో విద్యా ప్రమాణాలు కాపాడటానికి మాధ్యమిక విద్యను సంస్కరించాలని పేర్కొన్న విద్యా కమిషన్?**
   1) రాధాకృష్ణన్ 2) కొఠారి
   3) సెకండరీ 4) శాడ్లర్
5. **కింది వాటిలో విశ్వవిద్యాలయ కమిషన్ సూచించనిది?**
   1) ఎమ్మే, ఎమ్మెస్సీ కోర్సులు జాతీయ స్థాయిలో ఉండాలి
   2) అన్ని మతాల నైతికతను బోధించాలి
   3) ప్రాంతీయ భాషల్లో బోధించరాదు
   4) గ్రామీణ విశ్వవిద్యాలయాలను స్థాపించాలి
6. **విశ్వవిద్యాలయ విద్యను ఉమ్మడి జాబితాలో పొందుపరచాలని పేర్కొనది?**
   1) కొఠారి కమిషన్ 2) 1986 జాతీయ విద్యావిధానం
   3) రాధాకృష్ణన్ కమిషన్ 4) సెకండరీ కమిషన్
7. **స్త్రీ విద్యను అభివృద్ధి పరచడానికి మహిళా కళాశాలలను ఏర్పాటు చేయాలని పేర్కొంది?**
   1) రాధాకృష్ణన్ 2) కొఠారి
   3) ఎన్‌పిఇ-96 4) ఎన్‌పిఇ-68
8. **యుజిసిని ఏర్పాటు చేయాలని సిఫారసు చేసిన కమిషన్?**
   1) శాడ్లర్ 2) హార్టాంగ్
   3) రాధాకృష్ణన్ 4) కొఠారి
9. **యుజిసిని ఎప్పుడు ఏర్పాటు చేశారు?**
   1) 1949 2) 1953 3) 1956 4) 1960

**డిఎస్సీ ప్రత్యేకం**
**పర్స్‌పెక్టివ్స్ ఇన్ ఎడ్యుకేషన్**

10. **యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్‌కు ఎప్పుడు చట్టభద్రత కల్పించారు?**
    1) 1953 2) 1956 3) 1960 4) 1961
11. **స్వాతంత్ర్య అనంతరం మాధ్యమిక విద్యను సంస్కరించడానికి నియమించిన విద్యా కమిషన్?**
    1) రాధాకృష్ణన్ 2) మొదలియార్
    3) కొఠారి 4) పైవన్నీ
12. **మాధ్యమిక విద్యా కమిషన్‌ను ఎప్పుడు నియమించారు?**
    1) 1950 2) 1951 3) 1953 4) 1956
13. **మాధ్యమిక విద్యా కమిషన్ అధ్యక్షుడు ఎవరు?**
    1) కొఠారి 2) మొదలియార్
    3) సింగ్ 4) ఎవరూ కాదు
14. **1953లో నియమించిన మాధ్యమిక విద్యా కమిషన్ అనుసరించి విద్యా లక్ష్యాలు?**
    1) కేంద్ర ప్రభుత్వం 2) రాష్ట్ర ప్రభుత్వం
    3) ఎన్‌సిఇఆర్‌టి 4) సిఎబిఇ
15. **కింది వాటిలో మాధ్యమిక విద్యా కమిషన్ అనుసరించి విద్యా లక్ష్యాలు?**
    1) పౌరసత్వ శిక్షణ 2) మూర్తిమత్వాభివృద్ధి
    3) సామర్థ్యాలను పెంచడం 4) పైవన్నీ
16. **భారతీయ విద్యా లక్ష్యం భావి భారత పౌరులను తయారు చేయడం అని ఎవరు పేర్కొన్నారు?**
    1) సెకండరీ కమిషన్ 2) కొఠారి కమిషన్
    3) సిఎబిఇ 4) రాధాకృష్ణన్
17. **భారతదేశం ప్రజాస్వామ్య దేశం కనుక విద్యార్థులకు నాయకత్వ లక్షణాలను పెంపొందించే విధంగా మత విద్యావిధానం ఉండాలి అని పేర్కొన్నది?**
    1) కొఠారి 2) ఎన్‌పిఇ-86
    3) మాధ్యమిక కమిషన్ 4) ఎన్‌పిఇ-68
18. **విద్యా లక్ష్యం సంపూర్ణ మూర్తిమత్వ అభివృద్ధి జరిగే విధంగా ఉండాలని పేర్కొన్న విద్యా కమిషన్?**
    1) రాధాకృష్ణన్ 2) కొఠారి
    3) సెకండరీ 4) ఎన్‌పిఇ-86
19. **మాధ్యమిక కమిషన్ మాధ్యమిక విద్యను ఎన్ని సంవత్సరాలుగా పేర్కొంది?**
    1) ఆరు సంవత్సరాలు
    2) ఏడు సంవత్సరాలు
    3) ఎనిమిది సంవత్సరాలు 4) పది సంవత్సరాలు
20. **మాధ్యమిక విద్యను ఎన్ని స్థాయులుగా మాధ్యమిక కమిషన్ సూచించింది?**
    1) 1 2) 2 3) 3 4) 4
21. **మాధ్యమిక కమిషన్ అనుసరించి మాధ్యమిక అంటే?**
    1) 6 - 10 తరగతులు
    2) 8 - 12 తరగతులు
    3) 6 - 12 తరగతులు
    4) 8 - 10 తరగతులు
22. **మాధ్యమిక కమిషన్ సూచించిన విద్యా స్వరూపం?**
    1) 10+2+3 2) 5+3+4+3
    3) 5+2+3+2+3 4) 4+4+4+3
23. **మాధ్యమిక విద్యా కమిషన్ సూచించిన విద్యా స్వరూపం 5+3+4+3లో 3 అంటే?**
    1) 8-10 తరగతులు 2) 6-8 తరగతులు
    3) 7-10 తరగతులు 4) పైవేవీకావు
24. **ఇంటర్ విద్యను రద్దుచేసి ఉన్నత పాఠశాలలో విలీనం చేయాలని సూచించిన విద్యా కమిషన్?**
    1) రాధాకృష్ణన్ 2) కొఠారి 3) మాధ్యమిక 4) పటేల్




తీగల జాన్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ


**సమాధానాలు**

| | | | | | |
|---|---|---|---|---|---|
| | | 7) 1 | 12) 3 | 17) 3 | 22) 2 |
| 1) 2 | 4) 1 | 8) 3 | 13) 2 | 18) 3 | 23) 2 |
| 2) 3 | 5) 3 | 9) 2 | 14) 3 | 19) 2 | 24) 3 |
| 3) 2 | 6) 3 | 10) 2 | 15) 4 | 20) 2 | |
| | | 11) 2 | 16) 1 | 21) 3 | |

# 1977లో వృత్తి విద్యపై నియమించిన విద్యా కమిషన్?




తీగల జాన్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ


## స్వాతంత్ర్య అనంతరం విద్యా కమిషన్లు

1. బడి మానేసిన పిల్లలను బడిలో చేర్చేందుకు బహుళ ప్రవేశ విధానాన్ని అమలు చేయాలనిపేర్కొంది?
   1) ఎన్‌పిఇ - 1986 2) రాంమూర్తి
   3) కొఠారి 4) పటేల్
2. 1977లో వృత్తి విద్యపై నియమించిన విద్యా కమిషన్?
   1) పటేల్ 2) మాల్కం ఆదిశేషయ్య
   3) సింగ్ 4) ఏదీకాదు
3. 1986 జాతీయ విద్యా విధానాన్ని రూపొందించిన ప్రధానమంత్రి?
   1) ఇందిరాగాంధీ 2) రాజీవ్‌గాంధీ
   3) పి.వి.నరసింహారావు 4) వి.పి.సింగ్
4. 1986 జాతీయ విద్యా విధానాన్ని ఏ పేరుతో పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు?
   1) జాతీయ విద్యాభివృద్ధి
   2) జాతీయ విద్యా సమస్యలు
   3) విద్యారంగంలో సవాళ్లు - భవిష్యత్తు
   4) విద్యలో వికాసం
5. 1986 జాతీయ విద్యా విధానాన్ని రూపొందించినప్పుడు నాటి కేంద్ర విద్యాశాఖ మంత్రి?
   1) పి.వి.నరసింహారావు 2) ఎం.సి.చావ్లా
   3) రాజీవ్‌గాంధీ 4) అర్జున్‌సింగ్
6. 1986 జాతీయ విద్యావిధానం ముసాయిదాను పి.వి.నరసింహారావు పార్లమెంట్‌లో ఎప్పుడు ప్రవేశపెట్టారు?
   1) 1986 ఏప్రిల్ 20 2) 1986 ఏప్రిల్ 21
   3) 1986 ఏప్రిల్ 22 4) 1986 ఏప్రిల్ 23
7. ప్రస్తుతం, భవిష్యత్తులో విద్యను ఒక పెట్టుబడిగా పరిగణించాలని పేర్కొంది?
   1) కొఠారి 2) జాతీయ విద్యావిధానం 1968
   3) పటేల్ 4) జాతీయ విద్యావిధానం 1986
8. ప్రస్తుతం దేశంలో అమల్లో ఉన్న 10+2+3 విద్యా విధానానికి మూలం?
   1) జాతీయ విద్యా విధానం 1986 2) పటేల్
   3) కొఠారి 4) జాతీయ విద్యా విధానం 1968
9. జాతీయ పాఠ్య ప్రణాళిక చట్టం ఆధారంగా దేశవ్యాప్తంగా కామన్ సిలబస్ రూపొందుతుందని పేర్కొంది?
   1) ఎన్‌సిఎఫ్ - 2005 2) ఎన్‌పిఇ - 1968
   3) ఎన్‌పిఇ - 1986 4) పిఒఎ - 1992
10. అన్ని దశల్లో విద్యార్థులు నేర్చుకోవాల్సిన కనీస అభ్యసన స్థాయిలను రూపొందించాలని దేనిలో పొందుపరిచారు?
    1) ఎన్‌పిఇ - 1968 2) పిఒఎ - 1992
    3) ఎన్‌సిఎఫ్ - 2005 4) ఎన్‌పిఇ - 1986
11. ఒక భాష నుంచి మరో భాషలోకి పుస్తకాలను తర్జుమా చేయాలని సూచించింది?
    1) పిఒఎ - 1992 2) ఎన్‌సిఎఫ్ - 2005
    3) ఎన్‌పిఇ - 1986 4) ఎన్‌పిఇ - 1968
12. వికలాంగులకు సాధారణ పాఠశాలలోని సమ్మిళిత విద్య ద్వారా మెరుగైన విద్యా సౌకర్యాలు కల్పించాలని పేర్కొంది?
    1) కొఠారి 2) పిఒఎ - 1992
    3) ఎన్‌పిఇ - 1968 4) ఎన్‌పిఇ - 1986
13. 15-30 సంవత్సరాల్లోపు ఉన్న నిరక్షరాస్యులకు వయోజన విద్య కార్యక్రమాలు కల్పించాలని పేర్కొంది?
    1) ఎన్‌పిఇ - 1968 2) కొఠారి
    3) ఎన్‌పిఇ - 1986 4) పిఒఎ - 1992
14. 14 సంవత్సరాల్లోపు పిల్లలందరిని బడిలో చేర్పించి వారికి మెరుగైన గుణాత్మక విద్య అందిస్తామని దేనిలో పొందుపరిచారు?
    1) ఎన్‌సిఎఫ్ - 2005 2) ఎన్‌పిఇ - 1968
    3) పిఒఎ - 1992 4) ఎన్‌పిఇ- 1986
15. ప్రాథమిక పాఠశాలలో కనీస సౌకర్యాలు కల్పించడానికి నల్లబల్ల పథకాన్ని అమలు చేస్తున్నట్లు ఎందులో పేర్కొన్నారు?
    1) ఎన్‌పిఇ - 1968 2) పిఒఎ - 1992
    3) ఎన్‌సిఎఫ్ - 2005 4) ఎన్‌పిఇ - 1986
16. 1990 నాటికి అయిదు సంవత్సరాల విద్యను, 1995 నాటికి 8 సంవత్సరాల విద్యను పూర్తి చేయబోతున్నామని పేర్కొంది?
    1) పిఒఎ - 1992 2) ఎన్‌సిఎఫ్ - 2005
    3) ఎన్‌పిఇ - 1986 4) ఎన్‌పిఇ - 1968
17. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన విద్యార్థుల కోసం నవోదయ పాఠశాలలు ఏర్పాటు చేస్తున్నామని దేనిలో పొందుపరిచారు?
    1) ఎన్‌పిఇ - 1986 2) పిఒఎ - 1992
    3) ఎన్‌పిఇ - 1968 4) ఎన్‌సిఎఫ్ - 2005
18. నవోదయ పాఠశాలలు ఏ తరగతి విద్యార్థులకు విద్యను అందిస్తాయి.
    1) 1-10 తరగతులు 2) 6-10 తరగతులు
    3) 6-12 తరగతులు 4) 8-12 తరగతులు
19. 1990 నాటికి 10% మందిని, 1995 నాటికి 25% మందిని వృత్తి విద్య వైపు మళ్లిస్తున్నామని దేనిలో పొందుపరిచారు.
    1) పిఒఎ - 1992 2) ఎన్‌పిఇ - 1968
    3) ఎన్‌పిఇ - 1986
    4) సవరించిన విద్యావిధానం - 1992
20. విద్యార్థుల్లో విలువలు పెంపొందించడానికి పాఠ్య ప్రణాళికలు, విలువల విద్యను ప్రవేశపెట్టాలని దేనిలో పొందుపరిచారు?
    1) ఎన్‌పిఇ - 1968 2) ఎన్‌పిఇ - 1986
    3) పిఒఎ - 1992
    4) సవరించిన విద్యావిధానం - 1992
21. పరీక్ష పద్ధతి నమ్మకమైనదిగా, మూల్యాంకనం అభ్యసనాన్ని మెరుగుపరచడానికి శక్తిమంతమైన సాధనంగా రూపొందించాలని ఎక్కడ పేర్కొన్నారు?
    1) పిఒఎ - 1992 2) ఎన్‌పిఇ - 1968
    3) సవరించిన విద్యా విధానం - 1992
    4) ఎన్‌పిఇ - 1986
22. ప్రతిభ ప్రాతిపదికన ఉపాధ్యాయులను నియమించాలని పేర్కొంది?
    1) కొఠారి 2) ఎన్‌పిఇ - 1986
    3) ఎన్‌పిఇ - 1986 4) పిఒఎ - 1992
23. వృత్తి పూర్వక, వృత్త్యంతర విద్యను వేరుచేసి చూడలేం, ఉపాధ్యాయులు నిరంతర శిక్షణ ఇవ్వడానికి...
    1) ఎన్‌పిఇ - 1986 2) పిఒఎ - 1992
    3) ఎన్‌పిఇ - 1986 4) కొఠారి
24. విద్యలో సరైన యాజమాన్య నిర్మాణం కోసం ఇండియన్ ఎడ్యుకేషన్ సర్వీస్‌ను ఏర్పాటు చేయాలని సూచించింది?
    1) ఎన్‌పిఇ - 1986 2) కొఠారి
    3) ఎన్‌పిఇ - 1968 4) పిఒఎ - 1992
25. 1986 జాతీయ విద్యా విధానాన్ని సమీక్షించి ఆచరణాత్మక సిఫారసుల కోసం నియమించిన విద్యా కమిషన్?
    1) జనార్ధన్‌రెడ్డి 2) రాంమూర్తి
    3) మణిపాల్ 4) పిఒఎ - 1992
26. ఆచార్య రాంమూర్తి కమిటీని ఎప్పుడు నియమించారు?
    1) 1990 జనవరి 7 2) 1990 మార్చి 7
    3) 1990 ఏప్రిల్ 7 4) 1990 మే 7
27. రాంమూర్తి కమిటీ తన నివేదికను కేంద్రానికి ఎప్పుడు సమర్పించింది?
    1) 1990 2) 1991 3) 1992 4) 1993
28. ఆచార్య రాంమూర్తి కమిటీ తన నివేదికకు పెట్టిన పేరు?
    1) నూతన విద్యలోకి మానవ సమాజం
    2) నూతన వెలుగులోకి మానవ సమాజం
    3) విద్యలో వికాసం 4) అభివృద్ధిలోకి మానవ సమాజం
29. దూరదృష్టితో ఆలోచిస్తే నియత, అనియత, వృత్తి, సాంకేతిక విద్య అనే తారతమ్యం లేకుండా సాధారణ విద్యా విధానాన్ని అమలు చేయాలని పేర్కొంది?
    1) కొఠారి 2) రాంమూర్తి
    3) జనార్ధన్‌రెడ్డి 4) మణిపాల్
30. మనిషిని జాతీయ వనరుగా భావించకుండా అతనిలోని మానవత్వాన్ని వెలికితీసే విధంగా విద్యావిధానం ఉండాలని సూచించింది?
    1) ఎన్‌పిఇ - 1986 2) ఎన్‌పిఇ - 1968
    3) రాంమూర్తి 4) కొఠారి
31. విద్యకు రాజ్యాంగ హక్కు కల్పించి, పూర్వ ప్రాథమిక విద్యను ఆదేశిక సూత్రాల్లో పొందుపరచాలని పేర్కొన్న విద్యా కమిషన్?
    1) కొఠారి 2) మణిపాల్
    3) రాంమూర్తి 4) జనార్ధన్‌రెడ్డి
32. ఉద్యోగానికి, డిగ్రీకి ఉన్న లంకెను తొలగించాలని సూచించింది?
    1) మణిపాల్ 2) జనార్ధన్‌రెడ్డి
    3) కొఠారి 4) రాంమూర్తి
33. ఉన్నత విద్యా సంస్థల్లో కులం, మతం, ప్రాంతీయ అభిమానాలు పెరిగిపోయాయి అవి లేకుండా చూడండి అని సలహా ఇచ్చింది.
    1) జనార్ధన్‌రెడ్డి 2) రాంమూర్తి
    3) యశ్‌పాల్ 4) కొఠారి
34. విద్య అవసరాన్ని తెలియజేసి ఆ తరవాతనే వయోజన విద్యను అందించండి అని పేర్కొన్న కమిషన్?
    1) యశ్‌పాల్ 2) రాంమూర్తి
    3) జనార్ధన్‌రెడ్డి 4) కొఠారి

## డీఎస్సీ ప్రత్యేకం

### పర్‌స్పెక్టివ్స్ ఇన్ ఎడ్యుకేషన్

35. పాఠ్యప్రణాళిక నిర్మాణంలో ఉపాధ్యాయులకు, విద్యార్థులకు చోటు ఉండాలని సూచించిన విద్యా కమిషన్?
    1) రాంమూర్తి 2) జనార్ధన్‌రెడ్డి
    3) కొఠారి 4) యశ్‌పాల్
36. పాఠశాలలేని ప్రాంతాల్లో శిక్షా కార్మికుడిని నియమించి ప్రాథమిక విద్యను అందించాలని పేర్కొన్న విద్యా కమిషన్?
    1) యశ్‌పాల్ 2) కొఠారి
    3) జనార్ధన్‌రెడ్డి 4) రాంమూర్తి
37. రాంమూర్తి కమిటీ సిఫారసు పరిశీలించి 1986 జాతీయ విద్యా విధానానికి ఆచరణాత్మక సూచనల కోసం నియమించిన విద్యా కమిషన్?
    1) యశ్‌పాల్ 2) కొఠారి 3) జనార్ధన్‌రెడ్డి 4) పటేల్
38. జనార్ధన్‌రెడ్డి విద్యా కమిటీ తన నివేదికను ఎప్పుడు సమర్పించింది?
    1) 1990 2) 1991 3) 1992 4) 1993
39. జనార్ధన్‌రెడ్డి విద్యా కమిటీని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
    1) 1990 2) 1991 3) 1992 4) 1993
40. 21వ శతాబ్దంలో అడుగుపెట్టకముందే ప్రతి వ్యక్తి అక్షరాస్యుడు కావాలని పేర్కొంది?
    1) రాంమూర్తి 2) యశ్‌పాల్
    3) కొఠారి 4) జనార్ధన్‌రెడ్డి
41. ప్రతి విద్యార్థి ఇంటికి కిలోమీటర్ దూరంలో ప్రాథమిక పాఠశాలను నెలకొల్పాలని పేర్కొంది?
    1) జనార్ధన్‌రెడ్డి 2) కొఠారి
    3) యశ్‌పాల్ 4) రాంమూర్తి
42. కింది వాటిలో జనార్ధన్‌రెడ్డి విద్యా కమిటీ పేర్కొనని సిఫారసు?
    1) 1-5 తరగతుల బడిమానేసిన పిల్లల సంఖ్యను 40 నుంచి 20కి తగ్గించాలి
    2) 1-8 తరగతుల బడిమానేసిన పిల్లల సంఖ్యను 60 నుంచి 40కి తగ్గించాలి
    3) స్కూల్ కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేయాలి 4) ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల నిష్పత్తిని 1:4 నుంచి 1:3కి పెంచాలి
43. స్కూల్ బ్యాగ్‌లపై ఏర్పాటైన యశ్‌పాల్ కమిటీని ఎప్పుడు నియమించారు?
    1) 1991 2) 1992 3) 1993 4) 1994
44. 1993లో యశ్‌పాల్ కమిటీ ఏ పేరుతో నివేదికను కేంద్రానికి సమర్పించింది?
    1) భారం గల అభ్యసనం 2) భారంలేని అభ్యసనం
    3) ఒత్తిడి గల అభ్యసనం
    4) ఒత్తిడి లేని అభ్యసనం
45. ప్రాథమిక స్థాయిలో స్కూల్ బ్యాగ్‌ను, ఇంటి పనిని నిషేధించాలని పేర్కొంది?
    1) రాంమూర్తి 2) కొఠారి
    3) యశ్‌పాల్ 4) జనార్ధన్‌రెడ్డి
46. పాఠ్యపుస్తకాలను ఆస్తిగా భావించి ఇంటికి, బడికి తిప్పడం మానుకోవాలని సూచించింది?
    1) కొఠారి 2) యశ్‌పాల్
    3) జనార్ధన్‌రెడ్డి 4) రాంమూర్తి
47. ప్రాథమిక తరగతుల్లో ఎలాంటి పరీక్షలు, ఇంటర్వ్యూలు నిర్వహించరాదని పేర్కొన్న విద్యా కమిషన్?
    1) యశ్‌పాల్ 2) జనార్ధన్‌రెడ్డి
    3) రాంమూర్తి 4) కొఠారి
48. ప్రాథమిక స్థాయిలో 3=R ని అతిగా చేయిస్తున్నారు. అది ఒక రకంగా పిల్లలను హింసించడమే దాన్ని నివారించాలని సూచించిన విద్యా కమిషన్?
    1) రాంమూర్తి 2) కొఠారి
    3) జనార్ధన్‌రెడ్డి 4) యశ్‌పాల్
49. 1993లో నూతన పాఠ్య పుస్తకాల మార్పిడికి ఆధారం.
    1) యశ్‌పాల్ 2) రాంమూర్తి
    3) కొఠారి 4) జనార్ధన్‌రెడ్డి
50. 1986 జాతీయ విద్యా విధానాన్ని అమలు చేయడం కోసం తీసుకొచ్చిన ఆచరణ కార్యక్రమాన్ని పార్లమెంట్ ఎప్పుడు ఆమోదించింది?
    1) 1991 2) 1992 3) 1993 4) 1994
51. కింది వాటిలో ఆచరణ కార్యక్రమం 1992లో పేర్కొననిది.
    1) ఎస్.ఎ.బి.ఇ. లను స్థాపించడం
    2) విద్యను స్థానిక సంస్థలకు బదలాయించడం
    3) విద్యా ప్రణాళిక రూపొందిండం
    4) రాష్ట్ర విద్యాశాఖలను ఏర్పాటు చేయడం
52. జిల్లా విద్యా బోర్డులను ఏర్పాటు చేయాలని దేనిలో పొందుపరిచారు?
    1) 1986 జాతీయ విద్యా విధానం
    2) ఆచరణ కార్యక్రమం 1992
    3) సవరించిన కార్యక్రమం 1992
    4) జాతీయ విద్యా విధానం 1968
53. జిల్లా విద్యాబోర్డులకు ఒక ముఖ్యఅధికారిని నియమించాలని దేనిలో పేర్కొన్నారు?
    1) సవరించిన కార్యక్రమం 1992
    2) ఆచరణ కార్యక్రమం 1992
    3) జాతీయ విద్యా విధానం 1968
    4) 1986 జాతీయ విద్యా విధానం
54. గ్రామ విద్యా కమిటీలు ఏర్పాటు చేసిన సూక్ష్మ విద్య ప్రణాళిక బాధ్యత ఆ కమిటీలకు అప్పజెప్పాలని దేనిలో పేర్కొన్నారు?
    1) ఆచరణ కార్యక్రమం 1992
    2) జాతీయ విద్యా విధానం 1968
    3) సవరించిన కార్యక్రమం 1992
    4) 1986 జాతీయ విద్యా విధానం
55. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా విద్యను స్థానిక సంస్థలకు బదలాయించారు?
    1) 71వ 2) 72వ 3) 73వ 4) 74వ
56. ప్రాథమిక విద్య స్థానిక సంస్థలకు చెందుతుందని సూచించే భారత రాజ్యాంగ నిబంధన?
    1) 243 'O' 2) 243 'G' 3) 243 'H' 4) 243 'I'

### సమాధానాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1) 4 | 10) 4 | 19) 3 | 28) 2 | 38) 3 | 48) 4 |
| 2) 2 | 11) 3 | 20) 2 | 29) 2 | 39) 2 | 49) 1 |
| 3) 2 | 12) 4 | 21) 4 | 30) 3 | 40) 4 | 50) 2 |
| 4) 3 | 13) 3 | 22) 2 | 31) 3 | 41) 1 | 51) 3 |
| 5) 1 | 14) 4 | 23) 3 | 32) 4 | 42) 4 | 52) 2 |
| 6) 1 | 15) 4 | 24) 1 | 33) 2 | 43) 2 | 53) 2 |
| 7) 4 | 16) 3 | 25) 2 | 34) 2 | 44) 2 | 54) 1 |
| 8) 1 | 17) 1 | 26) 4 | 35) 1 | 45) 3 | 55) 3 |
| 9) 3 | 18) 3 | 27) 2 | 36) 4 | 46) 2 | 56) 2 |
| | | | 37) 3 | 47) 1 | |

# కొఠారి కమిషన్ అనుసరించే విద్య ఎన్ని స్థాయుల్లో ఉంటుంది?

## స్వాతంత్ర్య అనంతరం విద్యా కమిషన్లు

1. మాధ్యమిక కమిషన్ కింది ఏ పాఠశాలల గురించి పేర్కొనలేదు.
   1) గురుకులాలు 2) సాంకేతిక పాఠశాలలు
   3) బహుళార్థక పాఠశాలలు 4) వృత్తి పాఠశాలలు
2. దేశంలో నడుస్తున్న స్వయం పోషక పాఠశాలలను కొనసాగించడం అని సూచించింది?
   1) ఎన్‌సిఇ-68 2) ఎన్‌పిఇ-86
   3) కొఠారి 4) సెకండరీ కమిషన్
3. కింది ఏ దశలో మాతృభాషలో బోధించాలని మాధ్యమిక విద్యా కమిషన్ పేర్కొంది?
   1) ప్రాథమిక 2) మాధ్యమిక
   3) ఉన్నత 4) మొత్తం విద్యావిధానంలో
4. పాఠ్యప్రణాళిక వాస్తవ జీవితానికి ఉపయోగపడేలా ఉండాలి అని సూచించిన విద్యా కమిషన్?
   1) సెకండరీ కమిషన్ 2) కొఠారి కమిషన్
   3) రాధాకృష్ణన్ కమిషన్ 4) పటేల్ కమిషన్
5. మనం బోధనలో ఉపయోగిస్తున్న క్రియా, ప్రాజెక్ట్ పద్ధతి ఎవరి ఫలితం?
   1) ఎన్‌పిఇ-68 2) కొఠారి కమిషన్
   3) సిఎబిఇ డి) మాధ్యమిక కమిషన్
6. విద్యార్థుల్లో కింది అవసరం కోసం క్రీడలు, ఎన్‌సిసి ప్రవేశపెట్టాలని సెకండరీ కమిషన్ సూచించింది?
   1) సహ-పాఠ్యాంశాల కోసం 2) దేశ సేవ కోసం
   3) శారీరక అభివృద్ధి కోసం 4) క్రమశిక్షణ కోసం
7. పరీక్ష విధానాన్ని సంస్కరించి దానిలో లక్ష్యాత్మక ప్రశ్నలను ప్రవేశపెట్టాలని సూచించిన విద్యా కమిషన్?
   1) సార్జంట్ 2) సెకండరీ 3) కొఠారి 4) పటేల్
8. ప్రతి పరీక్షలో ఎంత శాతం లక్ష్యాత్మక ప్రశ్నలను ప్రవేశపెట్టాలని లక్ష్మణస్వామి మొదలియార్ సూచించాడు?
   1) 15-40% 2) 10-30% 3) 20-35% 4) 15-35%
9. అర్హత కలిగినవారిని ఉపాధ్యాయులుగా నియమించి వారిని ఎన్ని సంవత్సరాల వరకు వృత్తిలో ఉంచాలని సెకండరీ కమిషన్ పేర్కొంది?
   1) 55 సంవత్సరాలు 2) 58 సంవత్సరాలు
   3) 60 సంవత్సరాలు 4) 62 సంవత్సరాలు
10. దేశ వ్యాప్తంగా మాధ్యమిక విద్యను సమన్వయం చేయడానికి కేంద్రీయ మాధ్యమిక విద్యా పరిషత్‌ను స్థాపించాలని సూచించిన విద్యా కమిషన్?
    1) రాధాకృష్ణన్ 2) కొఠారి 3) సెకండరీ 4) పటేల్
11. తప్పులు లేకుండా నాణ్యమైన పుస్తకాల ముద్రణ కోసం టెక్స్‌బుక్ కమిటీలను నియమించాలని పేర్కొంది?
    1) సెకండరీ 2) కొఠారి 3) రాధాకృష్ణన్ 4) పటేల్
12. మాధ్యమిక స్థాయిలో ఎన్ని పబ్లిక్ పరీక్షలు ఉండాలని మొదలియార్ కమిషన్ సూచించింది?
    1) 2 2) 3 3) 4 4) 1
13. ప్రస్తుతం రాష్ట్రంలో ఏర్పాటు చేసిన ఆదర్శ పాఠశాలల్లోని విద్యా స్వరూపానికి నాంది?
    1) కొఠారి 2) సెకండరీ 3) ఎన్‌పిఇ-86 4) ఎన్‌పిఇ-68

**డిఎస్సీ ప్రత్యేకం**

**పర్‌స్పెక్టివ్స్ ఇన్ ఎడ్యుకేషన్**

14. రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలకు అనుగుణంగా సంపూర్ణమైన విద్యా స్వరూపాన్ని సూచించాలని ఏ కమిషన్‌ను నియమించారు?
    1) కొఠారి 2) సెకండరీ 3) పటేల్ 4) రాంమూర్తి
15. 1964లో నియమించిన జాతీయ విద్యా కమిషన్ చైర్మన్?
    1) డి.ఆర్.కొఠారి 2) డి.ఎస్.కొఠారి
    3) డి.ఎం.కొఠారి 4) డి.ఎన్.కొఠారి
16. తొలి జాతీయ విద్యా కమిషన్‌గా పేర్కొనే కొఠారి కమిషన్‌ను ఎప్పుడు నియమించారు?
    1) 1964 జూలై 12 2) 1964 జూలై 14
    3) 1964 జూన్ 12 4) 1964 జూన్ 14
17. కొఠారి కమిషన్ తన నివేదికను కేంద్ర విద్యా శాఖ మంత్రి ఎం.సి.ఛాగ్లాకు ఎప్పుడు సమర్పించింది?
    1) 1966 జూన్ 19 2) 1966 జూన్ 29
    3) 1966 జూలై 19 4) 1966 జూలై 29
18. కొఠారి కమిషన్ తన నివేదికకు పెట్టిన పేరు.
    1) జాతీయ విద్య 2) జాతీయ విద్యాభివృద్ధి వికాసం
    3) విద్యా రంగంలో సవాళ్లు
    4) జాతీయ విద్యా సమస్యలు
19. కొఠారి కమిషన్ నివేదికలో తొలి వాక్యం?
    1) విద్య మార్పునకు సాధనం
    2) దేశ భవిష్యత్తు తరగతి గదిలో నిర్మితమవుతుంది
    3) విద్య అవసరం
    4) దేశ భవిష్యత్తు తరగతి గదిలో నిర్మితం కాదు
20. కొఠారి కమిషన్ సూచించిన జాతీయ విద్య లక్ష్యాలు.
    1) విద్య ఉత్పాదకతను పెంచాలి, ఆధునిక ప్రక్రియని వేగవంతం చేయాలి
    2) జాతీయ సమైక్యతను సాధించాలి, ప్రజాస్వామ్యాన్ని పటిష్ఠపరచాలి
    3) నైతిక, సామాజిక విలువలు పెంపొందించాలి
    4) పైవన్నీ
21. పిల్లల్లో నైతిక, సామాజిక విలువలు పెంపొందించే విధంగా మన జాతీయ విద్యావిధానం ఉండాలని పేర్కొన్న విద్యా కమిషన్?
    1) సెకండరీ 2) కొఠారి 3) పటేల్ 4) రాధాకృష్ణన్
22. కొఠారి కమిషన్ సూచించిన విద్యా స్వరూపం?
    1) 5+3+4+3 2) 10+2+3+2
    3) 10+2+3 4) 5+5+2+3
23. కొఠారి కమిషన్ పేర్కొన్న విద్యా స్వరూపంలో 10 అంటే?
    1) 5+3+2 2) 5+2+3 3) 5+5 4) 4+3+3
24. కొఠారి కమిషన్ అనుసరించే విద్య ఎన్ని స్థాయుల్లో ఉంటుంది?
    1) 3 2) 5 3) 4 4) 6
25. ప్రస్తుతం మన రాష్ట్రంలో ఉన్న విద్యా విధానానికి నాంది?
    1) కొఠారి 2) సెకండరీ 3) రాధాకృష్ణన్ 4) పటేల్
26. సామాన్య పాఠశాలలను ఏర్పాటు చేయాలని పేర్కొన్న విద్యా కమిషన్?
    1) సెకండరీ 2) పటేల్ 3) రాంమూర్తి 4) కొఠారి
27. విద్యా దశల్లో సాధారణ విద్య అంతర్భాగంగా పని అనుభవాన్ని ప్రవేశపెట్టాలి అని పేర్కొన్న విద్యా కమిషన్?
    1) సెకండరీ 2) కొఠారి 3) రాంమూర్తి 4) జనార్దన్‌రెడ్డి
28. జాతీయ సేవ కోసం ఎన్‌ఎస్‌ఎస్ ప్రవేశపెట్టాలని పేర్కొన్న భారతీయ విద్యా కమిషన్?
    1) కొఠారి 2) రాంమూర్తి 3) జనార్దన్‌రెడ్డి 4) సెకండరీ
29. మాధ్యమిక విద్యను వృత్తిపరం చేయాలని పేర్కొన్న కమిషన్?
    1) రాంమూర్తి 2) సెకండరీ 3) కొఠారి 4) జనార్దన్‌రెడ్డి
30. కొఠారి కమిషన్ అనుసరించి ఏ దశలో మాతృ భాషలో బోధించాల్సి ఉంటుంది?
    1) ప్రాథమిక
    2) మాధ్యమిక
    3) ఉన్నత
    4) అన్ని దశలు



**తీగల జాన్‌రెడ్డి**
సీనియర్ ఫ్యాకల్టీ

31. ఏ తరగతి నుంచి ఆంగ్లాన్ని అనుసంధాన భాషగా బోధించాలని కొఠారి కమిషన్ సూచించింది?
    1) 5వ తరగతి
    2) 6వ తరగతి
    3) 7వ తరగతి
    4) 8వ తరగతి
32. విద్యను స్వతంత్ర ప్రతిపత్తి గల వైజ్ఞానిక శాఖగా గుర్తించాలని పేర్కొన్న కమిషన్?
    1) కొఠారి 2) సెకండరీ 3) రాధాకృష్ణన్ 4) పటేల్
33. 10 సంవత్సరాల పాఠశాల విద్యలో కిందివి తప్పనిసరిగా ఉండాలని కొఠారి కమిషన్ పేర్కొంది?
    1) సైన్స్ - గణితం 2) గణితం - ఆంగ్లం
    3) ఆంగ్లం - సైన్స్ 4) ఏవీకావు
34. కొఠారి కమిషన్ ఏ మూల్యాంకనాన్ని సూచించింది?
    1) అంతర మూల్యాంకనం
    2) బాహ్య మూల్యాంకనం
    3) శాస్త్రీయ మూల్యాంకనం 4) పైవన్నీ
35. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఎంపిక చేసిన విశ్వవిద్యాలయాల్లో అభ్యాస కేంద్రాలను ఏర్పాటు చేయాలని పేర్కొన్న విద్యా కమిషన్?
    1) కొఠారి 2) రాధాకృష్ణన్ 3) సెకండరీ 4) రామ్మూర్తి
36. వ్యవసాయ విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్న విద్యా కమిషన్?
    1) రాధాకృష్ణన్ 2) కొఠారి 3) సెకండరీ 4) జనార్దన్‌రెడ్డి

**సమాధానాలు**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1) 4 | 7) 2 | 13) 1 | 19) 2 | 26) 4 | 33) 1 |
| 2) 4 | 8) 1 | 14) 1 | 20) 4 | 27) 2 | 34) 4 |
| 3) 2 | 9) 3 | 15) 2 | 21) 2 | 28) 1 | 35) 1 |
| 4) 1 | 10) 3 | 16) 2 | 22) 3 | 29) 3 | 36) 2 |
| 5) 4 | 11) 1 | 17) 2 | 23) 2 | 30) 4 | |
| 6) 4 | 12) 1 | 18) 2 | 24) 2 | 31) 2 | |
| | | | 25) 1 | 32) 1 | |

# విజ్ఞాన శాస్త్ర బోధన ముఖ్య లక్ష్యం ఏది?



**జె. నాగరాజు**
సబ్జెక్టు నిపుణులు

## మాదిరి ప్రశ్నలు

1. కింది వాటిని జతపరచండి.
   జాబితా-I
   i) వేద విద్య ii) బౌద్ధ విద్య
   iii) ముస్లిం విద్య
   జాబితా-II
   ఎ) బిస్మిల్లా బి) ఉపనయనం
   సి) పబ్బజ్జా
   1) i-ఎ, ii-సి, iii-బి
   2) i-బి, ii-ఎ, iii-సి
   3) i-బి, ii-సి, iii-ఎ
   4) i-సి, ii-బి, iii-ఎ
2. కింది నివేదికలను తయారు చేసిన సంవత్సరాల ఆధారంగా అవరోహణ క్రమంలో అమర్చండి.
   ఎ) హంటర్ కమిషన్
   బి) వుడ్స్ డిస్పాచ్ సి) సార్జెంట్ కమిటీ
   డి) హర్టాగ్ కమిటీ
   1) బి, ఎ, డి, సి 2) సి, డి, బి, ఎ
   3) సి, ఎ, డి, బి 4) సి, డి, ఎ, బి
3. కింది వాటిలో సరైంది ఏది?
   ఎ) బహుళార్థ సాధక మాధ్యమికోన్నత పాఠశాలలు ఏర్పాటు చేయాలని సూచించింది - మొదలియార్
   బి) ఉత్పాదకత, ఆధునికీకరణ, విలువలను పెంపొందించడం, జాతీయ, ప్రాంతీయ సమగ్రత లాంటి లక్ష్యాలతో కొఠారి కమిషన్ నివేదికను రూపొందించారు.
   సి) ఈశ్వరీభాయ్ పటేల్ కమిటీ 1986 జాతీయ విద్యావిధానానికి ఒక సమీక్షా కమిటీ
   డి) యశ్‌పాల్ కమిటీ నివేదిక పేరు 'Learning without burden'
   1) ఎ, బి, డి 2) ఎ, సి, డి
   3) బి, సి, డి 4) ఎ, బి, సి
4. 1986 జాతీయ విద్యావిధానానికి సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?
   1) భవిష్యత్తుకు, వర్తమానానికి పెట్టుబడిలా విద్య ఉండాలి
   2) విద్యా సవాళ్లను ఎదుర్కొనడానికి విధాన దృక్పథం రూపొందించడమే దీని ప్రధాన ఉద్దేశం
   3) 20 మౌలికాంశాల ఆధారంగా విద్యా ప్రణాళికలు రూపొందించుకోవాలి
   4) నవోదయ పాఠశాలలను ఏర్పాటు చేయడం ద్వారా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించడం

**ఏపీ డీఎస్సీ**
**TET cum TRT - 2018**
**పర్‌స్పెక్టివ్స్ ఇన్ ఎడ్యుకేషన్**
*Special*



5. NCTE సంస్థకు చట్టబద్ధత కల్పించిన సంవత్సరం ఏది?
   1) 1992 2) 1993
   3) 1994 4) 1995
6. జనగణన, ప్రకృతి వైపరీత్య సహాయ నిధులు, ఎన్నికల నిధులు మినహాయించి ఉపాధ్యాయులకు ఏ బోధనేతర పనులకు పంపకూడదు' అనేది ఆర్‌టీఈ-09 ప్రకారం ఏ సెక్షన్‌కు సంబంధించింది?
   1) సెక్షన్ 29 2) సెక్షన్ 30
   3) సెక్షన్ 27 4) సెక్షన్ 25
7. NCF- 2005ను అనుసరించి విజ్ఞాన శాస్త్ర బోధన ముఖ్య లక్ష్యం ఏది?
   1) పర్యావరణ స్పృహను కలిగించడం
   2) స్వచ్ఛ భారత్‌ను నిర్మించడం
   3) ప్రకృతిని ప్రేమించడం
   4) పాఠ్యపుస్తకాలపై దృష్టి కేంద్రికరించడం
8. 'ఇటినరెంట్ బోధన నమూనా' అంటే:
   1) ప్రత్యేక శిక్షణ పొందిన ఉపాధ్యాయుడు ఒకే పాఠశాలలో ఉండి ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు తర్ఫీదు ఇవ్వడం
   2) సాధారణ ఉపాధ్యాయుడు ప్రత్యేక శిక్షణ పొంది ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు శిక్షణ ఇచ్చే విధానం
   3) ప్రత్యేక శిక్షణ పొందిన ఉపాధ్యాయుడు పాఠశాలలు మారుతూ ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు తర్ఫీదు ఇవ్వడం
   4) పాఠశాల సమయం కాకుండా ఇతర సమయాల్లో ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు తర్ఫీదు ఇవ్వడం
9. కింది వాటిలో SSA ముఖ్యమైన లక్ష్యం ఏది?
   1) 3-6 సంవత్సరాల బాలబాలికలందరికీ పూర్వ ప్రాథమిక విద్యను అందించడం
   2) ప్రాథమిక విద్యాస్థాయిలో లింగ వివక్షత, సామాజిక వర్గ వ్యత్యాసాలను తొలగించడం
   3) సాంఘిక విద్యను అందించడం
   4) డ్రాపవుట్ అయిన బాలబాలికలను గుర్తించి కేజీబీవీల్లో చేర్పించడం
10. విద్యావ్యవస్థను పటిష్ట పరచడానికి విద్యా నిర్వహణలో ఇంతకు ముందున్న ఆంక్షలను తొలగించే విధానాలను అనుసరించే విధానాన్ని ఏమంటారు?
    1) సాంఘికీకరణ 2) ప్రైవేటీకరణ
    3) ప్రపంచీకరణ 4) సరళీకరణ
    4) వికాసం, వయస్సు

**సమాధానాలు**

| | | | | |
|---|---|---|---|---|
| 1) 3 | 2) 4 | 3) 1 | 4) 3 | 5) 2 |
| 6) 3 | 7) 1 | 8) 3 | 9) 2 | 10) 4 |




డా॥ ఎస్.ఎస్. మోజెస్
డైరెక్టర్
ఎమిలి అకాడెమీ,
హైదరాబాద్


# కోల్బర్గ్ నైతిక వికాస సిద్ధాంతంలో రవి ఏ స్థాయికి చెందుతాడు?

ఏపీ డీఎస్సీ
TET cum TRT - 2018
ఎడ్యుకేషనల్ సైకాలజీ
Special

### పెరుగుదల - వికాసం

పెరుగుదల, వికాసం వేర్వేరుగా కనిపించిన ప్పటికీ, ఇవి రెండు అవిభాజ్యాలు. ఒకదానినొకటి పరస్పరం ప్రభావితం చేసుకుంటాయి.

### వికాస నియమాలు

**వికాసం క్రమానుగతమైంది**

- ఇది ఒక కచ్చితమైన వరుస క్రమాన్ని పాటి స్తుంది.
- వికాసం నిర్దిష్టంగా ఒక క్రమాన్ని పాటిస్తూ కొనసాగుతుంది.

**ఉదా: శారీరక వికాసం**

- శిశువు బోర్లపడిన తరువాత పాకడం, అనం తరం దోగాడటం, తరువాత కూర్చోవడం, అనంతరం నిలబడటం, నడవటం, నడిచిన తరువాత పరిగెత్తడం వంటి ప్రక్రియ.

**నైతిక వికాసం**

- పూర్వ సంప్రదాయ స్థాయి
- సంప్రదాయ స్థాయి
- ఉత్తర సంప్రదాయ స్థాయి

**ఉదా2:**

- శిశువు వృత్తం గీసిన తరువాత చతురస్రాన్ని గీయడం
- శిశువు అంకెలను నేర్చుకున్న తరువాత కూడటం, తీసివేయడం నేర్చుకోవడం

**సాంఘిక వికాసం**

- ఏకాంత క్రీడ తరువాత సమాంతర క్రీడ, సమాంతర క్రీడ అనంతరం సహకార క్రీడల్లో శిశువు పాల్గొనడం.

**భాషా వికాసం**

- శ్రవణం (Listening) తరువాత భాషణం (speaking), అనంతరం పఠనం (reading) ఆ తరువాత లేఖనం (writing)
- మూర్త భావనలు నేర్చుకున్న అనంతరం అమూర్త భావనలు.

**వికాసంలో వ్యక్తిగత భేదాలుంటాయి**

- వ్యక్తుల వివిధ వికాసాంశాల్లో వైయక్తిక భేదా లుంటాయి.

**ఉదా:** విద్యార్థుల ప్రజ్ఞను పరిశీలిస్తే
మూఢులు 0-25
బుద్ధిహీనులు 25-50
అల్పబుద్ధులు 51-70
మందబుద్ధులు 71-80
సగటు కంటే తక్కువ 81-90
సగటు ప్రజ్ఞ కలవారు 91-110
సగటు కంటే ఎక్కువ 111-120
ఉన్నత ప్రజ్ఞ కలవారు 121-140
అత్యున్నత ప్రజ్ఞ కలవారు 140-150

- విద్యార్థుల మార్కుల్లో (విద్యాసాధన) తేడా ఉంటుంది.
- వికాసం సాధారణం నుంచి ప్రత్యేకతకు, నిర్దిష్టతకు దారి తీస్తుంది.
- శిశువు వికాసం మొదట సాధారణీకరించిన సులువైన అంశాలతో ప్రారంభమై, క్లిష్టమైన నిర్దిష్ట అంశాలకు దారితీస్తుంది.

**ఉదా:** శైశవ దశలో శిశువు ఏడువు అనే ఉద్వే గాన్ని.. ఆకలి, కోపం, భయం వేసినప్పుడు, తల్లి స్పర్శ పొందక పోవడం వంటి సంద ర్భాల్లో సాధారణీకరించుకుంటారు. అయితే తరువాత దశలో నిర్దిష్ట ఉద్వేగాలను వ్యక్తం చేశాడు.

**శారీరక వికాసం**

- శైశవ దశలో శారీరక వికాసం వేగంగా జరుగుతుంది.
- బాల్యదశలో శారీరక వికాసం నెమ్మదిగా జరుగుతుంది.
- కౌమార దశలో శారీరక వికాసం వేగాన్ని పుంజుకుంటుంది.
- వయోజన దశలో శారీరక వికాస వేగం తగ్గుతుంది.

**వికాసం రెండు నిర్దేశ పోకడలను అనుసరిస్తుంది**

**శిరోపాదాభిముఖ వికాసం**

- వికాసం తలనుంచి ప్రారంభమై దేహ మధ్య భాగానికి వ్యాపిస్తుంది. శిశువు తల ముందు ఏర్పడి, అనంతరం దేహం దిగువ భాగం (పాదాల) వరకు వ్యాపిస్తుంది.

**సమీప దూరస్థ వికాసం**

- దేహం మధ్య భాగంలో వికాసం ప్రారంభమై ఇతర భాగాలకు వ్యాపిస్తుంది.

**వికాసం సంచితమైంది**

- శిశువు ప్రవర్తనలో ఏర్పడే కొత్త మార్పులు అకస్మాత్తుగా జరగవు.
- ప్రతి ప్రవర్తన మార్పు కూడా గత అనుభవాల ద్వారా ఏర్పడుతుంది.

**ఉదా:** శిశువు ముద్దు పలుకుల ఆధారంగా పదాలు నేర్చుకోవడం, వాటి ఆధారంగా వాక్యాలు నేర్చుకోవడం, వాక్యాలతో భాష ను నేర్చుకోవడం.
వృత్తం ఆధారంగా చతురస్రం నేర్చుకోవటం

- జ్ఞానం ఆధారంగా అవగాహన
అవగాహన ఆధారంగా వినియోగం
వినియోగం ఆధారంగా విశ్లేషణం
విశ్లేషణాధారంగా సంశ్లేషణ
సంశ్లేషణ ఆధారంగా మూల్యాంకనం.
- భావావేశ రంగం
గ్రహించడం ఆధారంగా ప్రతిస్పందించడం
ప్రతిస్పందించడం ఆధారంగా విలువకట్టడం
విలువకట్టడం ఆధారంగా వ్యవస్థాపనం
వ్యవస్థాపనం ఆధారంగా శీలస్థాపనం
- మానసిక చలనాత్మక రంగం
అనుకరణ ఆధారంగా హస్తలాఘవం
హస్తలాఘవం ఆధారంగా సునిశితత్వం
సునిశితత్వం ఆధారంగా సమన్వయం
సమన్వయం ఆధారంగా సహజీకరణ

**వికాసం ఏకీకృత మొత్తం**

- వికాసంలోని వివిధ అంశాలు పరస్పరం ప్రభావితం చేసుకుంటాయి.
ఇందులోని అంశాలు విడివిడిగా ఉండవు.

**ఉదా:**

- శారీరక వికాసం - మానసిక వికాసాన్ని
మానసిక వికాసం - ఉద్వేగ వికాసాన్ని
ఉద్వేగ వికాసం - నైతిక వికాసాన్ని
నైతిక వికాసం - సాంఘిక వికాసాన్ని
పరస్పరం ప్రభావితం చేసుకుంటాయి.

**వికాసం అనువంశికత, పరిసరాల వల్ల ఏర్పడుతుంది**

- తల్లిదండ్రుల నుంచి వచ్చిన లక్షణాలు, పరి సర కారకాల వల్ల శిశువు వికాసం ప్రభావిత మవుతుంది.

**వికాసం అన్ని దశల్లో ఒకేవిధంగా ఉండదు**

- శిశువులోని వివిధ వికాసాంశాల వృద్ధి వేగం అంతటా ఒకే విధంగా ఉండదు.

**ఉదా:** శైశవదశలో శారీరక వికాసం వేగంగా, బాల్యదశలో నెమ్మదిగా ఉంటుంది. అదే కౌమార దశలో వేగం పుంజుకుంటుంది. తిరిగి వయోజనదశకు వచ్చే సరికి వేగంలో తగ్గుదల ఉంటుంది.

**అనువంశికత**

- అనువంశికత శారీరక లక్షణాలను, ప్రజ్ఞను ప్రభావితం చేస్తుంది. 'అనువంశికత, పరిసరాల సమష్టి ఫలితమే - వ్యక్తి వికాసం' అని ఉడ్‌వర్త్ నిర్వచించాడు.
- తల్లిదండ్రులు, తాతలు, జాతుల నుంచి సంక్ర మించిన జన్యుపరమైన లక్షణాలను అనువం శికత అంటారు.
- మానవుడిలో 46 క్రోమోజోమ్‌లుంటాయి. (23 జతలు)
- 22 జతలు శారీరక క్రోమోజోమ్‌లు, ఒక జత లింగ నిర్ణయ క్రోమోజోమ్‌లుంటాయి
- పురుషుల్లో XY, స్త్రీలలో XX అనే లింగ నిర్ణయ క్రోమోజోమ్‌లుంటాయి.
- స్త్రీ, పురుషుల్లోని XY కలయిక వల్ల - మగశిశువు, XX కలయిక వల్ల - ఆడశిశువు జన్మిస్తుంది.
- క్రోమోజోమ్‌ల్లో జన్యువులు ఉంటాయి.
- అండంతో వీర్యకణం ఫలదీకరణం చెందడం వల్ల సంయుక్తబీజం ఏర్పడుతుంది. దీనినే 'జైగోట్' అంటారు.
- జైగోట్ మానవ జీవితానికి తొలిమెట్టు.
- ఒక జైగోట్ వల్ల ఒక శిశువు జన్మిస్తుంది. అయితే కొన్ని అసాధారణ పరిస్థితుల్లో 'కవలలు' జన్మిస్తారు.

**సమరూప కవలలు**

- ఒకే సంయుక్త బీజం రెండు భాగాలుగా విడిపోవడం వల్ల సమరూప కవలలు జన్మి స్తారు. వీరికి ఒకే రూపంతో పాటు ఒకే లింగా నికి చెంది ఉంటారు.

**విభిన్న కవలలు**

- రెండు అండాలతో, రెండు వీర్యకణాల కల యిక వల్ల రెండు వేర్వేరు సంయుక్తబీజాలు ఏర్పడి, విభిన్న కవలలు జన్మిస్తారు.
- వీరు భిన్న రంగానికి చెంది ఉంటారు.

**అనువంశికత నియమాలు**

ఆస్ట్రియా దేశానికి చెందిన జన్యుశాస్త్ర పితామ హుడైన జాన్ గ్రెగర్ మెండల్ మూడు అనువంశికత నియమాలు పేర్కొన్నాడు.

- **సారూప్యతా నియమం**
తల్లిదండ్రుల లక్షణాలు యథాతథంగా పిల్ల లకు రావడమే సారూప్యతా నియమం.
**ఉదా:** అందమైన తల్లులకు, అందమైన పిల్లలు, అధిక ప్రజ్ఞావంతులకు, అధిక ప్రజ్ఞ కలిగిన శిశువులు జన్మించడం.
- **వైవిధ్య నియమం:** తల్లిదండ్రుల లక్షణాలకు భిన్నమైన లక్షణాలు గల శిశువులు జన్మించ డాన్ని 'వైవిధ్య నియమం' అంటారు.
**ఉదా:** అందమైన తల్లులకు అంద విహీనులు జన్మించడం, అధిక ప్రజ్ఞావంతులకు సగటు ప్రజ్ఞావంతులు జన్మించడం.
- **ప్రతిగమన నియమం:** రక్త సంబంధీకులు, మేనరిక వివాహాల వల్ల జన్యువుల తరుగుద లతో, తల్లిదండ్రులకు పూర్తి భిన్నమైన లక్ష ణాలు గల శిశువులకు జన్మించడాన్ని ప్రతిగ మన నియమం అంటారు.
**ఉదా:** అందమైన, ఆరోగ్యంగా ఉన్న తల్లి దండ్రులకు, అంగవైకల్యం కల శిశువులు జన్మించడం. అధిక ప్రజ్ఞావంతులకు మూఢు లు, బుద్ధిహీనులు, అల్పబుద్ధులు జన్మించడం.

### పెరుగుదల - వికాసం

| పెరుగుదల | వికాసం |
|---|---|
| ఎత్తు, బరువు అంతర్గత, బహిర్గత అవయవాల్లోని మార్పులు పెరుగుదలను సూచిస్తాయి | వ్యక్తి నైతికత, ఉద్వేగాలు, సాంఘిక పరిపక్వత, భాషాపరమైన అంశాలు వికాసాన్ని సూచిస్తాయి |
| పెరుగుదల సంకుచితమైంది | వికాసం సమగ్రమైంది |
| పెరుగుదలను కొలవవచ్చు ఉదా: వ్యక్తి బరువు | వికాసాన్ని కచ్చితంగా కొలవడానికి వీలుకాదు. ఉదా: వ్యక్తి నైతికత |
| పెరుగుదల పరిమాణాత్మకమైంది | వికాసం గుణాత్మకమైంది |
| పెరుగుదలను బహిర్గతంగా గుర్తించవచ్చు | వికాసం అంతర్గత ప్రక్రియ కాబట్టి బహిర్గతంగా గుర్తించలేం |
| పెరుగుదల జీవితంలోని ఒక దశలో ఆగిపోతుంది | వికాసం జీవితాంతం కొనసాగుతుంది |

### మాదిరి ప్రశ్నలు

1. రవి ఒక హైస్కూల్ విద్యార్థి. తన ఆకలి తీర్చుకోవచ్చు అనే ఉద్దేశంతో ఒక వృద్ధుడిని రోడ్డు దాటించాడు. కోల్బర్గ్ నైతిక వికాస సిద్ధాంతంలో రవి ఏ స్థాయికి చెందుతాడు?
ఎ) ఉన్నత సంప్రదాయ స్థాయి
బి) ఉత్తర సంప్రదాయ స్థాయి
సి) పూర్వ సంప్రదాయ స్థాయి
డి) సంప్రదాయ స్థాయి

2. బహుముఖ కోణాల్లో ఆలోచించగల శిశువు పియాజే సంజ్ఞానాత్మక వికాస దశల్లో ఏ దశకు చెందుతాడు?
ఎ) సంవేదన చాలక దశ
బి) పూర్వ ప్రచాలక దశ
సి) మూర్త ప్రచాలక దశ
డి) నియత ప్రచాలక దశ

3. 'తప్పు చేస్తే దేవుడు క్షమించడు కాబట్టి మంచిపనులే చేయాలి' అని మనసులో అనుకున్న పిల్లవాడు కోల్బర్గ్ నైతిక వికాస సిద్ధాంతంలో ఏ స్థాయికి చెందుతాడు?
ఎ) ఉన్నత సంప్రదాయ స్థాయి
బి) ఉత్తర సంప్రదాయ స్థాయి
సి) పూర్వ సంప్రదాయ స్థాయి
డి) సంప్రదాయ స్థాయి

4. రీటాకు ఎన్ని పద్ధతుల్లో చెప్పినా కాలం-దూరం-బరువు అనే భావనలను నేర్చుకోలేక పోతోంది. రీటా పియాజే సంజ్ఞానాత్మక వికాస సిద్ధాంతంలో ఏ దశకు చెందుతుంది?
ఎ) నియత ప్రచాలక దశ
బి) పూర్వ ప్రచాలక దశ
సి) మూర్త ప్రచాలక దశ
డి) అమూర్త ప్రచాలక దశ

5. కింది ప్రవచనాల్లో సరికానిది ఏది?
ఎ) వ్యక్తి వికాసం ఏకీకృత మొత్తం
బి) వికాసం రెండు నిర్దేశ పోకడల్లో ఉండవచ్చు
సి) సమరూప కవలల వికాసం విభిన్నంగా ఉండదు
డి) విభిన్న కవలల వికాసం విభిన్నంగా ఉంటుంది

6. విక్రమ్ అనే పాఠశాల విద్యార్థి అమూర్త భావనల నుంచి మూర్త భావనలను పరిశీలించాడు. విక్రమ్ పియాజే సంజ్ఞానాత్మక వికాస సిద్ధాంతంలో ఏ దశకు చెందుతాడు?
ఎ) సంవేదన చాలక బి) పూర్వ ప్రచాలక
సి) అమూర్త ప్రచాలక డి) మూర్త ప్రచాలక

7. కింది వాటిలో కచ్చితంగా కొలువ గలిగేది?
ఎ) విద్యార్థి నైతికత
బి) విద్యార్థి ఉద్వేగాలు
సి) విద్యార్థి పెరుగుదల
డి) విద్యార్థి జ్ఞానం

8. పియాజే పేర్కొన్న ఇంద్రియచాలక దశలోని బాలుడు కనిపించని తల్లిని గురించి వెతికితే అతను ఏ భావనను పొందినట్లు?
ఎ) స్థల భావన
బి) సమయ భావన
సి) పదిలపరుచుకొనే భావన
డి) వస్తు స్థిరత్వ భావన

9. అధ్వహం ఎక్కువగా ఉన్న వ్యక్తిలో ఏ వికాసం ఎక్కువగా ఉంటుంది?
ఎ) ఉద్వేగ వికాసం బి) శారీరక వికాసం
సి) సాంఘిక వికాసం డి) నైతిక వికాసం

10. కింది వైఖరి మాపనుల్లో సరికాని ప్రవచనం?
ఎ) లైకర్ట్ మాపని - 5 ఐచ్ఛికాలు నిర్దేశితమై ఉంటాయి
బి) బోగార్డస్ మాపని - సోషల్ డిస్టెన్స్ స్కేల్
సి) థర్‌స్టన్ మాపని - తుల్య ప్రత్యక్ష విరామాల పద్ధతి
డి) గట్‌మన్ - 11 ఐచ్ఛికాలు నిర్దేశితమై ఉంటాయి

11. రాహుల్ అనే విద్యార్థి తన బొమ్మను చెల్లెలికి ఇవ్వడానికి ఇష్టపడడు. ఆ బొమ్మ తనకే చెందాలనే స్వార్థపూరిత ఆలోచనలు కలిగి ఉన్నాడు. పియాజే ప్రకారం రాహుల్ వయస్సు?
ఎ) 0-2 బి) 2-7
సి) 7-11 డి) 12-16

12. వికాసం అనే భావనకు సంబంధించి సరైన ప్రవచనం కానిది?
ఎ) కొంతకాలం తర్వాత కూడా కొనసాగు తుంది
బి) వికాసం అన్ని దశల్లో ఒకేవిధంగా ఉంటుంది
సి) వికాసం ఏకీకృత మొత్తం
డి) వికాసాన్ని కచ్చితంగా మాపనం చేయలేం

### సమాధానాలు

1) సి 2) డి 3) బి 4) బి 5) సి
6) సి 7) సి 8) డి 9) డి 10) డి
11) బి 12) బి

# స్నెల్లైన్ చార్టును దేనికోసం ఉపయోగిస్తారు?



జి.వి. రమణ
సబ్జెక్టు నిపుణులు

ఏపీ డీఎస్సీ TET cum TRT - 2018 పర్‌స్పెక్టివ్స్ ఇన్ ఎడ్యుకేషన్ Special

## సమకాలీన భారతదేశంలో విద్యాభ్యాసం

1. జతపరచండి.
జాబితా-1
i) 1971 ii) 1952
iii) 2003 iv) 1980
జాబితా-2
a) జనసంఖ్య స్థిరీకరణ కోశ్ నిధి ఏర్పాటు చేశారు
b) జనాభా విద్య కోసం NCERT పాఠ్య ప్రణాళిక రూపకల్పన చేశారు
c) జాతీయ జనాభా విద్యా పథకం ప్రారంభించారు
d) జాతీయ జనాభా నియంత్రణ కార్యక్రమం అమలు చేశారు
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-b, ii-d, iii-a, iv-c
3) i-c, ii-b, iii-d, iv-a
4) i-d, ii-a, iii-c, iv-b

2. కింది వాటిలో జాతీయ జనాభా విధానం-2000 లక్ష్యం కానిది ఏది?
1) 2045 సంవత్సరం నాటికి జనాభా సంఖ్యను స్థిరీకరించాలి
2) 2010 నాటికి మాతృ మరణాల రేటు 100 కంటే తగ్గించాలి
3) వివాహ వయస్సు భావన గురించి తెలియ జేసింది
4) జనాభా స్థిరీకరణ కోసం ఒక నిధిని ఏర్పాటు చేయాలి

3. కింది వాటిలో సరైంది ఏది?
ఎ) విద్య అవకాశాల సమానత్వానికి గిరిజన ప్రాంతాల్లో ఆయా తెగలు వారినే ఉపాధ్యాయులుగా నియమించాలని కొఠారి కమిషన్ సూచించింది.
బి) విద్య అవకాశాల సమానత్వంకి ఎస్సీ/ఎస్టీ వారు నివసించే ప్రాంతాల్లోనే పాఠశాలలను స్థాపించాలని కొఠారి కమిషన్ సూచించింది
1) ఎ మాత్రమే సరైంది
2) ఎ, బి రెండూ సరైనవి కావు
3) ఎ, బి రెండూ సరైనవే
4) బి మాత్రమే సరైంది

4. కింది వాటిలో శాంతి విద్య లక్ష్యం ఏది?
1) విమర్శనాత్మక ఆలోచన
2) సమాజంలో శాంతిని స్థాపించడం
3) గుణాత్మకంగా ఆలోచించడం
4) విలువలతో కూడిన విద్యను అందించడం

5. సబల పథకం ఉద్దేశం ఏమిటి?
1) గిరిజన ప్రాంతాల్లోని 11-18 సంవత్సరాల వయస్సు ఉన్న బాలికల్లో సాధికారతను పెంపొందించడం
2) కౌమార దశలోని బాలికల సాధికారతను పెంపొందించడం
3) గ్రామీణ ప్రాంతాల్లోని కౌమార బాలికల్లో జీవన నైపుణ్యాలు పెంపొందించడం
4) ప్రభుత్వ పాఠశాలలోని 10-19 సంవత్సరాల వయస్సు ఉన్న బాలికల సాధికారతను పెంపొందించడం

6. కింది వాటిని జతపరచండి.
జాబితా-1
i) సీమాంతర సరఫరా
ii) విదేశీ వినియోగం iii) వ్యాపార ఉపస్థితి
iv) సహజ వ్యక్తుల ఉపస్థితి
జాబితా-2
a) సేవలు అందించేవారు, స్వీకరించే వారు తమ, తమ ప్రాంతాల నుంచి కదలకుండానే విద్య ప్రసరణ గావించడం
b) తమకు తాముగా విదేశాలకు వెళ్లి విద్యపరమైన సేవలను అందించడం
c) విదేశీ సంస్థలు, స్వదేశీ సంస్థలతో కలిసి బ్రాంచ్‌లను ఏర్పాటుచేసి విద్యాపరమైన సేవలను అందించడం
d) వినియోగదారులైన విద్యార్థులు ఉన్నత చదువుకు విదేశాలకు వెళ్లి విద్యను అభ్యసించడం
1) i-a, ii-d, iii-c, iv-b
2) i-a, ii-b, iii-c, iv-d
3) i-b, ii-a, iii-c, iv-d
4) i-c, ii-d, iii-b, iv-a

7. కింది వాటిని జతపరచండి.
జాబితా-1
i) 15 (1) ii) 15 (3)
iii) 16 (1) iv) 30 (1)
జాబితా-2
a) అల్పసంఖ్యాక వర్గాల వారు విద్యాలయాలను స్థాపించుకోవచ్చు
b) ప్రభుత్వ సర్వీసుల్లో స్త్రీ, పురుష భేదం లేకుండా అవకాశాలు కల్పించాలి
c) స్త్రీ విద్య కోసం ప్రత్యేక చర్యలు చేపట్టాలి
d) ప్రభుత్వం లింగ ఆధారంగా విద్యను అందించడంలో వివక్ష చూపకూడదు
1) i-c, ii-a, iii-d, iv-b
2) i-d, ii-c, iii-b, iv-a
3) i-a, ii-d, iii-c, iv-b
4) i-d, ii-a, iii-b, iv-c

8. కింది వాటిలో సరికానిది ఏది?
1) జవహర్ బాలల ఆరోగ్యరక్ష కార్యక్రమాన్ని 2010 నవంబర్ 14న ప్రారంభించారు
2) రాష్ట్రీయ కిశోర స్వాస్థ్య కార్యక్రమం 2014 జనవరి 7న ప్రారంభించారు
3) విద్యార్థుల్లో కంటి పరీక్షల కోసం 'చిన్నారి చూపు' అనే కార్యక్రమాన్ని 2012 డిసెంబర్ 8న ప్రారంభించారు
4) రాష్ట్రీయ బాలల స్వచ్ఛత కార్యక్రమం 6 నుంచి 14 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లల కోసం ప్రవేశపెట్టారు

9. కౌమార విద్య లక్ష్యం కానిది ఏది?
1) జీవన నైపుణ్యాలను పెంపొందించడం
2) బాధ్యతాయుతమైన లైంగిక ప్రవర్తన గురించి అవగాహన కలిగించడం
3) కౌమార బాలికల్లో సాధికారతను పెంపొందించడం
4) హెచ్‌ఐవీ/ఎయిడ్స్ గురించి అవగాహన కలిగించడం

10. కింది వాటిని జతపరచండి.
జాబితా-1
i) సంజ్ఞానాత్మక ఆలోచన నైపుణ్యం
ii) సామాజిక ఆలోచన నైపుణ్యం
iii) స్వయం నియంత్రణ ఆలోచన నైపుణ్యం
iv) జీవన నైపుణ్యం కానిది
జాబితా-2
a) భావ వ్యక్తీకరణ నైపుణ్యం
b) సృజనాత్మక ఆలోచన c) సానుభూతి
d) ఉద్వేగాలను అధిగమించడం
1) i-d, ii-c, iii-b, iv-a
2) i-c, ii-d, iii-a, iv-b
3) i-a, ii-d, iii-b, iv-c
4) i-b, ii-a, iii-d, iv-c

11. 'అమెరికన్ అసోసియేషన్ ఆఫ్ మెంటల్ డిఫిషియెన్సీ' వారి మానసిక వైకల్య వర్గీకరణ ప్రకారం కింది వాటిని జతపరచండి.
జాబితా-1
i) తీవ్ర మానసిక వైకల్యం
ii) స్వల్ప మానసిక వైకల్యం
iii) మిత మానసిక వైకల్యం
iv) అతి తీవ్ర మానసిక వైకల్యం
జాబితా-2
a) IQ 20-35 b) IQ 70-90
c) IQ 20 లోపు d) IQ 35-50
e) IQ 50-70
1) i-a, ii-e, iii-d, iv-c
2) i-d, ii-b, iii-a, iv-c
3) i-d, ii-e, iii-b, iv-a
4) i-d, ii-e, iii-b, iv-c

12. కింది వాటిలో సరైంది ఏది?
జాబితా-1
ఎ) భారతదేశంలో సమైక్య విద్యను ప్రవేశపెట్టాలని తొలిసారి సూచించిన వారు ప్రొఫెసర్ అరవిందుడు
బి) విలీన విద్య ఉద్దేశం విద్యార్థుల అందరి అవసరాలను తీర్చడం
1) ఎ మాత్రమే సరైంది 2) బి సరైంది
3) ఎ, బి రెండూ సరైనవే
4) ఎ, బి రెండూ సరైనవి కావు

13. కింది వాటిని జతపరచండి.
జాబితా-1
i) స్వల్ప మానసిక వైకల్యం
ii) తీవ్ర మానసిక వైకల్యం
iii) మిత మానసిక వైకల్యం
iv) అతి తీవ్ర మానసిక వైకల్యం
జాబితా-2
a) శిక్షణ పొందగల మానసిక వికలాంగులు
b) నిరంతర పర్యవేక్షణ అవసరం
c) విద్యను నేర్వ గల మానసిక వికలాంగులు
d) పూర్తిగా నిస్సహాయులు
1) i-c, ii-b, iii-a, iv-d
2) i-a, ii-b, iii-c, iv-d
3) i-d, ii-b, iii-a, iv-c
4) i-c, ii-d, iii-a, iv-b

14. కింది వాటిని జతపరచండి.
జాబితా-1
i) జననపూర్వ కారణాలు
ii) జనన సమయ కారణాలు
iii) జననానంతర కారణాలు
iv) పరిసర కారణాలు
జాబితా-2
a) శిశువుకి తీవ్ర పౌష్టికాహారలోపం
b) కఠినమైన క్రమశిక్షణ
c) శిశువు ముందుగానే జన్మించడం
d) మేనరికపు వివాహాలు
1) i-c, ii-a, iii-d, iv-b
2) i-a, ii-c, iii-b, iv-d
3) i-d, ii-a, iii-b, iv-c
4) i-d, ii-c, iii-a, iv-b

15. బుద్ధిమాంద్యత ఉన్న పిల్లలకు కిర్క్ & జాన్సన్ ప్రకారం విద్యా ప్రణాళిక కానిది?
1) సమైక్య విధానం
2) గృహ శిక్షణ
3) ఆల్టర్నేటివ్ స్కూల్ నమూనా
4) ఆశ్రమ పాఠశాల

16. కింది వాటిలో సరైంది ఏది?
ఎ) రిసోర్స్ బోధన నమూనా అంటే ప్రత్యేక శిక్షణ పొందిన ఉపాధ్యాయుడు పాఠశాలలు మారుతూ ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు తర్ఫీదు ఇచ్చే విధానం
బి) ఇటినరెంట్ బోధన నమూనా అంటే 'ప్రత్యేక శిక్షణ పొందిన ఉపాధ్యాయుడు ఒకే పాఠశాలలో ఉండి ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు తర్ఫీదు ఇచ్చే విధానం'
1) ఎ మాత్రమే
2) ఎ,బి రెండూ సరైనవి
3) బి మాత్రమే
4) ఎ, బి రెండూ సరైనవి కావు

17. జతపరచండి.
జాబితా-1
i) క్రోమోజోమ్‌ల అపసవ్యత
ii) థైరాక్సిన్ హార్మోన్ లోపం
iii) సెరిబ్రో స్పైనల్ ఫ్లూయిడ్
iv) అమైనోయాసిడ్ ఫినైల్ ఎలనైన్
జాబితా-2
a) హైడ్రోసెఫాలీ
b) ఫినైల్ కిటోన్యూరియో
c) డౌన్ సిండ్రోమ్ d) క్రెటినిజమ్
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-c, ii-d, iii-b, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-a, ii-d, iii-c, iv-b

18. జతపరచండి.
జాబితా-1
i) ఆకృతీకరణం ii) గొలుసు విధానం
iii) క్రమణ అస్తిత్వం iv) సంకేతీకరణం
జాబితా-2
a) కీలక విషయాన్ని అందిస్తూ భౌతికంగా మార్గదర్శకత్వం అందించడం
b) కార్యక్రమంలో పురోభివృద్ధిని బట్టి క్రమంగా సహాయం తగ్గించడం
c) చెప్పే విషయాన్ని చిన్న చిన్న భాగాలు చేసి బోధించి ప్రతిస్పందనలు వచ్చేటట్లు చేయడం
d) విజయవంతమైన కార్యక్రమాలకు మాత్రమే పునర్బలనాలను అందిస్తూ ముందుకు సాగడం
1) i-d, ii-c, iii-a, iv-b
2) i-d, ii-c, iii-b, iv-a
3) i-a, ii-c, iii-b, iv-d
4) i-b, ii-c, iii-a, iv-d

19. కింది వాటిలో సరైంది ఏది?
ఎ) హైపోగ్లైసీమియా అభ్యసన వైకల్యానికి దారితీస్తుంది
బి) టర్నర్ సిండ్రోమ్ అభ్యసన వైకల్యానికి దారితీస్తుంది
1) ఎ మాత్రమే సరైంది
2) ఎ,బి రెండూ సరైనవే
3) ఎ,బి రెండూ సరైనవి కావు
4) బి మాత్రమే సరైంది

20. కింది వాటిని జతపరచండి.
జాబితా-1
i) డిస్‌ఫేషియా ii) డిస్‌లెక్సియా
iii) ఆగ్రాఫియా iv) ఆలెక్సియా
జాబితా-2
a) సరిగ్గా చదవలేకపోవడం
b) ఇతరులు వ్యక్తపరచిన పదాలను గ్రహించడంలో లోపం
c) ముద్రణ రూపంలో ఉన్న భాషను చదవలేకపోవడం
d) రాయడంలో ఆసక్తిలేకపోవడం
1) i-b, ii-a, iii-d, iv-c
2) i-b, ii-c, iii-d, iv-a
3) i-c, ii-b, iii-d, iv-a
4) i-b, ii-d, iii-a, iv-c

21. కింది వాటిలో సరికానిది ఏది?
1) భాష, గణితంపై పట్టు సాధించడం ద్వారా అభ్యసన లోపాలన్నీ అధిగమించడాన్ని ప్రవర్తన విధానం అంటారు
2) బొమ్మలు గీయడం, చిత్రాలు పూరించడం ద్వారా అభ్యసన లోపాలన్నీ అధిగమించే విధానాన్ని వికాస విధానం అంటారు
3) VAKT విధానంలో K అంటే 'Kinaesthetic' అని అర్థం
4) పరిశీలన ద్వారా అభ్యసనా లోపాలను అధిగమించడాన్ని మనో విజ్ఞాన పద్ధతి అంటారు

22. జతపరచండి.
జాబితా-1
i) వ్యతిరిక్త వినికిడి లోపం
ii) వాహక సంబంధ వినికిడి లోపం
iii) అపరివర్తన వినికిడి లోపం
iv) సెన్సరీన్యూరాల్ వినికిడి లోపం
జాబితా-2
a) వెలుపలి లేదా మధ్య చెవిలో లోపాలు కలిగి ఉండటం
b) మందుల ద్వారా నయం చేయగల వినికిడి లోపం
c) లోపలి చెవి లేదా శ్రవణ నాడి మార్గంలో లోపాలు కలిగి ఉండటం
d) మందుల ద్వారా నయం చేయలేని వినికిడి లోపం
1) i-d, ii-c, iii-b, iv-a
2) i-a, ii-b, iii-c, iv-d
3) i-d, ii-a, iii-c, iv-b
4) i-b, ii-a, iii-d, iv-c

23. పీడబ్ల్యూడీ - 1995 ప్రకారం అంధులు కానివారు?
1) దృష్టి స్పష్టత $6/_{60}$ కంటే తక్కువగా ఉన్న వారు
2) దృష్టి క్షేత్రం $30^{\circ}$ కంటే తక్కువ ఉన్న వారు
3) దృష్టి క్షేత్రం $20^{\circ}$ కంటే తక్కువగా ఉన్న వారు
4) దృష్టి స్పష్టత $20/_{200}$ కంటే తక్కువగా ఉన్న వారు

24. కింది వాటిలో సరైంది ఏది?
ఎ) లోవెన్‌ఫీల్డ్ అంధుల కోసం కూర్జవల్ రీడింగ్ మిషన్ పరికరం కనుగొన్నాడు
బి) 1784లో లూయీ బ్రెయిల్ పారిస్‌లో తొలి అంధుల పాఠశాలను స్థాపించాడు
1) ఎ మాత్రమే 2) ఎ,బి సరైనవి కావు
3) బి మాత్రమే 4) ఎ,బి సరైనవి

25. జతపరచండి.
జాబితా-1
i) మిత వినికిడి లోపం
ii) తీవ్ర వినికిడి లోపం
iii) మిత తీవ్ర వినికిడి లోపం
iv) స్వల్ప వినికిడి లోపం
జాబితా-2
a) 71 dB-90 dB b) 26dB-40 dB
c) 91 dB-110 dB
d) 41dB-55 dB e) 56 dB-70 dB
1) i-d, ii-c, iii-e, iv-a
2) i-d, ii-a, iii-e, iv-b
3) i-b, ii-a, iii-d, iv-e
4) i-e, ii-c, iii-a, iv-b

26. జతపరచండి.
జాబితా-1
i) కీన్స్ ii) ఆడమ్స్మిత్
iii) యునెస్కో iv) మార్షల్
జాబితా-2
a) విద్య అనేది వినిమయ అంశం
b) విద్య అనేది ఒక పెట్టుబడి
c) విద్య ఒక మూలధనం
d) విద్యపై మనం చేసేది పెట్టుబడి కాదు, అది మనం చేసే ఖర్చుగా భావించాలి
1) i-a, ii-b, iii-c, iv-d
2) i-d, ii-c, iii-b, iv-a
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-a, ii-c, iii-b, iv-d

27. స్నెల్లెన్ చార్టును దేని కోసం ఉపయోగిస్తారు?
1) శ్రవణ నష్టాన్ని కొలవడానికి
2) దృష్టి క్షేత్రం తెలుసుకోవడానికి
3) అభ్యసనా వైకల్యాన్ని తెలుసుకోవడానికి
4) దృష్టి స్పష్టతను తెలుసుకోవడానికి

### సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1) 2 | 2) 3 | 3) 1 | 4) 4 | 5) 1 |
| 6) 1 | 7) 2 | 8) 4 | 9) 3 | 10) 4 |
| 11) 1 | 12) 3 | 13) 1 | 14) 4 | 15) 3 |
| 16) 4 | 17) 3 | 18) 2 | 19) 2 | 20) 1 |
| 21) 4 | 22) 4 | 23) 2 | 24) 1 | 25) 2 |
| 26) 1 | 27) 4 | | | |




**2024 DSC సైకాలజీ సబ్జెక్ట్‌కు సంబంధించిన**

**మొత్తం 150 పూర్తి పేజీలు 5000 లకు పైగ ప్రాక్టీస్ బిట్స్**

**గ్రూప్ PDF పుస్తకంలో అందుబాటులో ఉన్నాయి.**

**గ్రూప్‌లో చేరేందుకు**

**CHEYUTHA DSC WHATSAPP GROUP**

**నెంబరు 9177720100 కు హాయ్ చెప్పండి.**

**చేయూత ఫౌండేషన్**